చంద్రరేఖా విలాపము

ed. K. Gopal Raju

Editor's Note

WHILE I was working in the Government Oriental Manuscripts Library (1904-9), I had to examine, in connection with the preparation of the Descriptive Catalogue of Telugu Manuscripts, copies of *Chandrarekha Vilapam*, a classical poem in three cantos written by Kuchimanchi Jaggakavi in the earlier part of the eighteenth century. One of the manuscript copies of the work was found to contain certain remarks of Mr. C. P. Brown which attracted my special attention.

"*The poet*" as Mr. Brown observes "*was evidently an accomplished master of the language*"; and when it is remembered that his famous elder brother, Timma Kavi Sarvabhoama himself has spoken highly of him in several of his works, there can be nothing surprising if "*the Pundit who read the book with me* (Mr. Brown) *amid fits of laughter, acknowledged the consummate learning of the author*". From what the author himself says in his introduction, we can further gather that he wrote a considerable number of classical works before he attempted this; and one of his popular works, *Subhadra Parinayam* has already been published by Mr. S. Krishnamoorthy Sastry.

It is therefore evident that the work under notice is the mature product of a reputed poet; and its importance in literature can best be estimated from the pains which Mr. Brown himself has taken to get an elaborate commentary made upon it, and different texts of the same collated. The great num-

ber of manuscript copies of the work in circulation, and the ardour which persons of all descriptions evince to this day in perusing them, bespeak its universal popularity and attest its intrinsic general literary merit.

"*The poem is*" as Mr. Brown says "*a running parody on the affected and stiff rules of Telugu poetry and is particularly amusing on that account*". "*It closely resembles*" he adds "*the English Travesties of Homer or Virgil and similar burlesque compositions*". As a parody, the poem stands without a parallel in Telugu literature. Since the days of the glorious Krishnadevaraya, Telugu poetry has moved unhappily on lines of mere convention and verbal quibbles; and it is a pity that there are more than two hundred works of that kind. A new departure from the beaten path is branded with infamy and will certainly lead to a sort of intellectual ostracism at the hands of conservative readers. Parody is the only powerful instrument which can effectually expose to ridicule such fantastic and worthless compositions. Jagga Kavi has, in his moments of strong emotion, violated the sanctity of the artificial poetry of his age reared up under royal patronage and consciously or unconsciously parodied it in a masterly manner. The poem is therefore expected to give a strong impetus to modern poets and lead them to write genuine poetry without blindly following the conventional rules and at the same time without any detriment to literary dignity or sublimity.

Again the poem is in the main humorous; and the author himself styles it *Hasyarasa Prabandha*-

rajam, the Crown of Humorous Poems. Like the rest of the Prabandha-Writers, the author deals with Love, but he recurs to it only incidentally. Whatever may be the motive of the poet, the purpose of the poem apparently is to create abhorrence for unchastity and prostitution—which abhorrence is further heightened by the unique developement of the plot. The denunciation of her own profession by Chandrarekha and the sincere though strong advice given by Papanna to the king, Simhendra, (as the characters stand in the present edition) call for special attention. Further details are pointed out in the Epilogue. Thus the poem is highly moral in its tone and in the language of Mr. Brown a "*Satire*" true to its function—that, in seeking to lash vice and immorality, chastens human life and exalts virtue.

The historicity of the plot is highly doubtful; and to use the language of Mr. Brown the author simply "*feigns*" it. The present edition has further adopted a set of fictitious names throughout, with other necessary modifications to make the poem entirely free from all personalities, if there be any. It is therefore believed that even the most delicate feelings and susceptibilities of the readers will not in the least be hurt or wounded by the poem in its present form. In spite of the alterations, the poem however remains historically important as indicating the degeneracy of the medieval aristocrat, priest and poet, in short, society at large which was marked by a kind of anarchy. It may be true that the lash was applied only to a few isolated individuals; but individuals are, after all, typical examples of the age and

clime in which they live. No literature, historical or epigraphical, gives so much insight into the inner movements of society as satire; and this is one of the few satires that help us to fix the landmarks of the social history of South India.

Now coming to the style of the work as it originally stood, no one can disagree with Mr. Brown that, in his emotional moments perhaps to rouse more effectively the indignation of the reader against the depraved morals of the age, the author has, "*along with all the elegant and highly polished expressions customary on such subjects with which Telugu abounds,... intermingled the filthiest and coarsest slang phrases that it furnishes in equal plenty*". Whatever may be the justification of the author, there is no doubt it is "*bad luck to read much of it*" as Mr. Brown rightly remarks. This obscenity has been the greatest obstacle in the way of its publication, despite its other claims to have seen the light of day. The work, in addition to its sociological, ethical and literary importance as a satire, is an excellent piece of art which deserves to be preserved for the sake of art itself; and perhaps it is this species of art which Mr. Brown had in his mind when he styled the poem *a parody particularly amusing on that account.*

My aim in bringing out this edition is not merely to expunge what is objectionable but to reconstruct and rewrite some portions of it with a view to preserve whatever of literary excellence there is in it. It is also hoped that, when this edition is made available, manuscript copies of the original, which now hold the field and sin against purity and literary taste,

will gradually go out of existence. In the course of revising the work with particular regard to its amorous descriptions I have maintained a standard of decency far higher than that of the best Prabandha-Writers; and it has been possible to do that without impairing the beauty of the poem since satire or parody, but not amour, constitutes the principal theme. I believe that in the present edition of the poem, I have not in the least offended the puritanic tastes of austere literary critics.

In conclusion I have to thank Messers R. V. Subba Row Pantulu, B.A., B.L., High Court Vakil, V. Ramados Pantulu, B.A., B.L., High Court Vakil, and several others for having helped me in this undertaking by their valuable suggestions and advice, Mr. K. Kotiah Pantulu, B.A., author of *Sumantri* and other poems for having contributed the Life of the Poet, Mr. T. Devaraja Sudhi, the learned editor of the Telugu epics and other classical works of the *Anand-asrama* Series, for the excellent Appreciation of the Book, and Mr. V. Venkataraya Sastry, retired Senior Sanscrit Pandit and Superintendent of Vernacular Studies, the Madras Christian College, for the neat and prompt execution of the work in his Jyotishmati Press and other precious help rendered in this connection. My thanks are also due to several other gentlemen who have been kind enough to go through the book and favour me with their opinions, some of which are appended hereto.

4, ACHARAPPAN LANE'
Georgetown
Madras, August 3, 1913

K. GOPAUL RAU

OPINIONS

MR. G. KANAKARAJU PANTULU, B.A., B.L., Telugu Translator to Government, writes:—

"I am glad to say that I have perused the expurgated edition of *Chandrarekha Vilapam*. It has baffled the efforts of several literary men to obtain a copy of the book in any form. Seeing that it is the best and the only satire and a parody in a classical form, in the language, the thanks of the literary public are heavily due to Mr. K. Gopaul Rau Pantulu for bringing out the book in its present form. The poem is a short one and as originally composed is full of grossly obscene and objectionable matter and it is a daring act to expurgate and reform it. Mr. Gopaul Rau however, subjected himself to extraordinary pains to make the process of expurgation as little interfering as possible with the original plan of the book and the skill and good taste shown throughout prove him to be a poet of no mean order. He has exhibited fine taste in the task. I congratulate him for the success with which he has reformed the book. By the laudable attempt of Mr. Gopaul Rau, the present book is free from obscene and objectionable passages and one of the best authors in the language is preserved from oblivion to a remarkable extent."

THE HONORABLE MR. N. SUBBA ROW PANTULU, B.A., B.L., High Court Vakil, writes:—

"I have perused the expurgated and revised edition of *Chandrarekha Vilapam* brought out by Mr. Kallakuri Gopaul Rau. The book in its original form is of high literary merit but marred by vicious taste

and obscene passages. It is indeed a very difficult task to revise and adapt it as far as possible to the present day taste and requirements, while preserving its literary style and excellence. Mr. Gopaul Rau has done this with remarkable success. He possesses indeed a high order of literary ability and the thanks of the public are due to him for the pains he has taken in rescuing this work from oblivion and bringing it out in a readable form. The book will be welcomed as a unique parody and satire in the Telugu language."

THE HONORABLE K. R. V. KRISHNA ROW BAHADUR, B.A., *Zamindar* of Polavaram, writes:—

"......Mr. K. Gopaul Rau has taken very great pains in making the book as little vicious as possible and he therefore deserves great credit. I can safely say that this book in its present expurgated form is not at all objectionable and not unworthy of publication."

MR. G. V. APPA ROW PANTULU, B.A., F.M.U., writes:—

"...I welcome the amended edition by Mr. Gopaul Rau. He has eleminated the objectionable features from the book and has amended so cleverly that it is hardly possible to distinguish his language from that of the poet...."

MR. M. RAMAKRISHNA KAVI, M.A., Editor of the *Forgotten Poets'* Series, writes:—

"I have seen *Chandrarekha Vilapam* revised by Mr. K. Gopaul Rau.........The task is really very difficult and he has eminently succeeded in it. The book as it now stands contains all that is good in the original with some more wit and humour. At his

hands the book has become readable and the scrutiny he has exercised in the revision is much more than the average standard adopted in the classical works.

"The most benign result of this undertaking will be that the original obscene manuscripts of the work will soon disappear. The literary merit of the work deserves the saving from an ill-fated oblivion and Mr. Gopaul Rau has laid the Telugu public under obligation by producing the book in an acceptable form."

To the Second Edition

IT is noteworthy that copies of the first edition of this unique poem have been exhausted within a year after the publication; and my apology is due to the public for not having brought out the second edition for years together inspite of pressing demand.

I take this opportunity of thanking the learned Rajah of Devidi (Urlam), Sri Kandukuri Balasurya Prasada Row Bahadur Garu, for his generous present in appreciation of my humble literary activities.

In order to bring the book within the easy reach of all the reading public, I bring out this cheaper edition, which I trust will find greater popularity.

4, ACHARAPPAN LANE
Georgetown
Madras, January 2, 1920

K. GOPAUL RAU

కవి జీవితము

శ్రీ కొండ కోటయ్య పంతులు బీ.ఏ., బి.ఎల్., గారు

వ్రాసినది

మహాత్ములచరిత్రములు పరికింప, జగ్గకవి యిరువదిసంవత్సరములు వచ్చువఱకును విద్యాబుద్ధులు నేరక పిట్టలం గొట్టుచు పలుగాకివలెఁ దిరుగుచుండుట యొక వింత కాదు. కంచరాడవాస్తవ్యుఁడై, బహుళప్రబంధకర్తయై, క్షితికాపురప్రభు వగు రావు నీలాద్రిమాధవరాయశిఖామణిచే కవిసార్వభౌమబిరుద మంది, సుప్రసిద్ధి గాంచిన తిమ్మకవి యితని కగ్రజుఁడు. అవిభక్తకుటుంబగౌరవమునే కాని ప్రత్యేకించి వరుని శక్తిసామర్థ్యాదుల నంతగా పరిగణింపని యాకాలమందు పలుగాకివలెఁ దిరుగుచున్న జగ్గకవికి వివాహమగుట యబ్బురము కాదు. ఇట్టి వివాహములు సాధారణముగా దంపతులకు సుఖకారణము లగునవియే యైనను, కారణాంతరముచే జగ్గకవి వివాహము నన్యథా పరిణమించెను. జగ్గకవి మనుగుడుపున కేఁగియున్నపు డతని ప్రవర్తనమును చూచి మనఃక్షోభమును పట్టఁజాలక "నా తొమ్మండ్రు కూఁతులను కుక్కలను చంపుకొని తిను కొయ్యలకే యిచ్చినా" నని అతని మామగారు తన మిత్రులతో ననెనఁట. ఈ పరాభవమే నిద్రావస్థయం దున్న జగ్గకవి పౌరుషమును మేలుకొలిపి యతని సామర్థ్యమును బైలుపఱుచుటకు మూల మయ్యెను.

జగ్గకవి యీయవమానము కతంబుగా దేశాంతరగతుండై, మంగళగిరి కరిగి, వేంకటాచార్యు లను సుప్రసిద్ధపండితు నాశ్రయించి, ఒరులయొద్ద నోనమాలు నేర్చుకొనుట కిష్టపడక యతనియొద్దనే మొదటినుండియు విద్యాభ్యాసము గావించి, పదిపండ్రెండేండ్లలో విద్వాంసుఁడై, అనర్గళముగా కవిత్వము చెప్పునంతటివాఁ డయ్యెను. ఈ గురుకులవాసమున నితనికి వైదుష్యము

మాత్రమే కాక వైష్ణవము కూడ సిద్ధించెను. కనుకనే, యితనిగ్రంథములు విశేషించి విష్ణుమూర్తి కంకితముచేయఁబడియున్నవి. వీరశైవుఁ డగు నగ్రజునియెడల తా నత్యంతభక్తివిశ్వాసములు గలవాఁ డయ్యును, మతమునం దతని ననుసరింపకుండుటచే జగ్గకవి స్వతంత్రబుద్ధియు మనోదార్ఢ్యమును స్పష్టపడుచున్నవి.

తన యూరు చేరకపూర్వమే తన విద్యాతిరేకము నా ప్రాంతములం బ్రకటింపఁదలంచి, జగ్గకవి గురుకులవాసము వదలినపిదప పెద్దాపురపు సంస్థానమున కేఁగెను. అచ్చట కరణముగా నున్న తన మామగారు గౌరవింపఁబడు నంతవఱకును జగ్గకవి సత్కరింపఁబడియుఁ, గూర్చుండఁడయ్యెనఁట. అతఁడు తన మామగారు పూర్వ మాడిన మాటలను శ్రేయోభిలాషయే కాని ద్వేషము కారణము కాదని గ్రహించునంతటి వివేకశాలి యనియు, జను లనుకొను నంతటి కోపిష్ఠి కాఁడనియు, పెద్దలయెడ గౌరవముగలవాఁ డనియు నిందు వలన స్పష్టపడును. ఇట్లతఁడు తత్సంస్థానాధీశుఁ డగు వత్సవయి తిమ్మజగపతి మహారాజుచే సత్కరింపఁబడి తుదకు తదాస్థానకవియై, "జేబదట్, కవిగండ" బిరుదము లంది సుప్రసిద్ధి గాంచెను.

ఇతనికి గురుజనులయెడఁ గల భక్తివిశ్వాసములను వెల్లడించుట కింకొక నిదర్శనము గలదు. అగ్రజుఁ డగు తిమ్మకవిసార్వభౌముఁడు ముప్పదియేండ్ల వయసుననే భార్యావియోగము నొంది, సంసారసౌఖ్యపరాఙ్ముఖుఁడై, [illegible] భోగేచ్ఛ వదలుకొని, గ్రంథకాలక్షేపము చేయుచు, తమ్మునిచే పోషింపఁబడుచుండెను. ఒకనాఁడు తన పెద్దతమ్ముఁ డగు సింగకవి భార్య "పెండ్లాముతోని వారి కనుదినమును సేవ సేయుట మిక్కిలి కష్ట" మని విసిగికొన, తిమ్మకవి కోపగించి పీఠికాపురమునకు దారిపట్టెను. అప్పుడు జగ్గకవి భార్యాసమేతుఁడై వెడలి, కవిసార్వభౌముని తోడితెచ్చి మిక్కిలి భక్తితాత్పర్యములతో తన బిడ్డలకంటె నెక్కువగా యావజ్జీవమును పోషించెను. జగ్గకవి సుగుణసంపత్తికి తోడు అనుకూలవతి యగు భార్య లభించుట భాగ్యవిశేషమే కదా!

జగ్గకవి పెద్దవాఁ డైనవెనుక విద్యాభ్యాసము చేయుటచే, మంచి లేకరి కాఁకపోయెను. ఇతని గ్రంథములను తిమ్మకవియే వ్రాయుచుండెడి వాఁడు.

సంసారభారము లేని తిమ్మకవి కంటె వైరాగ్యము కలిగెనో, సంసారభారాతిరేకము గల జగ్గకవి కంటె ధనార్జనాసక్తి యధికమయ్యెను. ఆకాలపు సంప్రదాయము ననుసరించి జగ్గకవి యనేకసంస్థానములను సందర్శించుచుండెడివాఁడు; ఈసందర్భమున విజయనగరసంస్థానాధిపతి యగు విజయరామరాజును గూడ దర్శించినట్లు తెలియవచ్చుచున్నది.

ఇతఁ డీ గ్రంథము పీఠికలో తాను రచియించిన యనేకగ్రంథములను పేర్కొనియున్నాఁడు; అవి గాక మఱికొన్ని గ్రంథములను గూడ రచియించినట్లు అతని మనుమనిమనుమఁ డగు వేంకటరాయకవి వ్రాసిన యీ క్రింది పద్యమువలన తెలియుచున్నది:—

సీ. ప్రతిభమై జానకీపరిణయంబును సత్యదానోల్లాసము రాధాకథాసు
ధానిధానము ద్వాపరము సుభద్రాపరిణయము సుమాసంహితయును దండ
కములును బహుశతకములును గీతప్రబంధముల్ ఖడ్గాదిబంధములును
గద్యలు దగవులు ఘనవాదసంవాదముల్ బహుసువృత్తంబులు భాసురముగఁ
జెప్పి శ్రీపురుషోత్తమక్షేత్రపతికి । శ్రీజగన్నాయకులకు నర్పించి మించె
స్థైర్యగాంభీర్యచాతుర్యసౌజన్యధుర్యుఁడు । సిద్ధగుణశాలి జగ్గకవీంద్రమౌళి.

ఇతఁ, డిన్ని గ్రంథములు రచియించినను, కృష్ణదేవరాయలనాఁటినుండి యు సంప్రదాయపరంపరగా నవలంబింపఁబడుచున్న ప్రబంధమార్గమునే త్రొక్కెను గాన, సర్వసాధారణకవి యనియే చెప్పఁదగియున్నాఁడు. కాని, యీకవి యసాధారణప్రజ్ఞయు నపూర్వకల్పనాశక్తియు నాత్మగౌరవపురస్సర మగు శారదసాతిశయమును వేయినోళ్ల నుద్ఘోషింపఁజాలి, శాశ్వతకీర్తికి హేతుభూత మయిన ప్రబంధరాజ మొకటి మాత్రము కలదు. అది ప్రకృత మగు చంద్రరేఖావిలాపమే. ఇది, సామాన్యకావ్యములవలె జీవకళారహితము లగు

వర్ణనాలంకారాదులతో నిండియుండక, మానవవ్యవహారవిశేషములను ప్రదర్శించు పాత్రలను చిత్రించుచు హృదయంగమముగా నున్నది.

ఐనను, క్షీరసముద్రమువంటి యీగ్రంథరాజము బూతు లను హాలాహలమునం జేసి భోగ్యము కాకున్నది. ఈ యిరువదవశతాబ్దిని మనకు కేవలము గర్హ్యముగాఁ దోఁచుట సహజమే యైనను, ఆకాలమున బూఁతులు దోషముగా పరిగణింపఁబడుటకు మాఱు, గుణముగా పరిణమించిన ట్లున్నది. కానో నన్నే జగ్గకవి "బూఁతులన్ బూర్ణుఁడ"వని ప్రభువు తన్నుగ్గడించిన ట్లాహంబరముగా వ్రాసికొనియున్నాఁడు. పాపము! ఇది కేవలము కాలదోషము. సంస్కృతమున సుప్రసిద్ధకవు లగు కాళిదాసడిండిమాదు లంతటివారు సైతము తమ ప్రహసనములను బూఁతులతో పూరించియున్నారు. ప్రతాపరుద్రీయాదులందలి హాస్యరసలక్ష్యము లీ ప్రహసనములనుం దీసికొనున్నవి. ప్రాచీన కవులు హాస్యరసపోషణమునకు బూఁతులే ప్రధాన మని యూహించిరా? నీతిబాహ్యప్రవర్తనము నెడ రోఁత పుట్టించుట కవి యావశ్యక మని యెంచిరా? రాజ్యసంక్షోభాదులవలన నీతులు చెడిన తమ కాలమునాఁటి జనస్థితిని కావ్యదర్పణములం బ్రతిఫలింపఁ జేసిరా?—మనము చెప్పఁజాలము.

ఏది యె ట్లున్నను, కవిహృదయ మేమి యైనను, వికటకవిత్వమహత్త్వమునం జేసి నిరుపమాన మై, యపూర్వకల్పనాశిల్పమై దుష్టమనోహర మై, ధారాళ మై, నీతిబోధక మైన యీ హాస్యరసప్రబంధరాజ మజ్ఞాతవాసము పాలగుట యెంత శోచనీయము! ఆంధ్రవాఙ్మయమున కెంతటి కొఱఁత! ఈ లోపము తొలఁగున ట్లసభ్యభాగములను రసోచితముగా సంస్కరించి గ్రంథమును ప్రకటించి ఆంధ్రలోకమునకు మహోపకారము గావించిన శ్రీ కాళ్లకూరి గోపాలరావు పంతులుగారికి మన మెంతయు కృతజ్ఞుల మై యుండవలయును.

కృతిప్రశంస

భారతాదిగ్రంథసంపాదక

శ్రీ తంజనగర దేవరాజసుధీ ప్రణీతము

అత్యంతసుఖావహము లగు నైహికవిషయములందుఁ గావ్యరసము గూడ నొకటి యగు నని రసాభిజ్ఞుల మతము. అందులకుఁ జమత్కార మెంతయు మూలము. అది యానందైకప్రయోజనము. నాయికానాయకులకుఁ బొందలవరించు వలపుఁబొలుపో (రతియో), మేటికార్యములందుఁ బిఱుదివియనీని పూన్కియొఱపో (ఉత్సాహమో), వికృతములగు వేషభాషాదుల నవ్వించు పరియాచకంపుఁబెడఁగో (హాసమో), యిష్టజనవియోగాదులచే మనసుఁ దూలించు వగపుఁదెంపో (శోకమో), మఱి యే స్థాయిభావమో తన కనురూపము లయిన విభావాదులచేఁ బయింబయి నుల్లసిల్లి నిర్భరానందసంవిద్రూపంబున వెల్లిగొనునేని, యది రసము నాఁబడు. కాఁబట్టి యానందసంవిన్మయంబగు రసమే కావ్యమున కాత్మ. ఇట్టి రసంపుఁదెంపే యానందైకప్రయోజనమగు కావ్యంబుసొంపు. కావ్యంబు సౌభాగ్యమును భోగ్యత్వమును రసవిభవమే కాని వేఱు కాదు. వే యేల! రసమే కావ్యసర్వస్వము.

ఇట్టి రసము రతి యుత్సాహము హాసము శోకము మొదలయిన స్థాయిభావభేదములం బట్టి శృంగారము వీరము హాస్యము కరుణము మొదలయిన తొమ్మిది విధము లగు నని యాలంకారికు లందురు. అందు శృంగారరసమో, అసహాయ శూరు వలరాచబొమ్మనుఁ జిగురాకుఁగత్తి యొకటి కట్టి చేత నొక చెఱకువిల్లును రెండుమూఁడు పూవుటమ్ములును బెట్టి ముల్లోకములను దాని సొమ్ము గావించి వైచినది; మఱి ముమ్మూర్తుల నొరలమి ఱొమ్ము గ్రుమ్మి మేని సగమ్ముచేసి మించినది. ఏమి దానిధాటి! వీరరసమో, మంథరగిరిని గవ్వముగాఁ

పట్టి వాసుకి నాఁకత్రాళ్లుగాఁ జుట్టి పాలసముద్రమును ద్రచ్చి యమృతం బను వెన్న దీసినది. దానిచల మేమి! కరుణమో, కొండదీవు లయిన రాజుల పట్టంపుదేవుల కన్నీరు నిండుటకు మున్నీరును జాల దనుచున్నది. అయ్యో! అద్భుతమో, తన కట్టిన కోటలపాడవునకు మింటికొలఁదియుఁ జాలక దాని చుట్టునకు దిక్చక్రమును బట్టక యగడ్తలకుఁ బాతాళములోఁతును సరిపడక తేఱిచూచి ముక్కున వ్రేలిడి తల యూఁచుచున్నది. హా హా! బీభత్సమో, నెత్తుటికాల్వలను మెదడుతిప్పలను బ్రేవులప్రోవులను సంతరించి పుఱ్ఱెలకొప్పెరలను సమకట్టి కాకఘూకాదివాయసధ్వనులు నెలంగ బేతాళునిబలంగమునకు కల్లు విందులు పెట్టుచున్నది. ఇస్సీ! రౌద్రమో, సప్తగిరులు గ్రక్కదల, గ్రహములు గతులు దప్ప, జగము దిర్దిరం దిరుగఁ, గొండను విల్లుగాఁ బట్టి సింహపు రాజును వలచుట్టు చుట్టి యనంతుఁడే యమ్ముగా సమీరాంతరమునను దండోక పట్టెయు లేకుండునట్లు నీఱుగావించినది. బలా రే! భయానకమో, ప్రళయము వచ్చినట్లు మాయ వన్ని దిక్కులను దెలుపక మిణ్ణుపల్లములుఁ దోఁచనీక దాఁగుటకు బ్రహ్మాండమును జాలనట్లు సేయుచున్నది. పాపము! శాంతరసమో, ఇంతలంతలకుఁ బోక తానే బ్రహ్మ మనియు బ్రహ్మమువంటిదే తా ననియు నంతటికిని బట్టము కట్టుకొని కదలక మెదలక కూర్చున్నది. మంచి పటిమి! హాస్యమో, ఎట్లో యాలంకారికులు రసములనడుమ నట్టుకొలిపిరి; కాని మన కవులపాలం బడి యది చేసిన పని యేమి? ఆయారసముల యేలుబడిఁ గ్రిందఁ గొలువుసేయు కానివలె నడఁగిమడఁగి కొంతకొంత తలసూపుచున్నది; కాని యంత మాత్రమున రసములలో దానిని జొనిపిన యాలంకారికుల మేలు మఱవఁదగునే! నవరసములను నెఱపుదు మని కవులు చూపుకొనఁదలఁచిన బింకమునకో! ఇంతే కాని మనకవు లాలికించియున్న యీరసము నంతయుఁ జేర్చి యాంధ్రలోకులు నూర్చి యాస్వాదింపఁజూడఁగా నది రసికత్వంపునోటికి నొక్కగ్రుక్కయుఁ గాఁజాలకున్నదే! ఏమి యీకఱవు! హాస్యము తుదకుఁ దనకే హాస్యమయ్యె!

హాస్యరసప్రధానములగు కావ్యములు మన తెనుఁగునం దేల కొన్నియేని

గానరావు? ఆ రసము తక్కినరసములవలె నానందప్రదము గాదా! వేషభాషాదివికృతులను జూచుటవలనను వినుటవలనను బుట్టు మనోవికారమే హాసమనియు నది పరిపక్వమై హాస్యమగు ననియు నాలంకారికులు నిర్దేశించి యున్నారు. సమస్తప్రవృత్తినివృత్తులకుఁ గరణం బయినది మనసు. అట్టి మనసునకా భావము గలిగించు వికారము సహకారములచేఁ బరిణతమై నిర్భరానందసంవిత్సిద్ధికిఁ జాలిననే కదా దానికిఁ గలిగించిన రసత్వము చరితార్థమగును! 'మఱి యది రసాంతరముల కంగమై పసఁజూపునే కాని తనంత నంగియై రంగుఁ జూపనేరదు; కాన యది తక్కినవానిని గొలుచునే కాని కొలిపించుకొననేర' దందు రేమో. ఇది సరికాదు. శృంగారరసము తా నంగియై హాస్యమును దగు కొలఁది నంగముగాఁ గయికొని పొంగారునపుడు నాయికానాయకుల కది మఱింత మారోద్దీపకమును మనోరథసిద్ధికరము నగునే కాని వేఱు గాదు. హాస్య మంగియై శృంగారరసము నంగముగాఁ గొనునేని, రక్కసి యగు శూర్పణఖ రామచంద్రుని వలచుటయందుం బోలె, ననివేకాదిప్రయుక్త మయిన యొకరి కామాంధత్వము మూలమున నాచారాదిసంపన్న మయిన మఱియొకరి వ్రతపరాయణత్వము వెలువడుచు నెంతయు నీతి నుద్ఘాటించి స్ఫుటంబుగ మనంబున నాటించుచున్నది. ఇది చెప్పకయె చెప్పెడి బుద్ధి. చూపకయె చూపెడి దారి. హాస్యము వీరరసమున కంగ మగునేని, దాని యండనఁబోటున మేటిపందకును బూనిన కార్యంపు వ్రేఁకతనము పోఁకంతగా నుండును. అది యంగియై వీరరసము నంగముగాఁ జేకొనునేని, తగరు కొండను గొమ్ముల గ్రుచ్చి యెత్తఁబూనుటయందుంబోలె, బలమునకుఁ దగుకొలంది పూనికయే యుచిత మని తగవు గఱపును. అంగమయిన హాస్యము, శృంగారరసమునకు మరుని యాఱవతూపు; వీరరసమునకుఁ ద్రావని వీరపానము. అది యంగమై తనకు మిత్రము లయిన యన్యరసముల కెలు మఱింత సులువుగఁ ద్రిప్పాటుకుఁ దోడ్పడుచుండును; అంగియై యన్యరసములం గూడి చిన్న పెద్ద యంతరవులను బలాబలముల కొలందులను

దెలుపుచు నిట్లు నీతిబోధకమై కార్యఖడ్గభేదములను గర్తవ్యాకర్తవ్యస్వరూపములను నుదాహరణముచే సూటిగను మనోహరణముచే సుఖముగను మానస్సునకుఁ దేటపఱుచుచున్నది.

ఇట్టి హాస్యరసము ప్రధానముగఁ బ్రతిపాదించు పూర్వగ్రంథము ముద్రితమై కానిపించునది ప్రకృత మగు చంద్రరేఖావిలాప మొకటియే. కవి తానే దీనిని 'హాస్యరసప్రబంధరాజ' మని చెప్పియున్నాఁడు. అందుల కిది యొంతయుఁ దగును. ఇందు సంకరశర్మ యను బ్రాహ్మణోత్తముఁడు కొంకిణిసాని యను వేశ్యయందుఁ గన్న చీపికన్నుల చంద్రి (చంద్రరేఖ) కథానాయిక. చిడుముపొక్కుల సింగరాజు కథానాయకుఁడు. ఇట్టి నాయకున కట్టి నాయికతోడి గట్టిపొందే యిందలిహాస్యరసమునకు మూలకందము. సంకరశర్మగారి యజ్ఞసమారంభసంరంభముతోఁ గథ యారంభించుచున్నది. శర్మగారి వాసస్థలము మాలలును బెస్తలును మెండుగాఁ గల మాలబెస్తపుఁబల్లె. ఈవాసక్షేత్ర మొకటియే చాలు, వారి యాచారశౌరంధర్యమును వేనోళ్లఁ జాటుటకు! వారి యజ్ఞప్రదేశమా, 'సరయ్వాశ్చోత్తరే తీరే యజ్ఞభూమి ర్విధీయతామ్' అన్నట్లు సరయూనది యుత్తరతీరము గాదు. మఱి తక్కిన యేనది యే తీరమునుం గాదు. ఆపల్లెయందు మాలపెద్ద త్రవ్వించినచెఱువు పుఱువు. ఇంత పవిత్ర మయిన క్షేత్రమున యజ్ఞము చేసినవా రింతవును నెవ్వారు లేరు! మాలచెఱు వందురా? అయిన నేమి? మాలవానినే యాజకునిఁగాఁ జేసిన విశ్వామిత్రునికంటె మాలచెఱువునొద్ద యజించిన సంకరశర్మ చెడిపోయిన దేమి? ప్రమాణమునకు వలయునన్ని శిష్టాచారములు తేరకుఁ బడియున్నవి. దశరథుఁడు తనయజ్ఞమందు 'దాతవ్య మన్నమ్ విధివత్ సత్కృత్య నతు లీలయా' అన్నట్లు సంకరశర్మయు 'ఇష్టిష్టిగా నన్న మిడుఁ' డని యాజ్ఞ చేసిరి. కాని, వీరియాజ్ఞమాత్రము వట్టిపలుకే. పలు కేమి బంగారమా! కాదుసుఁడీ. ఆమహారాజుపంపున వసిష్ఠుఁడును సుమంత్రుఁడును, 'అన్నకూటాశ్చ బహవో దృశ్యన్తే పర్వతోపమాః' అన్నట్టు లన్నపురాసులు కొండలంతలు పోసి వచ్చిన

వారికెల్ల నవ్వారిగా నిడిరి గదా. ఈ సుహానాయాజివంశమున నితని కొడుకును గుణవంతుఁగడును నేతియందును భక్ష్యములలోను సరసగాఁ గలుపుటకై యాముదపుఁబుచ్చును మిరియపుఁబొడుము గుప్పలుగాఁ బ్రోఁగుసేసి,

క. “కొందఱు కొక్కెంత కుఱుడిడి । కొందఱువసం గుంగ లోసఁగి కొందఱు కిడకే
సందునసేయుచు గెంటుచుఁ । గొందఱఁ దిట్టుచును వెళ్లఁగొట్టుచు”

నుండిరి. ‘ఇట్లు కూడు పెట్టుటయుఁ గలదా?’ యందురేమో! ఇది హాస్యరససార్వభౌముని యాజ్ఞ. దాని వికటలీలావైచిత్ర్యములలో నిది యొకటి. అది బ్రహ్మకు మాఱు, విశ్వామిత్రునికన్న మిన్నగా, వికటసృష్టి గావించునది. కావున నమ్ముని యజ్ఞములోని యింద్రుఁ డొకఁడే తలక్రిందుగ నుండఁగా హాస్యరసము గావించు నీ యజ్ఞమున నన్నియుఁ దలక్రిందులుగ నుండవలదా? హాస్యరసమునందవే యీ తలక్రిందు. తాఱుమాఱే దాని యొఱపు. కనుక బ్రహ్మశాసనమునకు లోనయిన దశరథుఁ డౌదార్యనిధిగా నుండఁగా హాస్యరసశాసనమునకు లోనగు సంకరశర్మ కార్పణ్యపరమావధి గావలయు. ఆరాజు యజ్ఞమున వచ్చిన బ్రాహ్మణులు ‘అహో! తృప్తాః స్మ భద్రం తే’ యని తృప్తిచే దీవింపఁగా, నిందు వచ్చిన వారు ‘ఆఁకటను లేచి శపియించుచుఁ’ బోయిరి. అట్లు పోవకేని హాస్యరసమునకుఁ గోపము వచ్చును. అది కోపించెనా, ‘హాస్యరసప్రబంధరాజ’ మన్న కవివచనమునకే భంగము గలుగును. కాన మీఁద నెల్ల నొక్కొక్కటియుఁ దలక్రిందయి హాస్యరసముద్రఁ దాల్చియుండవలసినదే. హాస్యరసమా! జయశ్రీల గొట్టి చైత్రయాత్ర వెడలుమా!

ఇట్లు బ్రాహ్మణు లీ వైష్టసయందుఁ బడిన పాటనెడి యంజనముచే సంకరశర్మ సంకల్పనిధానమును గనిపెట్టిరి. అ దేమి కాదు.

తే. జవ్వనంబునఁ గొంకకసాని యగుచు । మగువుఁ గ్రోలిన రోఁత వోవఁదిఁదలంచి
వృద్ధదశ సోమపాన మిప్పుడి నొనర్చె । గాని స్వర్గాపవర్గేచ్ఛఁ గాదుసుండు.

ఇదియే సంకరశర్మయజ్ఞకర్మమహామర్మ మఁట. అయిన నిది వారి గ్రుడ్డి ఛాందసమునకుఁ దోఁచిన పిచ్చియూహయే కాని నిజము కాదు. ఇంత

మాత్రము నిజమే యైనయెడ సంకరయ్యను శంకరుఁడే యనవచ్చునే. ఇది కాదు కాదు. మఱి

ఉ. యోగము పేరు చెప్పికొని యర్థము భూప్రజ వేఁడి తెచ్చినన్
భోగము సేయవచ్చు నిజపుత్రసహోదరదారబంధుసం
యోగము గాఁగ

ననుటయే యాతని సంకల్పము. ఇది కొంకిరిసాని యధరపీయూషమును పానము సేయు రసికునకే కాని యధ్వరసోమమును పానము సేయు ఛాందసునకుఁ దెలియునా? ధర్మకవచమును దొడిగిన వేషధారుల యజ్ఞాదిసమారంభడంబరము లెల్ల స్వార్థపర్యవసితములే యగు నని యిందు హాస్యరసంపు నోటిచే ఘంటాపథమునఁ జాటంబడినదయ్యె. ఇదియే యిందు హాస్యరసము పోసి పెంచిన నీతికల్పతరువునుండి పండి తొరఁగిన మొదటిపండు!

యజ్ఞము జరగుచున్నది. నాయికానాయకుల శృంగారమునకు మూలమగు పరస్పరసందర్శనము సంఘటిల్లుటకా యజ్ఞమే సాధనమయినది. 'యజ్ఞము సాధన మగుట స్వర్గమునకుఁ గాని సానితోడి విటుని సంసర్గమునకా?' యన వలదు. స్వర్గమందలి సార మెల్ల రంభాదివారవధూమధురాధరసుధారస మని సోమయాజుల మతము గదా? మఱి 'యజ్ఞకోటులం బావను లౌటకున్ ఫలము మా కవుఁగిళ్ల సుఖించుటే కదా?' యని రంభతోఁ బాటియగు వేశ్యయుఁ జెప్పియున్నదే. ఇట్లు యజ్ఞము రంభ యనెడి వేశ్యతోడిపొందు గలుగుటకు సాధనమయినపుడు, ఈయజ్ఞమును జంద్రి యనెడి వేశ్యతోడి పొందు గలిగించుటకు సాధన మగుటలోఁ దప్పేమి? ఇంతే కాక శర్మ కిపుడు రంభ యధరామృతమును దాను జుఱ్ఱుటకంటెఁ జంద్రి యధరామృతమును సింగరాజునకుఁ జూఱపుచ్చుటయే మిక్కిలి యావసరము. అందులకే యీ యజ్ఞము. అతనికా రంభ యేల! కొంకిరిసాని యనెడి యొక వింతరంభ యిందే యున్నది. 'పుట్ట కాల్ సొట్ట కేల్ వట్టి ప్రేలం జెవుల్' గలిగియా యీ రంభ యైనది?—యని యడుగవలదు. హాస్యరసము చేయు వికటసృష్టిలోని రంభ

గదా యిది. ఇట్లుండక తీఱునా? ఇంత వాదేల? 'తన వలచినయదియె రంభ' గదా!

యజ్ఞము పే రేమి? దశరథుఁడు పుత్రార్థము చేసినది పుత్రకామేష్టి. ఇది జామాత నుద్దేశించినది గాన జామాతృకామేష్టి. అయిన నందు యజ్ఞము తీరిన పిదపనే ఫలము. ఇందో యజ్ఞమునడుమనే ఫలము. ఎట్లన, ఫలభూతుఁడయిన చీమలకొండ సింగరాజు 'భోగము మిడిమేళంబులు, భాగవతులు వేఁటకాండ్రు భటకచయంబుల్, మూఁగి తనవెంటఁ గొలువఁగ' —నిట్టి పరిజనవైభవమునంజేసి ప్రభుత్వంపుఠీవి తుటారింప యజ్ఞము చూడవచ్చెను. ఇఁక నాయిక రాకుండునా? ఎట్లు?

సీ. మెఱుఁగుదట్టపుమించు మించుబాగులనింపు నింపుచక్కనిముద్దు నెమ్మొగంబు
నవచంద్రికల నవ్వు నవ్వుతీవులఁ జూపు చూపుల చొక్కింపు సోయగంబు
నాటూఢిఁ బలుమాటు మారువిండ్లకు నేర్పు నేర్పుకన్బొమదోయి నెఱతనంబుఁ
గలదై 'యలరువిలుతుపూవుటమ్ముపోలె' వచ్చెనా? ఇస్సీ! ఇవి శృంగారంపు నవలక్షణములు. హాస్యరసము రచించిన సాముద్రికశాస్త్రములోని శుభలక్షణ మిం దొకటియు లేదు. ఆ శాస్త్రమందలి యొక పద్యము నుదాహరించెద.

క. నమిత నయి లోమయుత నై । యమితకఠోరగుణయుక్త నై హరిదళవి
భ్రమనై యల్పాకృతినై । నమరెడు నను రిచ్చు భాగ్య మందురు శాస్త్రుల్.

ఇటువంటి లక్షణములు గలిగియే యిదిగో మన కథానాయిక వచ్చుచున్నది.

సీ. పెంటలోపలి పుచ్చవిత్తులగతిఁ గప్పు గల గొగ్గిపండ్లసింగార మడర
పిప్పి గట్టిన పేఁడకుప్పలోఁ బురువులచొప్పునఁ గొప్పున సుమము లమరఁ
గప్పచిప్పలఁ బోల్పకండ బూడిదిరీతిఁ జీపికన్నులఁ బుసు లేపు మీఱ
నగల పేరింటి సున్నపుబొట్లతో దృష్టిపిడుతల చందాన వీను లొప్ప
గడ్డిబొద్దువలెను మేను గానిపింపఁ । బారకట్టులతెఱఁగున బాహు లలర
జనకయాగంబుఁ జూడవచ్చెను లలాట। సాంద్రతరరోమరేఖయా చంద్రరేఖ.

హాస్యము శృంగారరసానుగుణ మగు బ్రహ్మసృష్టితో సద్దండముగాఁ బ్రతిభటించి తన యఖండవికటశిల్పవిద్యాపాండిత్యము నెఱసి రచించిన యపూర్వస్త్రీసృష్టి యిది! ఇంత యద్భుతముగాఁ గుదిరినది. 'సృష్టి రాద్యైవ ధాతుః' అని బ్రహ్మదేవుని యాద్యసృష్టివలె నొక శృంగారవతీమణి యగుచు యక్షరమణి యుండెను గదా. అందులకుఁ బ్రతిగా హాస్యరసము చేసిన యాద్యసృష్టి యీ వికారవతీరత్నము. హాస్యమా! నీ చేతి పాశుపతాస్త్రము సుమా యిది! దిగ్విజయఘాటి సాఁగనీ.

ఇట్లు సాక్షాత్కరించిన వికారభూతిసామ్రాజ్యలక్ష్మివలె నున్న యీ నాయికను జూచి నాయకుఁ డబ్బురపడి వర్ణించు వర్ణన మేమి చెప్ప!

క. నిక్కపాగపిడుత గదరా! ముక్కు, మొగం బెన్నఁ గోఁతిముఖమున కెనయౌరా,
 పొక్కిలి తామర భళిరా। యక్కజపుం బిడుకదిమ్మ లౌర కరమ్ముల్.

ఈ ముక్కు మొగము తీరునకు ముందు పున్నమచందురునివంటి మొగమును సంపెఁగమొగ్గవంటి ముక్కును నందగించునా? ఇది వికారముల కుప్ప. హాస్యరసమును గరఁగి కరువుచేసి పోసిన రూపు. కరమ్ములను బూరెమ్మ లనుట కంటెఁ బిడుకదిమ్మ లనుటయే హాస్యరసము దిద్దిన ముద్దులలోని ముద్దు. ఇట్టి నాయికకుఁ బొడకట్టిన నాయకుఁడో,

క. ఖరఘృష్టిసదృశ తేజుఁడు। సరమాత్మజతుల్యరూపశాలి బహుశివా
 కరసదనుఁడు హరిసన్నిభ। గురుతరగుణుఁ డిట్టి రాచకొమరుఁడు గలఁడే?

ఇది యీ నాయికను రచించి యాతిచేతేజిన చేతులతోఁ గావించిన పురుషసృష్టి. ఇట్టి సౌందర్యనిధిని

సీ. ఆఁడుభాగవతునిజాడ గడ్డము మాతి నున్నగా గొఱిగించుకొన్నవాఁడు;
 హుడుబుక్కకొమరునియోజ నిజారును బుడమిఁజీరెడి నగ ల్దొడిగినాఁడు;
 మడుఁగులోఁబడ్డమహిషముమాడ్కిమేన। నందముగమంచిగందమలందినాఁడు.

అని మన నాయిక వల పుట్టి మిట్టిపడ వర్ణించినది. ఏల? నాయకుఁడు 'రమాత్మజతుల్యరూపశాలి' గాఁడు, 'సరమాత్మజతుల్యరూపశాలి'. కోఁతి మొగము

నాయిక కుక్కుటరూపు నాయకునే కద వలచి వలపించును! సింగరాజును వలచునప్పటికి ముప్పదియాఱేండ్లు నిండియున్న యీ చిన్నారి పొన్నారి ముగుద యింతవఱ కెంపఱకో బోజుంగులకుఁ దనప్రాయమును బొలుపుచ్చియు నే పరాశరుని వరమో కన్నెతన మింకను నిలఁబెట్టుకొని సింగనికే విలుచు కొననున్నది! ఏ పరాశరుఁ డేమి? ఉన్నాఁడే కద హాస్యరసవీరుఁడు!

నాయికానాయకులకుఁ బ్రథమసందర్శన మయినది. పరస్పరవర్ణనము నయినది. మన్మథవికార ముద్దీపించినది. అది మఱింత యుద్రేకింపఁగాఁ జంద్రి 'యావ ద్రావిన పసరము' ట్లయి మెలంగినది. సింగరాజో

సీ. వలఁబడ్డ మీనుకైవడి, నిప్పుద్రొక్కిన కోఁతిభాతిని, వెఱ్ఱిగొన్న కుక్క
పద్ధతిఁ, గుడితిలోఁబడిన మూషికమట్లు, శ్లేష్మంబులో నీఁగలీల, సన్ని
పాతిచందంబున, వాతంపు గొడ్డువిధంబున, లాహిరీపశము మిగులఁ
దినిన పాశ్చాత్యునితీరున, నురిఁబడ్డ పక్షికైవడిఁ, బెనుపాముపగిదిఁ

గళవళించుచుండె; కాని 'జాగరోద్భూతవ్యగ్రాంగంబురుచిపెంపు కర్ణకుండల దీప్తిఁ గప్పిపుచ్చు'నని నలునివలెఁ దన వికారమును గప్పిపుచ్చెనా? 'మోవికెలఁకులఁ దోలఁకాడు మొలకనవ్వు' నవ్వెడి శృంగారమునకే యీజంకును గొంకును గాని 'పండ్లెల్లనిగిలించి పకపక నవ్వు' హాస్యమునకా? 'వలఁ బడ్డ మీను కైవడి' మొదలగునవి హాస్యరసమహాంభోధికల్లోలముల కోలాహలములు! కోఁతి కుక్క మొదలుగాఁ గలవి హాస్యము గావించిన యలంకారశాస్త్రములోని యుపమ కుఁగా సంతరింపఁబడిన యొఱపయిన జంతువులు. ఇటుఁ గవికిం గల హాస్య రసానుగుణకల్పనానల్పప్రాగల్భ్య మెంతయుం బ్రకాశించుచున్నది.

పరస్పరసందర్శనమువలనఁ బుట్టిన శృంగారము ప్రథమావస్థ లగు చక్షుఃప్రీతియు మనస్సంగమును సంకల్పమును నయినవి. ఇంతలో సింగరాజు చంద్రిని జూచి మోహించుట కొంకిరిసానికిఁ దెలిసినది. సింగఁ డా చంద్రిని మోహించిన ముద్దుపెంపు కవి కొంకిరిసానినోర 'రాతిరి గని మోహించుట, కోఁతికిఁ గొబ్బెర లభించు కొలఁదియ కాదే?' యని చెప్పించినంత పొంక

ముగా నలువకును వర్ణింప నలవి గాదు. మోహించిన వేళ యగు రాత్రియును భ్రాంతిగనే యున్నది. అది యాగచ్ఛులాఁడి వికారంపుఁ బెచ్చులపయిఁ దివచిన నల్లని జిలుంగు ముసుంగయి సింగనికి దానిని జగదేకమోహినిని గావించినది. ఆ పెచ్చులు పట్టపగలింట నచ్చముగా నగపడియుండెనా పారవశ్యము పట్టఁజాలక యతఁడు సోలఁడా? కొంకిరిసానియు వయసు సగము చెల్లిన చిన్నిబాలప, ఎందఱు బోజుంగులనో జంగముయ్యలను జేసి నాసిగన్న చిన్నారి గోలకుఁ, గ్రొత్తగా వేశ్యాధర్మస్మృతియందలి యాచారకాండములోని ముఖ్య సూత్రములను గొన్ని యుపన్యసించినది. ఆ జాలములును జగజంతబూపులును జదువరులకుఁ దెలిసినవియే. 'ఇన్నాళ్లే నేకవిటులఁ బలుతెఱంగుల బాధించి బహుధనంబుఁ గూర్చి' నట్టి చంద్రి, తల్లి యుపదేశములను బెడచెవులం బెట్టి, 'ఇఁక నప్పడుపుఁగూడు గుడువనొల్ల' నని, యన్నినేండ్లు బిట్టుగాఁ బూని యుండిన వేశ్యావ్రతము భంగమగు నట్లు సింగనికే కులాంగన గాఁజూచినది. మఱి కులస్త్రీధర్మములను గూడఁ దల్లిగుండియ జల్లన నుపన్యసించినది.

క. ధన మేమి భ్రాంతి? నా కది । ఘనమే? ఘనమేచక ప్రకటకచ! వాఁడే
పెనుమేటి, పెనిమిటి గదా । విను మే నిక్కంబు విన్నవించెదఁ దల్లీ!

క. ఏలాగైనను సింగన్న । పాలునిదరిఁ జేరి స్నేహభావ మెలర్పన్
లీలాలోలత నుండెదఁ । జాలును నీ లంజెజాతి సంబంధ మిఁకన్.'

ఏ రసము గాని యున్నస్థల మయినచో దాని నాస్వాదించు పటిమ మందటిలును; మఱి యెడతెగక యొక్కటే వెల్లిగా నిగుడుచుండినచో మనసునకు వెక్కసమై గడుసుగాఁ దోఁపసాగును. కావునఁ గవి హాస్యరసప్రవాహమునం దెడతెగక యోలాడుచుం బోవుచున్న మానసునకు నడుమ నొకింత విశ్రాంతిగా రసాంతరమును నట్టుకొలిపినాఁడు. ఈ ప్రవాహంబు నడుమ విడిపట్టుగాఁ గట్టంబడిన దీవి యిది.

సీ. పరధనాకర్షణప్రాంతంబు స్వాంతంబు; వ్యర్థమాయావచోవ్యసన రసన;
శఠవిటోచ్ఛిష్టాదిసదనంబు వదనంబు; పలుబోజుంగులచొంగ బావి మోవి;

హల్లసభయదపద్మపాణులు పాణులు; కుటిలాఘవితతులకోపు చూపు;
కృత్రిమగుణగణగేహంబు దేహంబు; చపలదోషంబులసజ్జ బొజ్జ;
పంచసాయకఘోరప్రపంచరోగ । యాతనాశ్రయ మైన సర్వాంగకములు
రోఁతపుట్టించుభోగపూరుషునకైనఁ । గన్గొనఁగ వేశ్య హేయభాజనము కాదె?

హాస్యరసము పెల్లినమున కిది శాంతభయబీభత్సరసములు పోసి చేసిన చల్లని మందు. ఆ రసంపువెల్లి యుద్వేలమై పొంగి పొరలి యంతయు దుర్భరత్వాంబుధిపాలు గాకుండునట్లు లిది గట్టిన చిన్న యనకట్ట. ఇది యేమి! 'మాయలమల్లి జేసబెల్లి వగలవేసవెల్లి' యైన కొంకిరిసాని కడుపునఁ బుట్టిన పుట్టుబోగముదానికి, 'వృద్ధత్వము సిద్ధించినను బోజుంగులచే...రోవెల' గొను నట్టి యా తల్లి 'కాముకులను వంచనముచేసి విత్త మార్జించవలయు' పనిని వెన్న లోఁడఁ బెట్టి పెంచిన కట్టిఁడి దిట్టను, మైమఱచియు 'వేశ్య హేయభాజనము కాదె!' యని యిట్టిమాట నోరు వెడలి వచ్చునా? కొంకిరిసాని కడుపును గఱపులును నిట్లు చెలుపనగునా?—యందురేమో. కూచిమంచి కవి మతి మంచి కూచి; కాననే యతఁడు నాయికకు వయసు ముప్పదియేండ్లు చేసినాఁడు. ఇంతకు నది పలుపోకలు పోయిపోయి తుద కెంత చెడినను సోమయాజులపిండ మగుటచేత నేమో 'యిప్పడుపుఁగూడు గుడువనొల్ల' నను నంత విరక్తికి వచ్చినది. కాని, యీ విరక్తి మరలఁ బలుపోకలఁ బోవనీయనంతవఱకే సాఁగి దాని పుట్టుసానితనమును నొక్కనియందే వచరించునంతమేరకుఁ దెచ్చినది కాని మూలముట్టుగఁ ద్రుంచినది కాదు. కాన యిది స్వభావానుగుణమే. ఇందుఁ జంద్రిత ల్లిని 'సద్గుణగణసంఘాతా! పూతా!' యని పేరుకొనుట యా జగ జంతను దనదారికిఁ దెచ్చుటకై వచరించిన మెఱమెచ్చు మాటయే కాని వేఱు గాదు. మొగమిచ్చకమే కదా తక్కులాఁడిచేతి మాయంపువల.

కవి యిట్లు మృదుమధురపదగుంభితముల ననుప్రాసవిలాసముతో రసాంతరమును బచరించినాఁడు. కులాంగనావృత్తియే నారికి నుత్తమ మని తెలిపినాఁడు. ఇది హాస్యరసపోషిత మయిన నీతికల్పవృక్షముపయి రసాంతరమునఁ బ్రోదిగొన్న ద్రాక్షాలత పెనఁచుకొని కాచిన రెండవ పండు.

ఇఁక నాయికానాయకులకుఁ బ్రలాపావస్థ మొదలుగా నున్మాదమూర్ఛావస్థలవఱకుఁ గవి వర్ణించుచున్నాఁడు. మరల హాస్యరసము. మన్మథుఁ డార్చిపేర్చి పీడింపఁగా దుఃఖించిన దెట్లు? 'చనుమిట్టల నశ్రులు చిందువంపఁ గన్' 'చెలువంపుం జెయిదమ్మి బంగరుజిగిం జెన్నారు చిన్నారి చెక్కిలిఁ గీలించి'యా? కాదు. 'కూర్చి కూర్చి జొల్లు గార్చుకొనుచు' 'ముంజేయి నోటిలోఁ దూర్చి' దుఃఖపడినది. హాస్యరసాలవాల మిది. ప్రలాపము చేసి చేసి యున్మాదమును మించి నాయిక 'వెఱ్ఱి గొనిన పేఁపి తెఱంగున, కలుద్రావిన కోఁతి పోలిక,...ముల్లె పోయి పొరలు ముండ విధమున, ముక్కుచు మూల్గుచు, గ్రుక్కిళ్లు మ్రింగికొనుచు' నుండె. ఆహా! హాస్యరసము సమకట్టిన యుపమాసామగ్రి! అది యిచటఁ గోటికిఁ బడగ యెత్తుచున్నది!

కొంకిరిసాని కిది (చెలికత్తెలవలనఁ గాదు) కింకరులవలనఁ దెలిసి సింగని వలచుట తగ దన్నది. 'పూఁతపసిండివంటి వలపుం బచరించు కులంబునీతికిన్, లేఁతగవమ్మ యిత్తెఱఁ' గని వరూథినికిం జెప్పిన మాట తెలివిడి కాదు గాన,

తే. రొక్క మిచ్చెడు విటుఁ జూచి దక్కినట్లు
తక్కుచును బొల్లిమాటలఁ దనుపుఁ గాని
నిక్కముగ మానసం బీయ నిశ్చయించి
వారకన్యక యీ రీతి వలచు నఁటవె?

అని తేటలొలుకఁ జెప్పినది. 'ముచ్చట దీరెడిలోపలఁ, జచ్చెదవే చంద్రరేఖ! సాంద్రసురేఖా!' అని మంగళముగను జెప్పినది. 'క్రుక్కినపేను తెఱంగునఁ, గిక్కురు మనకుండ' నింటికిఁ బొమ్మని ముద్దుగను జెప్పినది. ఎంత వేఁడినను దాని మరుకాఁక మఱింత వేఁడియయ్యె. ఇఁక శిశిరోపచారములు. హల్లకములా! హిమాంబుపూరములా! అంగముల చలువకు వలయునవి? ఇవి హాస్యరససృష్టిలోని చలువసరకులు గావు. హల్లకములకుమాఱు కొండ నల్లేరును రేగటిదూలగొండియు నున్నవి. జిల్లేడుపాలును జెముడుపాలును వేఁడి నూనెయుఁ జేయునట్లు హిమాంబుపూరములు చలువసేయవు. కర్పూరపటీరకర్ద

మాసారముల కుద్దిగా నావముద్ద గలదు. కాన 'జవరాలియడుగులఁ జివురాకు లంటించి పాలఁతియూరుల నంటిపారలఁ బోదువుట'గాక 'స్మరశరవ్రణములఁ గఱియుప్పుపాడిఁ జల్లి పైఁ గొంపనల్లేరు ప్రస్తరించుట' గావించిరి. ఇవి వెలుపలి యుపచారములు. తలయును గొఱిగించిరి. ఇదియే యీ యుపచారములం దెల్ల మిగుల మెచ్చయినది. ఇఁక లోపలికో, నేపాళము లోసఁగిరి. ఈ యుపచారము లుపచారములే కావని సంకరశర్మగారు 'చల్లయును నన్నమును బెట్టి నల్లమందు, లోని కిప్పించి చేయించు తాన' మని ఖూఁతునందలి మక్కువ పిక్కటిల్లఁ గట్టడసేసిరి. అట్లు సేయఁగాఁ జంద్రరేఖ 'రేఁగుఁబువ్వు వైఖరిఁ జెల్వివేచే, వలపు గులకరింప నలరుచుండె'; 'ప్రమీలావితోత్పలవల్లిపోలెఁ గనుఁగల్వల్ విచ్చె' గాదు. హాస్యరసవైచిత్ర్య మేమి? ఉట్టిపడి సోడుముట్టినది.

ఇఁక నాయకుని ప్రలాపాదులు. అతఁడా ముప్పదియాఱేండ్ల లతకూనను దలఁచుకొని 'గ్రుడ్లు త్రిప్పుచుఁ బండ్లు కొఱుకుచు మూల్గుచు నీల్గుచు మిగులఁ గన్నీరు నించు'. మఱియు నతని మరులు 'కటకటా! చంద్రరేఖావికటకటాక్ష,వీక్షణాక్షీణవాతూలవిజితదేహ,జీర్ణభూరుహుఁ' డయి కార్శ్యావస్థను జెంది యున్మాదమునం బడి, వనలతాపక్షివృక్షమృగాదులం జూచి మొఱయిడు నంతకు ముదిరినది. ఈ మొత్తి హాస్యరసరాజ్యమున నే కాదు, శృంగారరసాధిపత్యమునను బట్టెడు వెఱ్ఱియే. రాముఁడు సీతం బాసి యిట్లు మొఱవెట్టె నని వాల్మీకి మొట్టమొదట దీనిని జిత్రించినాఁడు. 'కామార్తాహి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు' అని కాళిదాసు దీనికిఁ బునాదివేసి యూర్వశింగూర్చి పురూరవుని నిట్టి మొఱ తన యోపినంతఁ బెట్టించినాఁడు. అయిన నొక విశేషము. శృంగారరసాధిపత్యమునందు నశోకములు, తియ్య మావులు, సురపొన్నలు మొదలైనవి చెన్నుగులుకును. హాస్యప్రభుత్వమందో యుమ్మెత్తకొమ్మలు, చింతమ్రాఁకులు, తుమ్మచెట్లు నెమ్మెచూపును. అం దేలకి మల్లె మొదలగు తీఁగలు బాగు. ఇందుఁ దిప్పతీఁగలు మిక్కిలి యొప్పు. అందలి యందము గురువెంద పొదలు. ఇందలిపొంకము కోరిందడొంకలు. మఱి యందలి జొమ్మను తేంట్లకు

మాఱుగాఁ జాఱుకుక్కలును దోఁకలును, శుకపికాదులకు బదులుగాఁ గాక ఘూకాదులును, ఏనుంగులు లేళ్లు మొదలగువానికిఁ బ్రతిగాఁ బందులును బిల్లులును నిందుఁ బొందగును. పొందు గాదనకుఁడు! అందలి గజయానలనుఁ గుంభికుంభస్తనులకు, హరిణనయనలకు నా యేనుంగులును లేళ్లను జగునట్లు, ఇందలి 'పిల్లికనుల నల్లసిల్లు' 'పోత్రసదృక్సౌందర్యకళావిలాసచంచన్ముఖ'కిఁ బందులును బిల్లులును గాక మఱియొకటి పొందగునా? పందులు పిల్లులు మాత్రమే కాదు. మఱింత యతిశయ మేమనఁ గోఁతులును దోఁడేళ్లును! అంతకన్న ముద్దు వలెనా? కుక్కలును గాడిదలును నిందుఁ గలవు. ఏలందురా? హాస్య సాముద్రికము చొప్పున 'భషకకపిచటకగర్దభ,వృషభాదికలక్షణముల నెసఁగెడి' వగలాఁడి చుఁడీ నాయిక. కాన నిట్టివానినే కదా యడుగవలయు? అట్టి సొగసుకత్తెను వలచిన యిట్టి రసికశిఖామణి కింత యౌచిత్యము తెలియక పోవునా? పురూరవుఁ డూర్వశిం గూర్చి

శ్లో. మయూరపరభృతహంసరథాఙ్గకమ్ । అళిగజపర్వతసరిత్కురఙ్గకమ్
తవ కారణా దరణ్యే భ్రమతా । కో న ఖలు దృష్టో మయా రుదతా.

అని మయూరకోకిలహంసాదుల నడుగఁగా, సింగఁడు కాకఘూకవరాహాదుల నడిగినాఁడు. ఒక్కయుదాహరణము.—

క. నా కాంతఁ బాసి యెంతయు । శోకించుచున్నవాఁడ శుభతరకృపతో
శోకాపనుద యశోకమ । శోకము వారింపు నన్నశోకునిఁ గాఁగన్.

అని రాముఁడు సీతకై యశోకము నడుగఁగా, సింగఁడు చంద్రికై యుమ్మెత్త కొమ్మను జూచి

క. కమ్మవిలుకానితూపన । నమ్ముఖశాలాంగణమున నగపడి చని, నో
యుమ్మెత్తకొమ్మ! నీ వా । క్రొమ్మెత్తని మేని సానికొమ్మం గనవే?

యని యడిగినాఁడు. హాస్యరసము త్రుళ్లిపడి క్రేళ్లు దాఁటుచున్నది. ఇట్లా నాయకుఁడు వనలతాదుల వేఁడి వేడికన్నీ రొలుక రోదనము సేయుచుఁ, 'గుసుమితలతాంతనిశాంతంబునందలి శశికాంతవేదికాంతరంబున మేను సేర్చి'

నాఁడా? ఇది శృంగారంపు సుద్ది. హాస్యరసము బుద్ధి విని 'పూఁచిన విష ముష్టి భూరుహము చెంగట నీలశిలాతలంబునన్' 'గళేబరము సేర్చి' నాఁడు. సెబాసు! హాస్యమా! శృంగారమందలి పూచిన పొదరింటిని ముసిఁడిచెట్టుగాను, తెల్లని చంద్రకాంతమును నల్లనిఱాతిబండగాను ద్రిప్పిన నీత్రిప్పులో మేను కళేబరము కాకతప్పునా! జగ్గఁడు పెద్దన గాఁడా! సింగఁడు మదనార్తిం బట్టఁజాలక పలవించిన పద్యములు కవితాపటిమ తేటపడుటకై యుదాహరించెద.—

శా. శోషించెన్ మదనోపతాపమున 'నక్షుద్రోన్నతస్థూలని
ర్దోషోద్యత్తనుయష్టి; పుష్టిగను మందుల్ చేసినం గా దహో!
రోషం బూనక నేఁ డపారకరుణారూఢాత్మపంకేజ వై
యోషిద్రత్నమ! చంద్రి! నీ యధరపీయూషంబు నా కీయవే.

ఉ. కాయలు గాచె నీదు తలకాయ దురాశ్రయహేయవారక
న్యాయతదుర్గహానసగృహాంతరనిత్యగతాగతక్రియన్
రా యని ద్వారబంధము తటాలునఁ దాఁకుటఁజేసి మాటికిన్
గాయమ! యింకనైన గుతిగైకొని యూరక యుండలేవుగా?

చ. వినువిను, మానుమాను, మవివేకము పూనకు, చంద్రిఁ బట్టఁగాఁ
జనకుము, చెప్పినన్ వినక సాఁగుచుఁ ద్రుళ్లెద వేల? ముట్టినం
తనె యది బాళిమైఁ గొఱికినన్ సహించెదె? మిన్నకుండు కి
మ్మనక ప్రియాగ్రయూకహననాదరశస్తను! వామహస్తమా!

అంత వెదకుట మొదలుపెట్టంబడుచున్నది. ఎవరి నెవరు వెదకుట? 'అత్తతి బిత్తరిన్ మణిగృహంబునఁ గానక బోటికత్తియల్, తత్తఱమంది' రన్నట్లు చెలికత్తెలు నాయికనా? కాదు.

క. అంతటఁ బటఘటితగృహా । భ్యంతరమహిఁ గాంస్రగతిసుబంధురబఃవ
దంతయుతశయ్య నమ్మహి । కాంతుఁడు లేకున్న దాసికలు

నాయకుని వెదకిరి. 'కేళివనకుంజము లారయ వచ్చి' యన్నట్లు కేళివనకుంజము

లందుఁ గాదు, 'గుట్టలపరిఁ బుట్టలకడ సందుగొందులయందు'. 'పెంచిన వారు కురంగశాబకములు చొప్పు చూపెడునవియుంబోలె నగుచు జాడ' నేఁగిరా? కురంగములు హాస్యరససృష్టిలోఁ గలుగవు. కాన, 'వేఁటతోరపుఁగుక్కలు', సైగలు సేయుచుఁ జాఁగఁగ, నాగతిఁ జని' గనిరి. 'చిత్తజభల్లభగ్న యగు చెల్వను' గాదు, 'చంద్రరేఖాతనురూపవిలాసవహ్నిదగ్ధశరీరుం' డగు సింగని. పరిజను లతనిని జూచి

క. వాతము పట్టెనొ? వనిఁ బెను| బూతముగొట్టెనొ? మఱెట్టిపొడగట్టెనొ? హా
హా? తెలియ దేమి మాయయొ?

అని యందఱును జుట్టికొని యాక్రందనము సేసి యెంత పిలిచియు నతఁడు కదలఁడు మెదలఁడుఁ బలుకఁడును. మరణావస్థయో యని వైద్యునకుఁ జూపఁగా మన్మథావస్థ యని తెలిసినది. అంత శిశిరోపచారములు. 'పసుపును నూనెయుఁ గరపదబిసరుహములకు రాచిరి'. శిరమునందొ 'విసమును నిండిరి'. నాయికకుఁ జేసిన యా సుకుమారసులలితసుభగశిశిరోపచారమును మఱినాఁ తలయు గొఱిగించిరి. అయినను నాయకున కీసునంతయే కాని నాయికకుం బోలె నంతయుఁ గాదు. నాయకునకుంబోలె నాయికకుఁ దలవెండ్రుక లంతగా నక్కఱ లేదుగదా! చెవిని వెల్లుల్లి యూఁదఁగాఁ దెలివివచ్చి నలుదిక్కులను జూచి సైగసేయు వారు చల్లగంజివంటకము పిసికి పోయుటయు మెల్లన గుటుకు గుటుకు రనుచుఁ గ్రోలి సోలి తెప్పిఱి కూర్చుండెనఁట! ఇట సింగనిం బట్టినది మారియో మారుఁడో యని సందేహము వలదు. హాస్యరసవినోది మారునికి మృత్యువేషము వేసి యా బూమెలు గఱపి నాయకుని యుం బాధించిన యాట యిది. ఇంత వేడుకగా నున్నది! హాస్యమా! మృత్యువునే మారునిఁ జేయు నీవు మారుని మృత్యువుఁ జేయుట యొక సరకా?

శృంగారావస్థలు పండ్రెండింటిలో హాస్యము క్రింది శృంగారమున, నందును నాయిక వేశ్య గావున, నిజ మయిన లజ్జ యంతగాఁ గలుగదు. కాన లజ్జాత్యాగ మనెడి యవస్థ కయితి గానరాదు. తక్కిన యవస్థ లొక యాను

పూర్వాద్వైనే హాస్య శృంగార రాజ్యములు రెండింట నుండును. కాని, హాస్యము ద్వారా తనముక్రింపఁ బడునో కొండపది యగు మూర్ఛావస్థ పూర్వావస్థతోడఁ గొంతకొంత పెనఁగొనియుండును. కావుననే నాయకుఁడు చంద్రిని దర్శించిన ప్రథమావస్థయందే 'సోలి'నాఁడు. అట్లు 'సొమ్మసిల్లి కల్లు ద్రావి తెలివొందె'నాఁడు. ఈ తలక్రిందే హాస్యముక్రిందివానిని దెలుపు గుఱి. హాస్యమేమి శృంగారము ననుకరించునా?

హాస్యరసము వెక్కసమయినది. మనస్సునకుఁ గొంత యూరటపట్టుగా శాంతరసమును బచరించుట యవసరము గాన శాంతరసనిధి యగు పాపన్న ప్రసక్తించినాఁడు. శాంతరసానుగుణముగ నతఁడు సుజ్ఞాననిపుణుండు హితుండు సకలజనసమ్మతుండు చతురుండు. సింగఁడా శాంతునితోఁ దన వలపు తెలుపఁగాఁ, జంద్రి తల్లిని 'పూతా! సద్గుణగణసంఘాతా!' యన్నట్టు లతఁడు సింగనిని 'పరనారీసోదరుఁడవు' 'సత్తత్త్వవిశారదుఁడవ' వని దారికిఁ దెచ్చుటకై పచరించితీఱవలసిన మొగమిచ్చక మూఁడి సానిమీఁది మోహము వద్దని తద్దయముఁ జెప్పినాఁడు. కొంకిరిసాని తనపూఁతునకు 'ముచ్చట దీరదిలోపలఁ జచ్చెదవే' యని చెప్పినట్టు లితఁడును సింగనికి 'చంద్రిన, దగ్గఱఁదీసిన చెముచలే, నగ్గపదమో' యని శుభము పలికినాఁడు. నిజము నిష్ఠురమునకు మూలముగదా! కాముకసార్వభౌమత్వపు గద్దియ నున్న సింగనికి నిట్టి చప్పిఁడి సుద్దులు గొలుపునా? కొలిపినను నతని కామనాటకమునకు సూత్రధారుఁ డగు కామన్న ముందఱ సాగునా? 'ప్రశమచిత్త మెవ్విధంబునఁ, బ్రభవించునో యెట్లు పలుకవలయు' ననుట కామన్నగారి మొగమిచ్చకపు ప్రాసిహ్యారు కోష్ఠములోని ముఖ్యసూత్రరాజము. 'పప్పూపప్పుశేంబు ఘాందసునకా రాజకార్యము?' 'క్లైబ్యంబు విగవకుంబలె, వేశ్యారత్నంబు పేద విప్రున కేలా?' ఇవి కామన్నగారి బ్రహ్మాస్త్రములు. ఔను. పేద విప్రునకు వేశ్యారత్న మేల? రసపాకములకు మందు రాచుకొన నేల! పాపన్న పట్టువిడువక కామన్న దుర్గుణము లెల్ల నెత్తి చెప్పి

శా. సామం బేమియు లేదు; సాంత్వనవచస్సందర్భమున్ నాస్తి; ను
ద్దామన్యాయం బధికంబు; కాముకతయున్ గాపట్యమున్ హెచ్చు; గాఁ,
గామామాత్యుఁడ వంచుఁ బల్కు నిను లోకం బెల్ల; నిక్కం బహో!
నీ మంత్రాంగముచేత నేఁడు చెడియెన్ సింహేంద్రుం డెంతయున్.

అని పదరి పదరి 'గణికాంగనపొందు రాజుగారికిఁ దగ దం, చణుమాత్రముఁ జెప్ప' విది వల దని మల్లాడినను నతఁడు లోక మెల్లఁ దన్నుఁ 'గామామాత్యుఁ' డన్నమాట పొల్లుచేయునా? ఇద్దఱకు బిగ్గర వాదము. సింగరాజు 'నా మదిఁ గల, యారాటము దీర్పఁ జాఁపఁ డసమర్థుఁడు గా?' యని నేర్పుమీఱఁ దీర్పు చెప్పి కామరాజును జంద్రికకై సంకరశర్మతో మాటాడు మన్నాఁడు. అ వివేకికిఁ గుచ్ఛితుల మాటయే కాని సచ్చరితుల పలుకు చెవికెక్క దని యిటఁ దెలియుచున్నది. ఇదియే యిందలి నీతితరువున నలికొన్న ద్రాక్షావలి మూఁడవ పండు!

రాజఁట! వలచినది భోగముదానినఁట! ఇమ్మని వేఁడినది సోమయాజి నఁట! హాస్యమా! ఇట్టి యల్లునకు నట్టికన్నియకును మామకును ముడిపెట్టు దిట్టతనము నీకే తగు. సోమయాజికిఁ 'దనభోగముకూఁతునకును గావ్యకన్య కును సింగభూమిపుండు వరుఁడు గావలయు'నే కద యాగఫలము. అతని సమ్మతి కేమి! యాగము ముగియవలసిన దే యడ్డి. చండాలసరోవరపరిసరము. నిరు త్సాహసాహసభావత్సోమయాజిసమూహము. జామాతృవేంకనాఖ్యశిష్టసభ్య నము. పేరయశాస్త్రిప్రదర్శితచౌర్యచాతుర్యము. వారాంగనాఘుజంగపుంగవ కేళీగృహాయమానవిశాలకాయమాననికాయము. గృధ్రకాకఘూకాదికోలాహల బధిరీకృతజనము. సింగరాజకరాగ్రసమర్పితయాగఫలదానధారాపూరము! ఇవి యాగము నిర్వర్తించిన విభవములు. యాగము పూర్తినొందె. హాస్యము కీర్తిఁ జెందె. ఇఁక నాయికానాయకుల మదనార్తియే డింపవలయును.

'సత్తికి నిత్తడి సొమ్ములు' సింగారించినట్లు చంద్రిక నలంకృతిఁ జేసి 'సింగనిఁ బంట్రంబో మెఱయు పెద్ద బూతమొ' యనఁగా నాయకుని దొడ్డగుఁ

దెచ్చిరి. ఎవరు? 'అత్తటి మురిపపు నడఁ జెలికత్తియగమి గొలువ' నన్నట్లు చెలికత్తియలా? కత్తి దూసికొనదా హాస్యము చెలికత్తెలపై? కన్నతల్లియుఁ దండ్రియునే తేవలయు నని దాని యాజ్ఞ. సంకరయాజియు ముసలిసానియుఁ గూఁతును సింగనిగుడారములోని కంకటిచెంగటికిఁ దెచ్చి నిలిపిరి. శృంగారము క్రింపఁ జెలులు 'కన్నె యిందాఁక నే మెఱుంగదు సుమయ్యా, తేఱుగడ గాఁగ మెల్లన దిద్దుకొను' మని చెప్పి 'కన్నియ హస్తాబ్జము వరు శ్రీహస్తమునఁ జేర్చిరి' గదా. అందులకుఁ బ్రతిగా హాస్యము 'ముప్పదియా ఱేండ్లదముం, దెవ్వడు నొక్కరుని నెఱుఁగ దేలాగున నీ, విప్పుడు దిద్దుకొనియెదో' యని తలిదండ్రులచేఁ జెప్పించి చంద్రిచేతిని సింగనిచేత నుంచినది. హాస్యము గా దనకుఁడు. పెక్కుబోజుంగులను జవిచూచిన ముప్పదియా ఱేండ్లది యొక్కరునిఁ గూడ నెఱుంగని ముద్దరా లగుట హాస్యమహిమ గాక మ ఱేమి? ఇవి యెల్లఁ బెండ్లి యైనవెనుక మంచమునొద్ది పనులు. ఇందో, మంచము నొద్దను వచ్చినపిదపఁ బెండ్లిసేయు పని. పడుకటిల్లె పెండ్లిచవిక. కంకటియే వివాహవేదిక. మంచమునొద్ద పెండ్లికిఁ దండ్రియే పురోహితుఁడు. తల్లి పేరంటాలు. హాస్యమా! దిగ్విజయ మయినది. ఇఁక దాఁడి మరల్పుమా! సోమయాజి మంత్రము లపస్వరప్రచురముగా నుచ్చరించుచుండఁగా సింగఁడు

శా. నారీకంఠమునన్ ఘటించెను సువర్ణప్రస్ఫురత్సూత్రమున్.

ఇటు మిడిసి నరిత్రా డని బ్రమయకుఁడు; మంగళసూత్రము గట్టినాఁడు. హాస్యరససామ్రాజ్యమహోత్సవమునకుఁ గట్టిన మంగళతోరణ మిది!

తలఁప్రాలు కాఁగానే శర్మగారికి మంగళాశాసనమునకై హాస్యదేవతాప్రసాదమున నావిష్కరించిన యాశుకవితాధార.—

శ్లో. త్వ స్సుస్థిరే బహుళకాఞ్చనసిద్ధి రస్తు
వంశాభివృద్ధి రథ కాస్తు శివారవోఽస్తు
బాలార్కకోటిరుచి రస్తు మతేతరాస్య
హే సింగపుణ్యజనవర్య హరిప్రసాదాత్.—'న తథాస్తు' అంపము.

అంతఁ బెద్దసాని 'బాలసుమీ గోలసుమీ బేలసుమీ' యని సొఁగసును మరల నాయకున కప్పగించినది. నాయకు పరోక్షమున నాయికకుఁ జెలికత్తె యలు 'ప్రియముతో రమ్మని పిలిచినఁ జేరఁబోయెదు గాని యూరకుండెదవు సుమ్మీ, విడెము చేతి కొసంగ వినయంబుతోడ నందుకున్నఁగా సోరకుం డెదవు సుమ్మీ' అని చెప్పఁగా, నాయకుని సమక్షముననే యొత్తిగా రీతి 'పాట పాడు మటన్నఁ బాడక యెలుఁగెత్తి పదరి రోదనము చేసెదవు సుమ్మీ' తముల మందిమ్మన్నఁ దమి నీక క్రమ్మఱ నాకె మ్మటంచుఁ బెనఁగెదు సుమ్మీ' అని బుద్ధిచెప్పినది. ఏలనఁగా 'తురకదుండి గాఁడు దూదేకులయుఁ గాఁడు పసులవాఁడు గాఁడు బంటు గాఁ' డంట నాయకుఁడు!!!

హాస్యవిజయలక్ష్మీకేళికాగృహ మయిన యా గుడారమునందు ముసలి సానియు సోమయాజియు నుండఁగనే సింగఁడు చంద్రిహస్తము పట్టెను. అది గుడారము కంబము పట్టికొని 'సిగ్గుం గల బాలికవోలెఁ' బెనఁగులాడుచు నా లజ్జకు 'సిగ్గుకు సిగ్గు లేదిటులు చేసిన పిమ్మట నుండవచ్చునే?' యని వరుఁడు చదురాడి బుజ్జగించెనా? హాస్యముక్రింద నిజమయిన లజ్జయుఁ బల నూపునా? కాన జుట్టూ పట్టికొని మొట్టి 'సిగ్గువడ నప్పాను రొయుండఁటి దిద్ది తీర్చితో? దొంగతనంపు టీ వగలఁ ద్రోవు' మన్నాఁడు. అంత నాయికా నాయకులలాస్యము. వారిం జూచి సోమయాజియు సానియు లాస్యము సలిపిరి. ఇదియ హాస్యవిజయలక్ష్మీలాస్యము. వరూథిని 'ప్రథమసురతంబు గంధర్వ పతిఁ గరంచె'. చంద్రరేఖ 'ప్రథమలాస్యంబు సింగభూపతిఁ గరంచె'. వృద్ధ నాయికానాయకుల ప్రతిలాస్యంబుతో హాస్యరసముద్రాక యుద్దంపొన్ను ప్రకా శించె. చంద్రి నాట్యమునకు సింగఁడు మెచ్చి 'నీ వేయెడకుఁ బోక యుండుము, నీ యండనె యుండువాఁడ' నని యామత్తకాశినిని వేఁడఁగా, నా యుత్తమ సతి 'ఎవ్వరిని జేరనరుగక యుండు' నని వరునికి నభయ మిచ్చెను. హాస్యరస సృష్టిలోని పాతివ్రత్యవిభవ మిది!

గుడారము బయట ద్వారముకడ నిలుచుకొని పొంచి వినుచుండిన

యెవరు? చెలికత్తెయా? హాస్యసీమలోని కది రాదు. అత్త కొంకిరిసానియా? అది కాదు. మఱెవరు? సంకరశర్మ సోమయాజులుమామగారు. వహ్వా! హాస్యరసమా! ఇంతకు ముందు సంకరశర్మను గొంకిరికిఁ గింకరునిఁగాఁ జేసిన దటుండనీ. ఇపుడు సోమయాజియై యటుండుటను జూడక యతని నీడ్చి వరునితో మనువును గూర్చి చెలికత్తెను జేసితివి! సానిని విటునితోఁ దార్చు కుంటెనకానిం జేసితివి! కంకటిమొద్దఁ బెండ్లి జరుపు పురోహితునిఁ జేసితివి. ఇంత టిరితో నయిన నింటికి వెడలనంపి సోమయాజితనము నొకముక్క నిలుపరాదా? ద్వారము కడనే పొంచుండి విను పచ్చిక్రించును జేయుదువా? నీజైత్రయాత్ర ముగిసి విడిసిన డేరావిడిపట్టుకడ జయస్తంభముగా నిలఁబెట్టితివేమో! విజయీభవ!

అంత సింగరాజు చంద్రరేఖయే లోకముగా మెలంగుచుండెనఁట. వారి బద్ధానురాగంపు ముద్దుసుద్దులు. —

సీ. అది భోజనముచేసి వదలినకూడు దాఁ గుడిచి కంచముతోమి కడిగి తుడుచు;
అది తములము సేయు నాకుచుట్టి యొసంగి తమ్మగైకొని నోరు గ్రమ్మనములు;
అది మదిరఁ గొనంగ నది మంచిదే యని తచ్ఛేషపాల మోదమునఁ ద్రావు;
అది నిదురించుచోఁ బదములదరిఁ జేరి వద్దువద్దనుకొద్ది గ్రుద్ది పిసుకు;
కాలు చాఁచుక కూర్చుండి పేలు గ్రుక్కు;
వీఁపుపైఁ జెమటకాయలు వెతకి గోఁకు;
వలసి మంచంబుఁ జేరి నల్లులను జంపు;
వలపు గులుకంగ సింహేంద్రమలహరుండు.

హాస్యమా! దిగ్విజయముచేసి జయస్తంభములు నాటి సామ్రాజ్యపట్టాభిషేకము సేసికొనుచున్న నీ కిది రత్నసింహాసన మారోహింపుమా!

సింగనికి దేవత్వ మొక్కటి తక్కువదైనందునఁ గుబ్జనుమించిన సొగసుకత్తె నొకతిని జేపట్టియు మఱి వేవురకొలఁది నాయికల నేలియుఁ గృష్ణునంతటి వాఁడు గాఁడయ్యె. ఆ లోపమే లేకున్నచో వ్యాసుని కృష్ణునకు మిన్నగా మన హాస్యపుఁ గృష్ణుఁడు వాసిగాంచఁడా!

ఒక విశేషము. వీరభద్రతంబళికి నరసింగార్యనంబి చెప్పిన నట్టి యీ చరిత్ర. భోగముకథలా నంబితంబళుల పారాయణములు! పసుపుముష్టివాలా వారిపురాణకాలక్షేపములు! హాస్యమా! జయభేరీభాంకారమును జెలంగింపుమా!

హాస్యరసము చూపు వికటవైపరీత్యము మొదలింటనుండి తుదివఱకు నిందుఁ జూపట్టుచున్నది. ఆదిదేవతాస్తుతు లేమి! నడిమికథ యేమి! ఆశ్వాసాంతగద్యపద్యము లేమి! అన్నియు వికటప్రకటములే. అయినను గవి యొకటి మఱచినాఁడు. ఒక దేవత కలలో వచ్చి గ్రంథరచనమును బురికొలుపుట యిందు లేదు. కాని యీ గ్రంథమునకు సంపాదకు లిది సమకూర్చిరి. దేవతకుఁ బ్రతిగా వికటవ్రతభంగము సేయక దయ్యమును గలలోనికి రప్పించినారు. దేవత కవిని రచింపు మనకపోయినను దయ్యము సంపాదకులను ముద్రింపు మనుట చాలును. సంపాదకు లీ గ్రంథమునం గల బూతుపట్టులు నెల్లఁ బొందుగా సవరించి పాఠయోగ్యముగా లోకుల కొసంగుటయందుఁ జూపిన ప్రతిభయుఁ జాతుర్యమును గవితాపటిమయు నెంతయుఁ బ్రశంసనీయము లనుటకు సహృదయులే ప్రమాణము.

శ్రీరస్తు

చంద్రరేఖావిలాపము

ఉపోద్ఘాతము

ఉ. ఏని మహత్త్వమున్ దెలుపు నింద్రియగోచర మౌ న దంతయున్?
ఏని స్వభావమున్ దెలివి యింద్రియశక్తి కతీత మై తగున్?
ఏనిని గూర్చి పాటుపడు నిమ్మహిఁ గల్గు మతంబు లెల్ల? నా
మానితమూర్తి నిత్యసుఖమార్గముఁ జూపుత జీవకోటికిన్! 1

వ. అని ప్రార్థించి శయ్యాతలంబు చేరి, 2

సీ. “అరయఁ జర్వితచర్వణాత్మకశృంగారకావ్యంబు లెన్నేని గలవు గాని,
యాంధ్రవాఙ్మయమున నన్యరసప్రధానప్రబంధములు గానంగ రావు;
కరుణరసైకబంధురకృతు లొకకొన్ని కలిగినంతనె తీఱఁగలదె కొఱఁత?
పూర్వకవీంద్రు లపూర్వమోద మెలర్ప హాస్యరసముఁ గూర్పరైరదేల?
భాష కియ్యది పెద్ద లోపంబ కాదె?”
యని తలఁచి యొక్కరాత్రి నేఁ గను మొగుడ్చ,
ఛాయయుంబోలె నొకఁడు సాక్షాత్కరించి
యిట్టు లనియెను సౌహార్ద మట్టిపడఁగ.— 3

చ. “తెలియుము నన్ను జగ్గకవిధీరునిఁగా నల కూచిమంచిస
త్కులకలశాబ్ధిచంద్రునిఁగఁ గోవిదమిత్ర! భవన్మనోగతుల్
దెలిసి యపూర్వమోదమునఁ దేలి బుధాదరణీయ మైన నీ
తలఁపు ఫలింపఁజేయుటకు ధారుణి కీగతి నేఁగుదెంచితిన్. 4

తే. చంద్రరేఖావిలాపహాస్యప్రబంధ
రాజము రచించియుంటిఁ బూర్వంబు నేను;
కాలవశమునఁ బైకది గర్హ్య మైన,
దానిఁ జదివి మెచ్చనివారు ధరణి లేరు. 5

క. బ్రౌనుదొర దాని కొక వ్యా
ఖ్యానము వ్రాయించెఁ బీఠికను వ్రాసెఁ; గడున్
బూని లిఖించిన ప్రతు లె
న్నైనను గల వాంధ్రదేశమందు వెతకినన్. 6

తే. కథలు కారణము లటుంచి కాంచు నెడల,
నాఁటి జనతాస్థితికి దర్పణంబు సుమ్ము;
నింద్యవాఙ్మయ మనియెడి నెపమె గాని,
యాంధ్రమున నట్టి వికటకావ్యంబు లేదు. 7

తే. నింద్యవాఙ్మయ మయ్యును నిలిచియున్కి,
నెంత గుణ మున్నదియొ దాన నెఱుఁగవచ్చు;
ఇపుడు సభ్యంబుగాఁ బ్రకటింపఁబడిన,
నెత్తిపైఁ బెట్టుకొనకుండ్రె నిఖిలజనులు? 8

క. అప్పటి కా గతి సరిపడె,
నిప్పు డది యసభ్యమయ్యె; నెల్లరకును దా
నెప్పటికి రుచించు పగిది
గుప్పున సవరించి మెప్పుగొనుము కడంకన్. 9

ఉ. ఇట్టు లతండు వేఁడిన సమిద్ధహితార్థము యోగ్య మైన, నే
నట్టి పనిన్ వహింపఁదగినంతటివాఁడను గాను; గా ననన్
గొట్టునొ తిట్టునో యనుచుఁ గొంకితి విన్కినిబట్టి; యంత నా
గుట్టు నెఱింగి నవ్వుకొని కూర్మి ఘటం డిటు పల్కెఁ గ్రన్ననన్.— 10

ఆ. "ఇపుడు నేను వేఁడ నిటు జంకెదవె కాని,
దొరతనంబువారి తూర్పు ప్రాఁత
పాత్రముల కొటారమునఁ బని చేసెడి
తఱిని దీని నీవ తలఁపలేదె? 11

ఉ. మంచివిగాఁ దలంచిన సమంచితకార్యము లెల్ల శక్తికిన్
వంచన లేక సేయఁదగుఁ బ్రాజ్ఞుఁడు విఘ్నభయంబు దక్కి; యూ
హించిరె యెవ్వరేని, పరయించి రహించిరె గాని, మార్పు గా
వించిన మేలటంచుఁ? గృతి సేవ సుమీ కృతి సంస్కరింపఁగన్. 12

ఆ. లోకు లెంచి చూడఁ గాను, లందును సమ
కాలికుల మతంబు మేలు గాదు;
సంగతములు గాని సంబంధములఁ బట్టి
కాని, వారు గుణము గాంచలేరు. 13

మ. వెలయింపందగు దుర్ఘటార్థమె; దృఢాభిప్రాయముల్ లేమిచేఁ
దలయున్ దోఁకయు లేక వాగొనెడి ధూర్తశ్రేణి మెప్పింపఁగాఁ
దలమే ధాతకు వాని తాతకు? వృథా తర్కింప నిం కేటికిన్?
చెలువారన్ విబుధాభివాదము మదాశీర్వాదమున్ గాంచుమా.” 14

మ. అని నన్నున్ బురికొల్ప, నుత్సుకుఁడ నై యత్యంతమున్, బ్రాజ్ఞధ
ర్మనిరూఢిన్ మది నమ్మి దీనిఁ బ్రకటింపం బూనితిన్, మేదినీ
జను లామోదము పొంద, నూతనవిభూషన్ గాంచి వాగీశ్వరీ
జనయిత్రీమణి గర్వ మొందఁ, గవి కాంత్యాసిద్ధి మిన్నందఁగన్. 15

సీ. అంత, నంతర్హితుం డైనట్టి యా యతం డర్థిలిఁ గ్రమ్మఱ నరుగుదెంచి,
“మన సిచ్చి నీ కొక మాట చెప్పెద విను, మావేశమున వ్రాసినట్టి దగుట
నం దొక్కొకెడ విరుద్ధార్థంబులును గల, వాలోపమును దీర్పు మవధరించి;
అది యొక పెద్ద కా, దంతట నున్న బూతులను దిద్దుటయు నద్భుతము కాదు;
కట్టకడపటి ఘట్టంబు కల దసభ్య
మం బసభ్య మై; నాకె దానిం దలంప
నేమియును దోఁచకున్న; దీ వేమి సేయు?”
దనిన, “నది మాత్ర మద్దునే?” యంటి నేను. 16

చ. అనవుడు నాతఁ డత్యధికహర్షమునన్ దల యూఁచి యూఁచి "నే
ననినటు లీవె సుమ్ము కృతి వారయ మత్కృతి సంస్కరింపఁగా"
నని కొనియాడి కన్గొలఁగె; నంతట మేల్కని "స్వప్నమో యిది?" యం
చును బహుళీకృతాస్థఁ బరిశోధన చేసితిఁ గ్రమ్మఱన్ గృతిన్. 17

తే. అది మదీయకృషికి మూల మై చెలంగ,
జగ్గకవిశేముషీవిశేషమున నాదు
లేఖినీకౌశలమును గీలించినాఁడ,
నిది యొక నవీనకావ్య మై యొసఁగునట్లు. 18

సీ. అందలిపాత్రంబు లందలిసంబంధ మందలిబూతులు నిందు లేవు;
అందలి యద్వితీయం బగు వికటకవిత్వంబు మాత్రము వెలయు నిందు;
కవితాభివృద్ధివిఘ్నకరంబు లైన ప్రబంధలక్షణములఁ బరిహసించు
లలి దోఁప, వివిధావలక్షణంబులు నిందుఁ జిత్రింపఁబడియె విచిత్రముగను;
లేశ మేనియుఁ జరితంబు లేదు సుంత,
కథ వినోదమాత్రార్థసంకల్పితంబు;
హాస్యముగ నీతిబోధక మై యొసంగ
నీచపాత్రంబు లిందు వర్జింపఁబడియె. 19

మ. బహువిఘ్నంబులు సంఘటిల్లిన, మదిన్ భాషాభిమానంబు గు
స్పహరీతిన్ బురికొల్పెఁ గావునఁ, బ్రతిజ్ఞాపూర్తి యయ్యెన్; గుణ
గ్రహణాసక్తులు గాంచి నవ్వినను, నా కార్యంబు సార్థంబె యౌ;
మహితాత్ముల్ పరమార్థబుద్ధి వెలయింపం బ్రార్థితుల్ నిత్యమున్. 20

తే. ఇట్టి పరకృతిసంస్కృతి కిదియె మొదలు;
ఎంచి చూచిన, సర్వజ్ఞుఁ డెందు లేఁడు;
లోపములు గల్గెనేనియుఁ జూపఁదగును,
దిద్దుకొనియెద మరల ముద్రించునపుడు. 21

కాళ్లకూరి గోపాలరావు

శ్రీరస్తు

చంద్రరేఖావిలాపము

ప్రథమాశ్వాసము

శా. శ్రీకంఠుండు భుజంగభూషణుఁడు భస్మీభూతపంచాస్త్రుఁ డ
స్తోకాటోపబలప్రతాపపురరక్షోదక్షసంశిక్షణుం
డాకాశోజ్జ్వలకేశపాశుఁడు త్రిశూలాంకుండు రుద్రుండు తా
వీఁకం జీమలకొండ సింగనృపతిన్ వీక్షించు నేత్రత్రయిన్. 1

ఉ. అక్షయబాహుగర్వమహిషాసురదుర్ముఖచక్షురోల్లస
ద్రాక్షసదక్షుల న్సమరరంగములోనఁ ద్రిశూలధారచే
శిక్ష యొనర్చి శోణిత మశేషముఁ గ్రోలిన దుర్గ దుర్గుణా
ధ్యక్షుని సింగభూవిభునిఁ దద్దయు నిర్ధనుఁ జేయుఁగావుతన్. 2

సీ. స్తబ్ధశబ్దగ్రహాస్వయుఁడు సంవేష్టితోత్తాలవాలుండు కరాళవజ్ర
కర్కశదంష్ట్రాక్రకచభయంకరమహావిస్తృతవక్త్రుండు విపులదీర్ఘ
పటుతరకహకహస్ఫుటచటులికటాట్టహాసనిర్దళితవేగోండభాండుఁ
డాలోకకాలానలాభీలవిస్ఫురన్నేత్రుండు ఖడ్గసన్నిభనిశాత
నఖరుఁడు హిరణ్యకశిపువినాశకుండు
సింహనగవర్తి యగు నరసింహమూర్తి
యుడరఁ జీమలకొండ సింగనృపాలు
సిరియు గర్వం బడంగంగఁ జేయుఁ గాత. 3

ఉ. నీరదనీలవర్ణుఁడు శునీవరవాహుఁడు విద్యుదాభవి
స్ఫారజటాధరుండు బహుసాంద్రతనూరుహశోభితాంగుఁ డం
భోరుహగర్భమస్తకవిభూషితహస్తసరోజుఁ డౌ మహా
భైరవుఁ డిచ్చుఁగాత నశుభంబులు సింగనృపాలమౌళికిన్. 4

చ. నలువగు రక్తమాల్యవసనంబులు మెండుగఁ దాల్చి కన్నులన్
జలజల బాష్పబిందువులు జాలుకొనంగఁ జెలంగుచుండు న
క్కలుములచేడెయక్క కలకాలము సింగనృపాలునింటిలోఁ
గలిపురుషానుషంగ యయి గాఢగతి న్నటియించుఁగావుతన్. 5

చ. అనుపమవిక్రమక్రమసహస్రభుజార్గళభాసమానసా
ధనజితసిద్ధసాధ్యసురదానవదక్షుఁడు దక్షశిక్షఖం
డనుఁ డగు వీరభద్రుఁడు గడంకను జీమలకొండ సింగభూ
జనపతిపుంగవు న్విభవసారవిహీనునిఁ జేయుఁగావుతన్. 6

చ. అనుదినవక్రమార్గగతు లై చరియించుచు వైరివర్గముల్
దనరఁ బరస్పరాత్మతను దాలిచి మంగళుఁడు న్గురుండునున్
శనియును రాహువు న్నిగుల సమ్మతి ద్వాదశజన్మనాసులన్
గొనకొని నిల్చి సింగనృపకుంజరుని న్గడతేర్తు రంతయున్. 7

క. భీమకవి రామలింగని
ప్రీమన్మఘుఁ డై చెలంగు శ్రీనాథకవిన్
రామకవిముఖ్యులను బ్రో
ద్దామగతిం జిత్తవీథిఁ దలఁచి కడంకన్. 8

వ. ఇట్లు సకలదేవతాప్రార్థనంబును సుకవిజనస్తవాభివందనంబును గావించి
యే నొక్క హాస్యరసప్రబంధంబు సుకవినికరమనోనురాగసంధాయకం
బుగా రచియింప నుద్యోగించియున్న సమయంబున. 9

సీ. తన యపకీర్తియుద్యత్కృష్ణకాకికి గురుతరాజాండంబు గూఁడు గాఁగ,
తన లోభగుణవినూతనదురాలభలత కష్టదిశల్ ప్రాఁకు లై చెలంగ,
తన మందతన మను ఘనతమోవితతికి బహుగృహంబులు నెలవులు గాఁగ,
తనదు జారత్వచోరునకు సంకరశర్మనాటకం బర్థాంజనంబు గాఁగ,

అవని దీపించుఁ జంద్రరేఖాభిధాన
వారనారీశరీరసంవర్ధమాన
రసపరిప్లుతబహుగదవ్రణకిణాంక
భూషణుం డైన సింగనభూమిపుండు. 10

వ. వెండియును నఖండభూమండలమండనాయమానసమానవాధినాథసాధుయూథ నిర్నిరోధానరోధసభాభవనాభ్యంతర నితాంతవర్ణనీయకాలకూటకాకకజ్జల ఖంజరీటకంబళింగాలకాలమార్జాలగండోపలఘనాఘనగంధేభబంభరకదంబ సంభాసమానానూనానంతదిగంతాక్రాంతాపయశోమండలుండును, మైరా వణరావణకుంభకర్ణసుంభనికుంభశుంభనిశుంభజంభహిడింబప్రలంబబకవత్సక బాణచాణూరఘటోత్కచకాలనేమి ఖరదూషణత్రిశిరమారీచమాలిసుమాలి మకరాక్షధూమ్రాక్షప్రముఖరక్షోదక్షసదృక్షక్షుద్రనిర్నిద్రద్రాఘిష్ఠదుర్దమ దుర్గుణాగ్య్రత్వదక్షుండును, సత్యావలక్షణుండును, బ్రాహ్మణద్రవ్యభక్షణుం డును, బాలరండాసమాకర్షణవిచక్షణుండును, నిరంతరానంతదుర్దాంత స్వాంతకాంతారాంతరాళకరాళమార్గానర్గళసంచరద్గవయగోమాయు గోపు చ్ఛసరంగశశకమార్జాలప్రకటమృగయావిహారవిశారదుండును, మహో న్మాదుండును, సుకవినికురుంబవిద్వత్కదంబవందిసందోహవైణికశ్రేణికా మనోరథార్థవ్యర్థీకరణసంపూర్ణనిర్దయస్వాంతుండును, విగతశాంతుండును, బహువారనారీజనవ్యాలోలగుణాగణగరిష్ఠుండును, దుర్జనశ్రేష్ఠుండును, శ్రమ చ్ఛిన్నులకొండపంశ పారావారఘోరజాజ్వల్యమానానూనశిఖాసందోహసం దీప్తబడబానలుండును, చలచిత్తుండును, సంగరాంగణభీరుండును, విషయ శూరుండును, నీచపాపకాగారుండును, పరమదుర్బలదుర్భరశరీరుండును, ఆత్మీయదాసవిలాసినీజనమనోధనహార్యతోహరుండును, పతయాళుండును నగు సింగన్నృపాలపుంగవుం డొక్కనాఁడు. 11

సీ. వేఁటవేఁపులుపదివేలు మచ్చికమీఱ మూతినాకుచు దండ మొఱలిడుచుండ,
బోయ్ముతెప్పటులాని క్రమ్మిరసాలాలు జోహారనుచు వేఁటసొంపు దెలుప,

తురకనేస్తులు సురాపరిమళం బెసఁగఁగఁ జెవి చెంత మనవులు చెప్పుచుండ,
రసపాక్కు లదర వారస్త్రీలు ముంగలఁ దాఫ్తై యటంచు నృత్యంబుసలుప,
వినయ మెసఁగఁగఁ గుంపెనపనులు సేయు
సేవకులు దాసికలు డాసి క్రేవ నిలువ,
అలరు చీఁదఱ గ్రామసింహాసనమునఁ
గడఁక దళుకొత్తఁ జేరోలగమున నుండి. 12

మ. సరసాగ్రేసరుఁ గూచిమంచికులభాస్వద్వార్ధి రాకావిధున్
జిరకీర్తిన్ బహుళాంధ్రలక్షణవిదున్ శ్రీమజ్జగన్నాథసు
స్థిరకారుణ్యకటాక్షలబ్ధకవితాధీయుక్తునిన్ జగ్గరా
డ్వరనామాంకితు నన్నుఁ జూచి పలికెన్ వాల్లభ్యలీలాగతిన్. 13

సీ. రచియించితివి మున్ను రసికు లౌనని మెచ్చ సురుచిరజానకీపరిణయంబు;
వచియించితివి కవివ్రాతము ల్పొగడంగ ద్విపదరాధాకృష్ణదివ్యచరిత;
ముచ్చరించితివి విద్వచ్చయంబునుతింపఁ జాటుప్రబంధముల్ శతకములును;
వడి ఘటించితి విరువదిరెండు వర్ణనల్ రాణింపఁగా సుభద్రావివాహ;
మాంధ్రలక్షణలక్ష్యంబు లరసినావు;
భూరిరాజన్యసంసత్ప్రపూజితుఁడవు;
భళిర! నీ భాగ్యమహిమ చెప్పంగఁదరమె?
జగ్గకవిరాజచంద్ర! వాచాఫణీంద్ర! 14

మాలికోత్పలమాల

అర్ణవమేఖలం గల మహాకవికోటులలోన నెంతయున్
బూర్ణుఁడ వీవు సత్కవిత; బూతులరీతుల గోరు కొండగా
వర్ణనసేయ నేరుతువు; వాలెముఁ జుల్కఁగఁ బల్కుమూర్ఖులన్
దూర్ణమె తిట్టి చంపుదువు; ధూర్తవు, పౌరుషశాలి వెంతయున్;
నిర్ణయమిత్తైలం గెటేఁగి నేర్పున నిన్ను బహూకరించినన్,
స్వర్ణవిభూషణాంబరగజధ్వజచామరగోధనాశ్వదు

స్వర్ణవిచిత్రపాత్రబహురాజ్యరమారమణీయపుత్రసం
కీర్ణసమస్తవస్తువరగేహసమంచితభోగభాగ్యమున్,
కర్ణసమానదానము, నఖండపరాక్రమశక్తి, నిత్యదృ
క్కర్ణసలీనవాగ్విభవగౌరవ, మాశ్రితబంధురత్వజో
దీర్ణకృపారసంబును, నతిస్థిరబుద్ధి, చిరాయువున్, సుధా
వర్ణయశంబును న్గలిగి వర్ధిలఁజేతువు జగ్గసత్కవీ! 15

వ. అని యనేకప్రకారంబులం గొనియాడి యీడులేని వేడుకం జంద్రరేఖాభి
ధానవారవారణరాజయాన యూరుప్రదేశంబున శిరంబు మోపి పరుండి
క్రిందు చూచుచు నారాజాత్మజుం డిట్లనియె.— 16

సీ. విఱ్ఱవీఁగి ధనంబు వెట్టఁబుచ్చితి; ననుజన్ములు నామీఁదఁ జలము పూని
ధరణీశుతోఁ జెప్పి దండుగ తొంబదివేల రూపాయిలు వేగ గొనిరి;
నిమువవోలడవిలో నే నొక్కలంజెతోఁ బొల్పార నిద్దురపోవఁ, జోరు
లెలమి డేరాఁ జొచ్చి బలువైన గుఱ్ఱంబు వెండిపల్లముఁ బదివే ల్వరాల
సొమ్ము దోఁచుకపోయిరి; జోన్నలూరు
గ్రామ మున్మాయ ఋణవార్ధిఁ గడవకుంటి;
తప్పె భాగ్యంబు, నిర్భాగ్యదశ లభించె;
తమిని సత్కృతి గానఁ బదార్థంబు లేదు. 17

వ. అదియునుం గాక. 18

తే. సత్కృతులు మున్ను రాజు లసంఖ్య గాఁగ
నందె; రవి యుల్ల జగతి నంపంద యణఁగ;
ఘనత జగదేకవిఖ్యాతి గలుగదయ్యె,
వ్యర్థ మయ్యెఁ బదార్థంబు వారి కెల్ల. 19

క. అపకీర్తియుఁ గీర్తియు భువి
నెప్పుడుం బోవుండుఁ; గీర్తి కియ్యఁగవలయుఁజో

విపులముగ ధనము; మా కెపు
డుపకారము గాఁగఁ జెప్పు మొకకృతి సరగన్. 20

క. చెప్పెడుము హాస్యరసముగ
గుప్పున ముం దెవరుఁ జెప్పకొనని కథదిగా
నిప్పుడు నాకును నొప్పుల
కుప్పకు నీ చంద్రరేఖకును ముద మొదవన్. 21

క. సింగి సుమీ మును పేరున;
భృంగి సుమీ నాట్యకలనఁ; బేర్కొన మఱి సా
రంగి సుమీ గతి; దీనికి
లొంగి సుమీ విషమశరుని లోఁగొంటి వెసన్. 22

తే. వారకన్యక యని నీవు కేరవలదు;
దీనితో నాకు నేస్తంబు పూని కూర్చెఁ
గడఁకమై మిత్రవరుఁడు సంకరమనీషి
దీనితల్లిపైఁ గల మోహదృష్టివలన. 23

క. భోగమువా రందఱు న
చ్చో గుంభన మెసఁగ వచ్చి చూడఁగ, నతఁ డా
యా గాయతనములోపల
యోగము గలుగంగఁ జేసె నొగి నిర్వ్యరకున్. 24

క. ఆతనికిఁ గూఁతు రగుటన్
జాతుర్య మెలర్ప మదనశాస్త్రము నేర్పన్;
ఖ్యాతిగ నిది నామదికిన్
జేతస్సంజాతసుమవిశిఖు మై నాటెన్. 25

ఉ. దీని మొగంబుడంబు మఱి దీని మనోహరశుష్కవక్షమున్
దీని ఘనోరుకాండములు దీని వికీర్ణవివర్ణకేశముల్

దీని మనఃప్రశాఖరము దీని మహోన్నతరోమరాజియున్
దీని సుబాహుమూలరుచి తెల్లము నా కెదఁ బాయ వెప్పుడున్. 26

ఉ. సానులఁ జూడనో? మునుపు చక్కని చిక్కని నిగ్గు దేలు నె
మ్మేనులఁ జూడనో? కదు సమిద్ధతమాలమహీజవిభ్రమా
నూనవిలాసపేశలమనోహరమై తగు దీని మేనికిన్
గానఁగరాదు సాటి; యట కన్నులఁ గట్టినయట్లు తోఁచెడిన్. 27

తే. సొగసు గులుకంగఁ జెలిమిచేఁ జొక్కఁజేసి,
కోసరి నా మానసం బెల్లఁ గొల్లలాడి,
నన్ను దాసునిఁగా జేసె సన్నగతుల,
దీని వర్ణింపుమా రసోద్దీర్ణముగను. 28

క. ఎన్నిగతుల విసిగించినఁ
దన్నను తిట్టును, వరాలు ధాన్యము సొమ్ముల్
సన్నపుఁగోకలుఁ దెమ్మని
న న్నేమన; దిట్టి వారనారులుఁ గలరే? 29

క. మొగమునస యొదవలినసరసును
జిగురాసస్త్రోవిమనుపుఁ జెప్పఁగఁదరమా?
తగ నన్నును దీనిని గదు
సొగసుగ వర్ణింపవలయును సుకవివతంసా! 30

వ. అని యత్యంతప్రేమాతిరేకంబున వేఁడిన నే నిట్లంటి.— 31

సీ. అదిపురగోపాలుఁ డైన కామసుశాస్త్రి నాయనావారముకోఱ కనిచినావు;
సాను విశ్వేశ్వరశాస్త్ర్య మాన్యంబుల నెలమిఁ గాసాలంచె కిచ్చినావు;
కాసరపూడి మిరాసిదారుల వెళ్లఁగొట్టి కొంపలఁ బసు ల్గట్టినావు;
ధర్మాత్ముఁడును దంత్రిత్వముఁడు నగు రంగవిభు నిరుద్యోగిఁ గావించినావు;

[illegible]

[illegible] 38

క. సంతోషమున [illegible]

[illegible]

[illegible] నింగ [illegible]

[illegible] 39

వ. అనఘ [illegible] చంద్ర [illegible]

[illegible] ప్రబంధ [illegible] చెప్పి చనిన, మున్ను శ్రీశివ

[illegible] శ్రీ [illegible]

[illegible] బగు [illegible] చెప్పం దొడంగె.— 40

సీ. [illegible],

[illegible],

[illegible],

[illegible],

[illegible]

[illegible]

[illegible],

[illegible]. 41

తే. [illegible]

[illegible],

[illegible]

[illegible]. 42

వ. అంతఁ గొంతకాలంబు చనిన. 43

క. అప్పలసామికిఁ గావ్యము
చెప్పి యతం డడఁగ, నందుఁ జేరెను వినయం
బొప్పఁగ సంకరకవి; మన
కిప్పు డతని కులము గోత్ర మెన్నఁగ నేలా? 44

తే. మాలవానిని వేఁడి వాఁ డోలి నొక్క
పాక చూపింప దానిలోపల వసించి
కొడుకుఁ దానును వాఁ డిచ్చు కొలుచుఁ దినుచు
నిడుమలకు నోర్చి కాలంబు గడపుచుండె. 45

క. ఏలిక సింగని కాకృతి
వాలాయము నిచ్చి సిరులు వడయఁగవలె నం
చాలోలచిత్తమునఁ దా
నాలోచన సేయుచుండె నాత్మజుతోడన్. 46

వ. అంత. 47

క. పోటి కొంకిరిసాని కతఁడు
విటుఁ డగుటను, నదియు నూరు విడిచి యచటికిన్
దటుకునఁ గూఁతుం దోడ్కొని
మటుమాయలు పన్నుకొనుచు మచ్చికఁ జేరన్. 48

క. చేరిన దాని నతఁడు గని
కూరిమితోఁ గౌఁగిలించుకొని మక్కువ నా
హారాదికంబు లిడి సుకు
మారక్రీడలఁ జెలంగి మన్నన నునిచెన్. 49

వ. అది యెట్టి దనిన. 50

సీ. పుట్టకాల్, సొట్టకేల్, వట్టి వ్రేలుం జెవుల్, పట్టు తే కట్టిట్టు బిట్టు గడలు
మిట్టపండ్లును, బెను లొట్టకన్నవయును, బిట్టు లై చుట్టలై నిట్టనిగిడి

పట్టుపై బలుకొంగపిట్టపట్టుపలను గొట్టంగ సమకట్టు నట్టితెల్వి
కొట్టింప నాపలఁ బుట్టి చెంపలమీఁద నట్టాడు నీఁకలకట్టుచుట్టి,
తొట్టిపెపవులుఁ, దుంపర బుట్టినడెదు
చట్టి కెన యగు నోరును, గట్టి లేక
యట్టిటులఁ దూలు బలు నడికట్టు, వింత
సౌరు గలయది కొంకిరిసాని సాని యు. 51

సీ. కల్లు పెల్లుగఁ ద్రావి కాలుకూఁతలు గూయు; మాలనినైనను మరులుకొల్పు;
కాసువీసంబులు వాసిగా లంకించి జూడెఁగి నెల్లాళ్లలో జోగిఁ జేసి
యిలు వెళ్లఁగాఁగొట్టు; నెక్కువతక్కువ మాటలాడును, వట్టిబూటకములు;
శంకరశర్మ వేశ్యను నే నెవరితోఁడ నవ్వ నటించును నమ్మికలుగఁ
దిరుగుఁ; గూఁతున కెవ్వాఁ డిచ్చి కన్నె
పాయ మిప్పించి యేరీతిఁ బ్రబలునట్లు
చేసెదవొ యంచుఁ జెవిలోనఁ జెప్పుచుండు
శర్మగారికి కొంకిరిసాని దొరుసు. 52

క. ఈసరణిఁ దెలుప నాతం
డా సానిం జూచి పలికె నలివేణి! మదిన్
వేసరక తాళియుండుము
నీసుతకున్ సింగన్నపుని సేయ్పనఁ గూర్తున్. 53

క. నా కృతికన్యకకును గన
దాకృతి యీ కన్యకకును నతనిం బతిగా
నీకోనఁ జేసిన మనసున
జేసెదు భాగ్యం బటంచుఁ జెప్పి రయమునన్. 54

ఉ. యాగము పేరు చెప్పుకొని యర్థము భూప్రజ వేఁడి తెచ్చినన్,
భోగము సేయవచ్చు నిజపుత్త్రసహోదరదారబంధుసం

యోగము గాఁగ నందు మది నూహ యొనర్చి, యతం డక్షిణంపగా
యాగుణభూషితాత్ముఁ డయి యచ్చోటు కేగ్వడి యెల్లభూములన్. 55

క. నీచత్వమునకు రోయక
చూచిన నరు, నెల్ల వేఁడి సుడివడక కడున్
యాచన చేసి పదార్థ ను
గోచరముగ సంగ్రహించుకొని వచ్చి వెసన్. 56

ఆ. మాలవాని చెఱువు మఱువునఁ బందిల్లు
సాలలును ఘటించి సంభ్రమమున
యాజకులను బెద్ద లైన విప్రులఁ గూర్చి
దీక్షఁ బూని నిజసతియును దాను. 57

ఆ. కడఁక దక్షిణాగ్ని గార్హపత్యాహవ
నీయవహ్ను లందు నిలిపి నుంచి
మేఁకపోతుగముల మెదలకుండ వధించి
వెరవు మీఱ నందు వేల్చుచుండి. 58

ఆ. మఖముఁ జూడవచ్చు మనుజుల కిష్టిష్టి
గాఁగ నన్న మిడుఁడు గదిమి యనుచుఁ
గొడుకుతోడఁ దనదు కూఁతుమగనితోడఁ
జెప్ప, వారు లోభచిత్తు లగుచు. 59

క. కొందఱ కొకింత కూడిడి
కొందఱకుం గూర లొసఁగి కొందఱ కిడకే
దండన సేయుచు గెంటుచుఁ
గొందఱఁ దిట్టుచును వెళ్లఁగొట్టుచుఁ గడఁకన్. 60

సీ. ఘృతమిశ్రమం బ్లాపిన గుడదధిహైయంగవీనముల్ లోనింట్లలోన దాఁచి,
కరణంబు లంపిన కందమెండలములు పదిలంబుగాఁ నేలఁ బాఁతిపెట్టి,

బ్రాహ్మణు లిచ్చిన బహువిధఫలములు లోలోనఁ దమదుచుట్టాల కిచ్చి,
కోమట్లు దెచ్చిన సుమతరవస్తువు లెల్ల మెల్లనఁ దార మ్రింగివైచి,
పప్పులో నుప్పు మిక్కిలి పాఱఁజల్లి,
నేతిలో నాముదపుఁబుచ్చు నింప నించి,
పులుసులో గంజి మిక్కిలి కలయఁబోసి,
భక్ష్యములలోన నిరయంపుఁబసుపు గలిపి. 61

తే. మంచి బూరెలు పోణకల మాటు నెట్టి
పిండి బూరె లొక్కొక ముక్క పెద్దవారి
విస్తరులలోనఁ బొఱలంగ విసరవైచి
కసరికొట్టిన విప్రు లాఁకటను లేచి. 62

క. శపియించుచు నిందలచేఁ
దపియించుచు నేఁటి కేమి తాలుఁ డటంచున్
జపలస్వాంతుం డీతఁడు
కపటపుయజ్ఞంబు సేయఁగఁదగె నటంచున్. 63

క. చప్పట్లు చఱచుకొంచును,
ముప్పున నితఁ డేల క్రతువు మొనసి యొనర్చెన్
మొప్పెతనంబున? నర్థము
గుప్పున నిక్కపటవృత్తిఁ గూర్చె నటంచున్. 64

తే. జవ్వనంబునఁ గొంకిరిసాని యధర
మధువు గ్రోలిన రోఁత నో మదిఁ దలంచి
వృద్ధదశ సోమపాన మివ్విధి నొనర్చెఁ
గాని స్వర్గాపవర్గేచ్ఛఁ గాదు సుండు. 65

తే. అనుచు జను లెల్ల నిబ్బంగి నాడుచుండ;
నంత సంకరశర్మ యాగాయతనముఁ

గోర్కుమైఁ జూడఁ జీమలకొంప సింగ
నరవరగ్రామణి మానసంబునం దలంచి. 66

క. భోగము మిడిమేళంబులు
భాగవతులు వేఁటకాండ్రు భటకదంబుల్
మూఁగి తనవెంటఁ గొలువఁగ
వేగంబునఁ దరలి యాటఁ బ్రవేశం బయ్యెన్. 67

వ. ఇట్లు ప్రవేశించి యవ్విటప్రపుంగవు డట్లుండి యెదురుగఁ దాఁసంగి వాలా సమీపంబునం బటుకుటీరాభ్యంతరంబున నిలిచి తదీయ క్షుద్రమంత్రతంత్ర ప్రయోగప్రధానవిధానంబు లాలోకించి హాళిం గనుచుండె; నయ్యవస రంబున. 68

సీ. పెంటలోపలిపుచ్చవిత్తులగతిఁ గప్పు గల గొగ్గిపండ్లసింగారి మాడ్కి,
విప్పు గల్గిన పేఁడసుప్పలోఁ బురువులచొప్పునఁ గొప్పున సుమములు లమర,
కప్పచిప్పలఁ బోల్కుకొండ బూడిదరీతిఁ జీపికన్నులఁ బుసు లేపు మీఱ,
నగలపేరంటి సున్నపుబొట్టుతో వ్రాష్టిపిడుతలచందాన దీను లొప్ప,
గడ్డిబొద్దువలెను మేను గానిపింప,
బారకట్టల తెఱఁగున బాహు లలర,
జనకయాగంబుఁ జూడవచ్చెను లలాట
సాంద్రతరరోమరేఖ యా చంద్రరేఖ. 69

క. ఇటువలె నచటికి వచ్చెడు
విటకంటకిఁ జూచి చిత్తవిభ్రమ మొదవన్
దటుకున సింగనృపతి హృ
త్పుటమున సోలుచును దానిఁ బొగడఁదొడంగెన్. 70

క. జడకుచ్చును మెడపొచ్చును
నడనచ్చును గచ్చులేని నలు పగు మేనున్

విమలము లగు తోఁటలు చెలఁగున్
గను నలమగు నవముఁ గలుగు కలి కన భువిరో! 71

క. నిన్నుఁ బోగపిడుత గదరా
మున్నుఁ; మొగం చిన్నఁ గోఁతిముఖమున గన యరా;
పాంక్తిఁ బోగద భువిరో!
యుక్తిఁ గృపం బిడుకదిష్ట తోఁగ కనంబుల్! 72

తే. మోవి సీయూరక మూరుదు గేవలముగ;
గవ్వపళ్ళలు పం క్తహా! కలికిమేని
ద్రావిమ కోరింవకంపులఁ గనుముఁజాలు;
చెన్ను లలరారు లోహంపుసన్ను తొగ! 73

ఆ. చూపు కాకిచూపు నేపారు కన్నులు
పిల్లికనులఁ గదుము నుల్లసిల్లు;
స్వరము గాడ్దెస్వనము బరిహసింపఁగఁజాలు;
మగువ మొగముపంబు నంగలంబు. 74

క. ఈ సీటు దాని నెచ్చటఁ
గానము గద మున్ను; నేఁడు గట్టిగ దీనిన్
బోనీక మాతి గలంపక
యే నెక్కి బ్రతుకఁ దాఁగునాఁడ నిఁక నిచ్చోటన్! 75

క. భుసుకకప చటకగర్దభ
వృషభాదికలక్షణముల నెసఁగెడి దీనిన్
ఘసక సూటు వెంబడింపక
విషమతరుని చేతి బాధ పిడును నాకున్? 76

సీ. బాలరండలఁ బదివేల నాకర్షించి కోర్కెలెల్లను దీర్చుకొన్నవాఁడ;
మగనాండ్రఁ బెక్కండ్ర మచ్చిక గావించి కొంచ కాత్మప్రీతి గాంచినాఁడ;

దాసికాజనులకుఁ గానుపింపం బీక లోఁగొని కుతుకాబ్ధిఁ దోఁగినాఁడ;
నానిబోగమువాండ్రఁ జనవుబలిమిచేసి పలుమాఱభీష్టంబు వడసినాఁడ;
కాని యీ సౌఖ్యగము లేదు; కలికిమీఁది
ప్రేమ మును పెఱచోట లభింపలేదు;
మారుని మాయావికారమో, మగువ మచ్చు
మందు చల్లెనో,: నా మది మంపగించె. 77

క. ఈ చూ పీ యింతిని గని
కాముని గర్వం బడంగ గాఢతఁ దతను
స్తోమంబునఁ బటుపరో
ద్దామత మెయిఁ జెలిమి చేసెదను నిక్కముగన్. 78

శా. పుణ్యం బేదిన నేనని, జనులు గుంపు ల్గూడి కాదంచుఁ గా
ర్పణ్యప్రక్రియఁ దెల్పినం దెలుపనీ, రాజు ల్మహోదుర్గుణా
గణ్యం బంచును బల్కినం బలుకనీ, కౌతూహలం బొప్ప నీ
పణ్యస్త్రీమధురాధరోదితసుధాపానంబు గావించెదన్. 79

ఉ. చెక్కిలి నొక్కుల న్నిమిరి చిక్కని చక్కని శుష్కవక్షమున్
మక్కువ మీఱఁ గాంచి పలుమాఱు ఖరింబటు తన్నినన్ సరే
కుక్కయుఁబోలె వెంటఁబడి కోడిగ మాడక, భావజార్తిచే
నిక్కడ నిల్వఁగాఁ దరమె యించుకయున్? బెఱమాట లేటికిన్? 80

క. అని యనివారితమోహము
మనమునఁ బెనఁగొనఁగ నతఁడు మఱిమఱి చూడన్,
వనితయు నాతనిఁ దప్పక
కనుఁగొని యనురాగ మొదవఁ గడఁక నుతించెన్. 81

సీ. పరువంపుఁబాయంపుఁదురకబిడ్డనిరీతి మట్టుమీఱఁగఁ బాగఁ జుట్టినాఁడు;
కులుకుజవ్వనపుబల్గుజరాతిపాపని విలుగాఁ బ్రోగులు వెట్టినాఁడు;

ఆఁడుభాగవతునిజాడ గడ్డము మూతి నున్నగా గొఱిగించుకొన్నవాఁడు;
హుడుబుక్కకొమరునియోజ నిజారును బుడమి జీరెడి నగ ల్దొడిగినాఁడు;
మడుఁగులోఁ బడ్డ మహిషంబుమాడ్కి మేన
నంటముగ మంచిగంధ మలందినాఁడు;
భళిర! యీ సింగనృపతితోఁ జెలిమి గలుగు
బాలికామణిదే కదా భాగ్య మరయ. 82

క. ఖరఘృష్టిసదృశతేజుఁడు,
సరమాత్మజతుల్యరూపశాలి, బహుశివా
కరసదనుఁడు, హరిసన్నిభ
గురుతరగుణుఁ, డిట్టి రాచకొమరుఁడు గలఁడే? 83

క. ఆ నాలుఁగన్ను లందము,
పీవరభుజదండములును, బృథుగండములన్,
కేవలశోభాతనుఁ, డీ
భూవరుఁ డర్మిలిని నాకు బొజఁ గగునొక్కో? 84

సీ. బూరుగుపెనుమ్రానుపాడువు, గానుఁగఱోటివలము దేహము, దాకవంటినోరు,
పెనురసపుంబొల్లి పెదవులు, వలమైన బుఱ్ఱముక్కును, గ్రొత్తబోడీగడ్డ,
మల జ్యేష్ఠ కిరవగు వెళుపుమొగంబును, బొడకంత తలకాయ, కుడితిగూనఁ
బోలెడుబొజ్జయుఁ, బొలసుగన్నులు, లావునడుము, రాపాడెడునడుగు లౌర!
పెద్ద యేనుఁగుకాలును గద్దు; గాన
నిట్టి సౌందర్యనిధి భువిఁ బుట్టఁజేసి
నట్టి తామరపట్టి నేర్పరయఁ దరమె
చాలఁ జదివిన సంకరశర్మ కైన? 85

క. నాపూర్వపుణ్యఫలమున
నీపురుషునితోడ నేస్త మెనసినఁ గూర్మిన్

రే పిచ్చైన మా పిచ్చైనఁ
గాపట్యము లేని నిందు కౌఁగిలితనికిన్. 86

తే. విడెముతో మందు వెట్టిన విటువ కితఁడు
బంటుతెఱఁగున నా వెనువెంటఁ దిరుగు;
అట్లు సేయంగ నిఁక నెన్నఁ జెబ్బునొక్కొ
మెల్లమెల్లనె కల ధనం బెల్ల లాగ? 87

క. కొంప జవాచ్యవిధంబున
మం దిడుదురు మరులుకొల్ప మా వారసతుల్;
మంపతఁ జెందును విటుఁ; డటు
నింద గదా యిడిన సింగనృపవర్యునకున్. 88

క. ఏలాగు మాటలాడుదు?
నేలాగున మరులుకొలిపి యెలయింతును? నే
నేలాగు లోలుఁ జేయుదు?
నేలాగునఁ గలుగు విత్త మెల్ల హరింపన్? 89

క. అని జాలిమాలి నొందుచుఁ
జన వొప్పఁగఁ బైఁట జార్చి చక్కఁగ నొత్తున్;
మొనవాఁడిచూపుఁ జూచును;
బెనుకొప్పటు జాఱఁజేసి బిఱబిఱ ముడుచున్. 90

తే. ఆవ త్రావిన పసర మట్లది మెలంగఁ
జూచి సింహేంద్రభూపతి సొమ్మసిల్లి
మెల్లమెల్లన తెలివొంది కల్లు ద్రావి
పరవశత నొందు చండాలు పగిదిఁ దోఁచి. 91

సీ. వలఁ బడ్డ మీను కైవడి, నిప్పు ద్రొక్కిన కోఁతి భాతిని, వెఱ్ఱిగొన్న కుక్క
పద్ధతిఁ, గుడితిలోఁ బడిన మూషిక మట్లు, శ్లేష్మంబులో నీఁగ లీల, సన్ని

పాతి చందంబున, వాతంపుగొడ్డు విధంబున, లాహిరీదళము మిగులఁ
దినిన పాశ్చాత్యుని తీరున, నురివడ్డ పక్షి కైవడిఁ, బెనుపాము పగిది,
భూత మూనిన మనుజుని పోల్కిఁ, బెట్టు
మందు మెసవిన మానవు మాడ్కి, దేహ
మెఱుఁగ కెంతయుఁ గళవళం బెసఁగ దాని
పై వలపు నిల్పి కన్ను మోడ్పక యతండు. 92

క. తలనొప్పియుఁ దాపజ్వర
మలసటయును మిగులఁ బొడమ, నసురుసు రనుచున్
నిలువంగ బలము చాలక
తలిమముపై వ్రాలి దానిఁ దలఁచుచునుండెన్. 93

క. అని నంబి నారసింహుం
డను వొప్పఁగ నిట్లు చెప్ప, నా తంబళి వి
రన యావలి కథ లెస్సగ
వినయంబునఁ జెప్పు మనుచు వెస వేఁడుటయున్. 94

ఉ. నీచచరిత్ర! వారరమణీబహుసక్తగాత్ర! నిత్యదు
ర్యాచకమిత్ర! సజ్జనపదార్థపరిగ్రహణైకసూత్ర! ను
ష్కాచపిశంగనేత్ర! నృపకర్మమహాలతికాలవిత్ర! శ్రీ
బాచినృపాలమౌళికులవార్ధికనద్బడబాగ్నిహోత్రమా! 95

భు. దురాలాపదుర్ఘోషదుర్మార్గవర్తీ!
ధరామండలఖ్యాతధౌర్త్యాపకీర్తీ!
పరస్త్రీజనాసక్తభావప్రపూర్తీ!
స్థిరాయుస్స్థిరాజాతదీర్ఘోగ్రమూర్తీ! 96

గ. ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధసరసకవితావి
చిత్రసలలితాపస్తంబసూత్రకౌండిన్యసగోత్రకూచిమంచికులపవిత్ర గంగనా

మాతృపుత్రమానితానూనాసమాన నానావిధరంగత్రిలింగదేశ భాషావిశేష
భాషితాశేషకవితావిలాస భాసురాఖ్యాస్వ్యాలక్షణ సారసంగ్రహోద్దామ
శుద్ధాంధ్రరామాయణప్రముఖ బహుళప్రబంధనిబంధనబంధురవిధాన సరణిన
శబ్దశాసనబిరుదాభిరామతిమ్మః విసార్వభౌమసహోదరగురుయశోమేదురవివిధ
విద్వజ్జనవిధేయ జగన్నాథనామధేయప్రణీతంబైన చంద్రరేఖావిలాపం
బను హాస్యరసప్రబంధరాజంబునం బ్రథమాశ్వాసము.

శ్రీరస్తు

చంద్రరేఖావిలాపము

ద్వితీయాశ్వాసము

క. శ్రీసహితగేహా! పంద్రీ
సారపథూసాహచర్యవర్ధితబహుదో
గాసూష్మదేహా! కులసర
సీసహావనపూర్ణచంద్ర! సింగనరేంద్రా! 1

వ. ఆకర్ణింపుము తావకీనకథావిధానంబు; యథార్థంబుగాఁ దొల్లి శ్రీశివబ్రాహ్మణపట్నాగ్రగణ్యుండైన వీరభద్రభట్టారకేంద్రునకు శ్రీమద్వైఖానసవంశోత్తంసం బగు నరసింహాచార్యవర్యుం డవ్వారి కథ యిట్లని చెప్పం దొడంగె. 2

క. అక్కామాతేష్టుల యెడ గం
డక్కాంబో వీఁడు నాగుచేత నటించున్
విక్కాదుఁ బల్లికడపఁ జని
మక్కువ నక్కథ యెఱుంగ మాలుపుసఁ దెలుపన్. 3

క. మాతంద్రి క్రతువు కనుఁగొన
నాతతగతి సింగనృపతి యరుదెంచె నినున్
రాతిరి గని మోహించుట
కోఁతికిఁ గొబ్బెర లభించు కొలఁదియు కాదే? 4

క. ఏమేమి! సింగభూపతి
నీమీఁదం గన్నువైచి నిస్తులజవన
త్కామశరజాలనిర్దళి
తామేయస్వాంతుఁ డయ్యెనా? మేలు భళీ! 5

క. కూఁతుర! యాతురపడి నీ
నాతనిఁ జేరంగఁబోకు, మటు తాళుము; వాఁ
డేతెంచు సంచులను ధన
మాతతగతి నించుకొంచు వ్యామోహమునన్. 6

క. వల పెంత నీకుఁ గలిగినఁ
గులధర్మము తప్పరాదు; కుమ్మరపురువుం
బలెఁ దిరిగి పొట్టపోసుక
వలెఁ జుమ్మా ముద్దుగుమ్మ! వగ నా యమ్మా! 7

వ. అని యనేకప్రకారంబుల లాలించి మేలెంచి తన కాలంబునాఁటి నాట
కంబులు బూటకంబులు బోటివనంబులు నీటులు కూటంబులమాటలు
చాటుమాటు లేక తేటతెల్లంబుగా నబ్బోటితోఁ జాటందొడంగె. 8

క. శంకరశర్మం బోలు ని
రంకుశులను మరులుకొల్పి యర్థము చాలన్
లంకించి నాకు నమ్మిన
కింకరులుగఁ జేసికొంటిఁ గిమ్మనకుండన్. 9

క. మున్నెంతవాఁడు వేఁడినఁ
గన్నెరికం బీక మీఁదుగట్టితి నీకై
మన్ననఁ గైకొమ్మని విటు
లన్నిత్యము మాయచేసి లంకింతు వరాల్. 10

ఆ. ఒకఁడు గానకుండ నొక్కని రావించి
యొకనిచెంత కేఁగుచుండి నడిమి
దారి నొకనిఁ గూడి తబ్బిబ్బు గావించి
ధనము కొల్లగొందుఁ దవిలి ముందు. 11

క. సందుల మంత్రంబులచే
విందులచేఁ బూఁతచేత కీలెంబులచే
తంపసపదముల నాటల
మందులఁ గావించి విటుల మానక దోఁతున్. 12

ఉ. అందలముల్ శతాంగములు నశ్వచయంబులు పాలకీలునున్
మందగశైలరాజనిభమత్తగజంబులు వెంట నంటి రా
ముందఱఁ బొంగుగా ధనముమూటలు వేఁటలు కాన్క లంపి నా
మందిరసీమఁ గాతు రసమాననృపాగ్రము లెల్ల ప్రొద్దులన్. 13

క. నీ కేమి చెప్పవలయును?
లోకపు లెఱుంగుదురు, నాఁటిలో మదనుఁ డహా!
నా కనుసన్నల మెలఁగును;
కాపుండిన, నింత సొమ్ము గడియింతు నటే? 14

క. గుప్పున జను లాడుకొనన్
మెప్పొందితి సాటి సాని మేళంబులలో;
చెప్పినఁ బగ్గగ నీ నాది
కెప్పుడు లోఁదునా; మఱెవ్వ రిప్పటి సాక్షుల్? 15

క. చెలువునఁ బిట్టలు చేరడు
పొలుపున నా యింటి చుట్టూ భోగాభిరతిన్
పలుగు గులాములు. తురకలు
వలగొని కానుకలు గొంచువత్తురు సుమ్మీ. 16

క. కట్టిన కోకలు గట్టక,
పెట్టిన మణిభూషణములు పెట్టక, సిరులం
దొట్టి విటకోటి కొలువఁగ,
దిట్టతనంబునను గొలువుదీర్తుఁ గడంకన్. 17

క. జూనంబులఁ బటుహీనా
నాదంబుల దండలాస్యనటనముల మాతుల్
ఖేదించి విటజనంబుల
చే వంతుగ గొందు ధనము; చెప్పఁగ నేలా? 18

సీ. వలిపచెంగావిపావడ కటిస్థలిఁ దాల్చి, జిలుఁగైన సరిగంచుచీర గట్టి,
వలఁపవత్తుసుమీఁద మలయజాతేపు పూసి, కట్టువాపనికంచుకంబు దొడిగి,
నీలుగా సిగ వేసి, పూల దండలు చుట్టి, ముత్యాల తాటంకములు ఘటించి,
కడియాలు కుంచేళ్లు గంటలొడ్డాణంబు బవిరలు బావిలీల్ బన్నసరులు
నుంగరంబులు కెంపుల ముంగరయును
మొదలుగల సొమ్ములను దాల్చి, మురిపె మసరిఁ
దిరుగుచును విటకోటుల ధృతి గలంచి,
హొన్నులు గడింతు మరునాన చిన్నదాన! 19

క. నా వగ నా యొసపరినడ
నా వాలుంజూపుకొప్పు నా మాటలతీ
రావంతయు నీ వెఱుఁగ; వ
హా! వన్నెలకానిసూఁతుం! యిది మేరా? 20

క. పండ్లకుఁ బటుత్వ మెడలెను,
గండ్లకుఁ జత్వాం మొనవెఁ, గాయము ముదిసెన్,
రొండ్లును నరములు బిగివడె,
నిండ్లు తిరుగు నేర్పు చెప్పె, ధృతి ముఱి పూసెన్. 21

క. వృద్ధత్వ మిట్టిధంబున
సిద్ధించినఁ గాని, యిపుడుఁ జిల్లర బోజుఁగుల్
బద్ధానురాగులుగ నని
రుద్ధజనకు కథలు చెప్పి రోకవెల గొననే? 22

తే. కాన నీవును నావలెఁ గాముకులను
వంచనము చేసి విత్త మార్జించవలదు;
కాని, యూరట్రిప్తి మోహకాంతిఁ గ్రాలఁ
జనుచు నాఁ డెంత సౌందర్యశాలి వైతి? 23

మ. అనపత్యత్వమునం దొలంగ నాఁడు, తదీయాంగమునం జెంతయున్,
వినవల్లం దల పెట్టనేల? బహుభోగస్ఫారజాగ్రత్ప్రమే
హాసుఖ వ్యాధులు మానకుండును సదా; హా! వాని స్నేహంబునన్
నను నీ దేహము సర్వమున్ జెడు భయావిర్భూతభావంబునన్. 24

క. అని చెప్పుచు నీవు చెడుటయు
కద; యిప్పుడు నిన్నుఁ దేఁటి కనుఁగొనకయె న
వ్వేదు, లోక కాంత నోసంగను;
అదె నీ బ్రదు కేమి యగునో తలఁచను నాకున్. 25

ఆ. అనుచు బోధసేయుచున్నట్టి మాయమ్మతల్లి
చేసబల్లి పగలు వేసబల్లి
సుళిపి తేగులుబోల్లి నుల్లసిల్లెడు తల్లిఁ
జూచి యా బాలాంగుజోటి పలికె. 26

క. అమ్మా! నా మానస మిప్పు
డమ్మాంరి తోలివికాఁడె నంటి వదలు; మీం
కమ్మాటిన్ఁ జెప్ప నేటికిఁ?
బొమ్మా నను చేరి కీడుపోమ్మా! యనగన్. 27

క. ధన మేమి ప్రాంతి? నా కది
ఘనమే? ఘనమేనఁ ప్రకటకము! వాఁడే
పెనుమేటి పనిమిటి గదా;
విను మే నిక్కంబు విన్నవించెదఁ దల్లీ! 28

ఆ. పెల్లు కల్ల లల్లి బొల్లిమాటలఁ జల్లి
మెల్లమెల్ల నిల్లు గుల్లసేయు
తల్లి గలుగు లంజె నల్లోలసాతిఁ జేయు
పల్లవులకు సౌఖ్య మిల్ల జగతి. 29

క. ర మ్మంచును నమ్మించును;
బొ మ్మంచుం గొక లాకుపోఁకల్ దూకల్
క్రొమ్మించు సొమ్ము లెమ్మం
దె మ్మంచును లాగు లంజె తెగి విటులమోఁ గోన్. 30

సీ. లఘువర్ణగురువర్ణలక్షణం బరయక, సమసమాసార్థముల్ సంగ్రహించి,
వృత్తభంగమునకు వెఱ పింతయును లేక, గణవిరుద్ధములనాశ్రయించి గనక,
యపశబ్దములకు రోయక, సంధివిగ్రహప్రాపువినాశనముల నెన్ని,
భావం బెఱుంగక, పండితోత్తములతోఁ గలహానఁ బెట్టక, సుమతి పలుకు మాని,
యతులఁ బోనాడి, మూర్ఖసంగతి వహించి
తిరుగు వెలబోటి జీవనస్థితి గణింపఁ
గుకవికృతకావ్యరూపానుగుణత పూని,
యరసి చూచిన నిస్సార మగును బిసప. 31

క. లంజెయును బీఱకాయయు
ముంజెయు బాల్యమునఁ జాల మోహముగొలుపున్;
రంజన చెడి ముదిసినవెను
కం జూడరు, ముట్టఁబోయ రప నరు లెంగున్. 32

చ. పలువలు చెంతఁ జేరి యొక పాతికనేబులు చేతి కిచ్చినన్,
జెలువకు భూషణం బయిన సిగ్గటు పాయఁగఁద్రోచి, నాతి తా
పలుగుఁదనంపుఁ జేష్టలను బాధలుపెట్టిన నోర్చి, పూనికన్
గులుకుచునుండు నప్పుడుపుఁగూటివెలంది కొలంది చెప్పఁగన్? 33

సీ. పరధనాకర్షణ భ్రాంతంబు స్వాంతంబు, వ్యర్థమాయావచోవ్యసన రసన,
తనివితీరని వ్యభిచారసదనంబు వదనంబు, పలుబోజాంగులచొంగబావి మోవి,
పల్లవఘనుల సర్వస్వహారంబులు హారములు, కుటిలానువితతులకోపు చూపు,
కృత్రిమగుణాగారగేహంబు దేహంబు, చపలమోహంబులసజ్జ బొజ్జ,
సంపాదనాయుక్తస్వార్థప్రపంచరేఖ
యోషితాస్త్రమైన సర్వాంగకములు
రోఁతపుట్టించు భోగపూరుషులకైనఁ,
గనఁగొనఁగ వేశ్య హేయభాజనము గాదె? 34

తే. ఇట్టి వేశ్యాకులంబున దిట్టవైన
నిను జనియించి యున్నాళ్లనేకవిటులఁ
బలుతెఱంగుల బాధించి బహుధనంబు
గూర్చి; తిరుగ నిప్పుడుపుఁగూఁడు గుడుపనొల్ల. 35

కం. పట్టి నని నన్ను దయఁ జే
పట్టి యతనిఁ దెచ్చి కూర్చి బహుభాగ్యంబుల్
గట్టిగఁ గొననొల్ల; నయో!
కట్టిఁడివి గదమ్మ, లేచి కడ కటు పొమ్మా. 36

కం. మాతా! జాతాతిశయుత
ఖ్యాతులపాఁతలను దీసి శోధింతు రటవే?
ఖ్యాతా! సద్గుణగణసం
ఘాతా! పూతా! విలాసకలనోపేతా! 37

మ. చతురున్ బుణ్యజనున్ సదాగుణయుతున్ సౌందర్యశోభాసము
న్నతుని౯ శ్రీమలకొండవంశభవుని౯ సింహేంద్రనామక్షమా
పతి నిట్లాగక నిందచేసితివి, నా పట్టానతే; కయ్యయో!
మతి వప్పింగవ నేఁడు నీవు జననీ! మాయామయోద్యోగినీ! 38

క. ఏలాగైనను సింగన్న
పాలునిదరిఁ జేరి, స్నేహభావ మెలర్పన్
లీలాలోలత నుండెదఁ;
జాలును నీ లంజెజాతి సంబంధ మిఁకన్. 39

క. అని తల్లిమీఁదఁ గనలుచుఁ
గనుగొనలను బాష్పవారి గడువడి జాఱన్
జని నిజశయ్యాతలమునఁ
దను వొయ్యనఁ జేర్చి యతనిఁ దలఁచుచునుండెన్. 40

క. అత్తఱిఁ జంద్రిని జిత్తజుఁ
డొత్తి మహోన్మత్తసాయకోత్కరము ప్రయో
యత్తమతి నేయఁ బెంపఱి
చిత్తంబునఁ గళవళించి చెడి మూర్ఛిల్లెన్. 41

ఆ. ఆర్చి పేర్చి మారుఁ డారీతి నేయంగఁ
గూర్చి కూర్చి జొల్లు గార్చుకొనుచు
మూర్ఛ తెలిసి తనదు ముంజేయి నోటిలోఁ
దూర్చి యతనిఁ గూర్చి దుఃఖపడియె. 42

ఉ. హా! యతిసారసుందరతరాంచితవిగ్రహా! నిన్నుఁ జూచి నే
నాయతమోహపాశవశ నైతిని; సన్నకసన్న నిన్నుఁ జే
డాయఁగవచ్చి నా తనుతటస్ఫుటఘుట్టితపంచసాయకా
మేయశిలీముఖచ్ఛటలు మీటి సుఖింపుము సింగభూవరా! 43

క. వారస్త్రీలకు మెచ్చరు
మారుండ వటంచు జనులు మరిమరి దెన్నం
గా నూఢిగ వినియుందు; ను
దారవిరహతాప మార్పఁదగదే నీకున్? 44

క. చూచినయాస్వాదే ముద్దిసెఁ
జూచి మరులుకొంటి నారిసుందరి నగుటన్,
నీ చతురకార్యపద్ధతు
లే నొప్పుగ నడవ నేర్తు నెంతయుఁ బ్రేమన్. 45

క. వాఁడె మొగమ్ము నగమ్మును
నీ చరణము లాన; యింక నీ విట నాకున్
గోచరుఁడవు గమ్ము వెసన్
బాచిన్నృపకుమార! వారనారీమారా! 46

క. వలరాజుచేతి యాతన
బలువయ్యెను, దాళఁజాలఁ; బ్రత్యక్షుఁడ వై
చెలిమిని సుఖింపు మింకన్
గులుకుచు సింహేంద్రభూప! కోమలరూపా! 47

క. చల మేటికి? రమ్మిఁకఁ, గో
మలరూప! పికాంగనేత్ర! మన్మథబాధల్
తల మిగిలి తాడిపోడ నై
బలిసెను, దమి మీఱి నాదు పజ్జకు వేగన్. 48

క. సొమ్ములు కోకలు రూకలు
దమ్మని నినుఁ జిక్కఁజేయు; దీకొని ఖరమా
ర్గమ్మునఁ దమ్మము సైఁచెద
నమ్ముము; పెక్కేల? వారనారీలోలా! 49

వ. అని మహోన్మాదావస్థచే దేహస్వాస్థ్యంబు లేక చీకాకుపడుచు ననేక
ప్రకారంబుల విలపించి యిట్లు ప్రలాపింపఁదొడంగె. 50

ఉ. క్రమ్మినకెన్నెఁ గప్పుకొను కంబళికొంగు తొలంగఁజేసి, మూ
ర్ఖమ్ముల నీ కరమ్ములను గట్టిగఁ బట్టి పెనంగకుండ, హా

స్తమ్ము నిగిడ్చి నిన్ను రభసమ్మున గిల్లుచు జొల్లు కార్చుచున్
తిమ్మిరి దీఱ నాఁడెపుడు దీకొని నొక్కెనొ? యోష్ఠబింబమా! 51

ఉ. ఎంతటిచేతులన్ నలఁగి యున్నొయి హాయి గనంగలేవు; బల్
కెంపలిరాకుడాల్గొనియులు గిల్కొనున శ్లాఘరంబు నెంపటో
కందఁగఁజేయ, నీవును వికారము నొందఁగలేదు; చిత్ర మీ
మందుని సింగనిం దలఁచి మాటికిఁ గుందెద వేల? చెందమా! 52

క. ఆకా? పోఁకా? ధూకా?
కోకా? మేఁకా? మఱేమి గొని వచ్చెదునో?
నీ కాతనిపైఁ దమిగొని
కాఁకల నిటు పొగుల నేల? కట్టిఁడి మనసా! 53

సీ. తురకబోజుంగులు, నెఱుకుబోజుంగులు, గుల్లాపుబోజుఁగులు, గొల్లబోజుఁగు,
లలకమ్మబోజుఁగులు, బలిజెబోజుంగులు, చాఁకిబోజుంగులు, సాలెబోజుఁగు,
లబిసీబోజుంగులు, పబువుబోజుంగులు, బోఁపనబోజుఁగులు, బంటుబోజుఁగు,
లింగిలీజుబోజుంగు, లీడిగబోజుఁగులు, పింజారిబోజుఁగులు, బెస్తబోజుఁగు,
లెంద ఱెంత కలంచిన, నించుకైన
జడియకుండెడిదాన; వాశ్చర్య మిపుడు
చూడ, సింగనిఁ బోలు చచ్చుబోజుఁ గేల?
కాంక్ష గైకొను మో దోసకారి మనస! 54

ఆ. త్రుళ్ళిపడియె దేల? తొట్టివక్త్రమునుండి
ప్రల్లదంబుచేతఁ బైటఁబడుచు
నల్లిబిల్లిగొనఁగ నుల్లసిల్లుమను నీ
టుల్లిపాయపోల్కి జొల్లునాల్క! 55

వ. అని మఱియు మనోజాతనిశాతచూతసాయకవ్రాతఘాతయాతనాఘూర్ణితచే
తోరవింద యై, కంది కుందుచుఁ, గొందలం బందుచు, వైవర్ణ్యంబు నొం

డుచుఁ, బాష్పపయిం బడుచు, లేచుచు, వంగుండుచుఁ, దొంగుండుచు, వ్రాలుచు, సోలుచు, సొక్కుచు, వెక్కి వెక్కి యేడ్చుచు, వెడవెడం గన్నులు తేలవేయుచు, విహ్వలించుచు, విసువుచు, విన్నంబోవుచు, వీణం బాణుల ముట్టక, బట్ట కట్టక, భోసంబు మెసవక, సురాపానంబు సేయక, ప్రాఁతబోజుంగులం బలుకరింపక, సుడివడుచు, స్రుక్కుచు, నసురుసు రనుచు, నడునెత్తి మొత్తుకొనుచు, నాయాసంబు పొందుచు, నారాటం బునం గుందుచుఁ, జింతించుచుఁ, జేతులు పిసికికొనుచుఁ, జిన్నఁబోవుచు, సీత్కారంబు సేయుచుఁ, జిడిముడిపడుచుఁ, జీకాకు నొందుచుఁ, జెమ్మ టలం దోఁగుచుఁ, బలవరించుచుఁ, బండ్లు కొఱుకుచు, బైలు కౌఁగిలించు చుఁ, బరవశం బగుచు, బెంగగొనుచు, బిసరుహాంబకుం దిట్టుచు, బిరబిర శరీరం బెఱుంగక శిరోజంబులం బెఱికి పాఱనైచుచు, నలుదిక్కులు కలయం జూచుచు, నవ్వుచు, 'హా! సింహేంద్రపుంగవా! వచ్చితే?' యని లేచి 'నా సెఱఁగుపయిం గూర్చుండుము' మనుచుఁ, బరిపరివిధంబుల మతిదప్పి, వెఱ్ఱిగొనిన వేఁపి తెఱంగున, నుగ్గంబులో నాడెడి నాడె కైవడి, మధుపానంబు చేసిన వానరంబు పోలిక, మావి కఱచు నక్క తెక్కునఁ, బిడుగు మొత్తిన యసుని వందంబున, మూఁగ లాగున, ముల్లైపోయి పొరలు ముండప విధంబున, ముసుక్కుచు, మూల్గుచు, గ్రుక్కిళ్లు మ్రింగుకొనుచు, మొగంబు దిగనైచుచు, మూర్ఛిల్లుచుఁ, దెలియుచు, మోహదాహాతితాపం బునం దల్లడిల్లుచుండె నయ్యవసరంబున. 56

క. కొంకరిసాని కి వంతయనుఁ
గింకరు లెఱిఁగింప, దుఃఖకీలితమతి యై
కొంకుచుఁ గూఁతురి యుపవా
ర్యంకము చేరంగఁబోయి హాహా! యనుచున్. 57

తే. బిడ్డరో! నీకు స్మరరోగపీడ మున్న
పెక్కుమాఱులు కలిగిన స్రుక్కు కీవె
మాన్పుకొంటివి; యిటువంటి మగఁడు వాఁడు
కలుగనయ్యెను; వట్టి దుష్కర్మ మొసఁగె. 58

క. ఆరయ సింగనృపాలుని
పేరును బెం పేమి? యతని పెద్దలు మున్నే
తీరున నుండిరి? యీసిరి
వీరాగ్రణి వీరభద్రవిభుఁ డొసఁగెఁ గదా! 59

తే. ఇంతె కాని, జమీందారుఁడే యతండు?
పరమమూర్ఖుండు, బహులోభి, పాపచిత్తుఁ,
డాత్మదాసీరతుఁడు, వాని కాసపెంప
నిహపరసుఖంబు లేదు; నీ కేటి వలపు? 60

ఆ. ఎదురు పెట్టి వేడ్కఁ జదరంగ మాడెడు
పగిది నీకుఁ గల్గు పడుపుఁగూటి
సొమ్మొసంగి చేర రమ్మన్నఁ గైకొను
నట్టివాఁడు ముద్దుపట్టి! వినుము. 61

సీ. పండ్లు తోమఁడు; పదప్రక్షాళనము సేయఁ; డమావసనాఁడైన హరిదినంబు
నందైనఁ గడు నూరఁబందిమాంసము లేక కూడు భుజింపఁడు; గురుముఖంబు
గాఁడు; తమ్ములఁ జేరనీఁడు; సత్కవులకు వైశ్యుల పెండ్లిండ్లవలెను సన్న
కట్నముల్ తా దురాగ్రహమున లంకించి లంజెల కిచ్చును లజ్జ మాలి;
వినయమునఁ దండ్రి తద్దినమునను విప్రుఁ
బిలిచి యొక కాసు తవ్వెఁడు బియ్య మీఁడు;
కుత్సితుఁడు లోభి, చీమలకొండ సింగ
రాజు; వానిని దలపెట్టరాదు మనసు. 62

ఉ. పూచిన శాల్మలీద్రుమముఁ బోలిన లోహితదీర్ఘదేహమున్,
గాంచనమానపీతరుచిఁ గ్రాలెడు కొంచెపుఁ గన్నుదోయి, శ్వే
తాసితలాక్షిఁ ద్రేలెడు విశాలతరాస్యముఁ గల్గువాని సం
కోచము లేక చూచి వలఁగొంటివె? వారవధూశిరోమణీ! 63

క. సాములకు గబ్బిదెబ్బలి,
పూని కసంగొనిన వాఁడు పోసేఁడు గదే;
వాని గొమసరించు, హా! లత
మానా! నగఁ బాతిపొమ్ము కొట్రామునకున్. 64

తే. నల్లమందును గంజాయి కల్లుఁ ద్రావి
యొడ లెఱుంగక వచ్చి దుండుడుకు సేయు,
ప్రాణములతోడ విడువఁడే పాపి; వాని
కొండువలె నున్న మేనిపైఁ గుంగ లెత్త. 65

క. వాస్తుకొని మెయి నలంగఁగ
మొత్తును మత్తిల్లి, పాదములకును దండం
బొత్తిను మని వేఁడిన వినఁ
డెత్తులను బాఱుంగు; వాని కొసింతు రటే? 66

క. పాపి! విను, వట్టి యూసలు
మాఁ; పిసాల్యఁడు డబ్బు; లంజెసొమ్ము భుజించున్;
పాపాత్ముఁడు, పశుకర్ముఁడు;
మాపును రేపును భ్రమించి మాటి కడుఁ గలఁచున్. 67

క. ముచ్చుల కాలాడించుచుఁ
నవ్వులు రాలంగ వాఁడు గొనకొని చెప్పన్,
ముచ్చట తీరెడిలోపలఁ
జిచ్చిదవే చంద్రరేఖ! సాంద్రసురేఖా! 68

క. పెద్దల నెఱుఁగఁడు; మాటలఁ
బద్దులు పచరించు; గర్వి; భామామణులం
దెద్దువలె మెలఁగు; నీ కా
బుద్ది వలదు, మానుమమ్మ పుత్తడిబొమ్మా! 69

క. ఖలుఁ డైన సింగనృపుఁ డీ
యిలపై నిన్నాళ్లు బ్రతుకు నే? కమలాంబా
గళకలితకనకమయమం
గళసూత్రోత్కృష్టమహిమఁ గాక, కుమారీ! 70

తే. రొక్క మిచ్చెడు విటుఁ జూచి దక్కినట్లు
తక్కుచును బొల్లి మాటలఁ దనుపుఁ గాని
నిక్కముగ మానసం బీయ నిశ్చయించి
వారకన్యక యీరీతి వలచు నఁటవె? 71

క. ఎక్కడి సింగనృపాలుం
డెక్కడి యడియాస! వలపు లివి గూడ; వికన్
గ్రుక్కిన పేను తెఱంగునఁ
గిక్కురు మనకుండఁ జనుము గేహంబునకున్. 72

వ. అని వినయవిస్రంభగంభీరసంరంభంబులు గుంభింపం బలుక, నచ్చిలుకల కొలికి కంతకంతకు వింతవింతలుగ దురంతనితాంతవిప్రలంభవేదనాభరంబు తరంబు గాకుండఁ గరంబు దళం బగుటయుఁ, బరవశత్వంబు నొంది మాఱుమాటాడ నోడి, యోడిన కోడి చందంబునఁ దల వ్రేలవైచుకొని, కదలమెదలనేరక కన్నులు మూసికొని, యూరక శరీరంబు నీరు విడువ శయ్యానొయ్యనవ్రాలి తూలం, గనుంగొని బెంగను లోంగి దుఃఖాంభోధిమధ్యంబున మునింగి కన్నీరు లేఱు లై పాఱి వెల్లివిరియ డిల్లపడి తల్లడంబున నుల్లం బవియ మెల్లమెల్లన నప్పల్లవమనోభూతంబున కాతతగతిఁ

జల్లనిపనులు సేయుండలంచి తన దాసికాజనంబులుం దానును దాని శయ్యా
తలంబు చేసినదగి. 73

సీ. స్నానగృహములఁ గట్టియ మువ్వాపోడి చల్లి, పైఁ గొండపల్లేరు ప్రస్తరించి,
కర్కశీయుక్తపక్షంబున గగటి దూలగొండిచిగుళ్లు గిలుకొలిపి,
కన్నులలోన నర్కక్షీరములు నించి, ముకుఁ గ్రోళ్లలో నావముద్ద లుంచి,
వీనులలోపల వేఁడినూనియు పోసి, నాలుకఁ జెముడుపాల్చాలఁ బొడిచి,
మేన లోనున్న మెంతయు మెత్తి, నెత్తి
గొరిగి, నిమ్మపులుసు గంట్లఁ గ్రుమ్మి, లోని
కనుప నేపాళము లొసంగి, యిట్లు శిశిర
కృత్యములు సేయ, నప్పు డక్కులవనిత. 74

క. బడబడఁ గ్రక్కుచు గ్రుక్కుచు
బడిబడి బహుభంగి మీఱఁ జొలుచు మతి తా
నోడ రెఱుఁగక పెను మూర్ఛం
గడు సోలఁగఁ, దల్లి గాంచి కటకటపడుచున్. 75

ఉ. సంకరసోమపీఠ కట నన్వాయ ప్రైశమ తల్పనుండినన్
గింక వహించి దుఃఖపడుఁ, గేవల మాతఁడె దీనిఁ గన్నవాఁ;
డిం కట నుండనేల? యని యేడ్చుచు నాతనిఁ జేరి యంతయున్
జంకక చెప్ప, నాతఁడును సంభ్రమదుఃఖభయాగ్రచిత్తుఁడై. 76

తే. పట్టి లంజవు, కానున్న విపవాయద్ధి
శిశిరకృత్యంబు లీరీతిఁ జేతు వటఁవ?
చల్లదనమును సన్నమును బెట్టి నల్లనాండు
లోని కిప్పించి చేయింపు తాస మిప్పుడె. 77

క. ఈ చందంబునఁ జేసిన
నీ చిన్నది బ్రతుకు నిపుడు నిక్కము; దానిం

జూచెద నసఁ గ్రాసు వ్రాసితి;
నీ వోటుం బదలి రాఁగ నిది పదును గదా.

క. అది తెస్సగ నుస్నుంటిబ
మున మొనవఁగ సింగన్నపుఁడు మూసాంబున నీ
సదనమున కరుగుదెంచును;
పదఁపడి మన కిరువురకును భాగ్యము లీచ్చున్.

క. వస్తాఁడు సింగభూపతి,
తెస్తాఁడు ధనంబు, నీ కతిప్రమదముగా
నిస్తాఁడు, వివాహమేదనఁ
జస్తాఁడా? నమ్ము మదిని; సందియ మేలా?

ఆ. అనుచుఁ దెలియఁజెప్ప, సామోపహ్యాసయ గ్గొ
సరగ నరిగి యాళ్లు సలుపఁ, జంద్ర
రేఖ రేఁగుఁబువ్వు వైఖరిఁ జివ్వచే
వలపు గులకరింప నలరుచుండె

క. ఏలిక సింగన యచ్చో
సోలుచు విరహానలార్తి స్రుక్కి వగమునన్
జాలిం బొందుచు నేడ్చుచు
వాలారుచు నింక నేటి వల పనుకొంచున్.

సీ. దాని జానగు చన్నిదవుడలు ముద్దాడ నోచవని నా బొల్లి పెదవు లేల?
దాని శ్లిపదభారతాడనం బబ్బని వగకనాటోపనావశ్య మేల?
దాని కోమలసుభాధరము గ్రోలని సంసారసరుచివిహ్వలలోలరసన యేల?
దాని కాల్గోయి మర్దనము సేయని దీర్ఘదోర్వసమానహస్తంబు లేల?
దాని నిర్భరమధుమదాపీన దేహ
గాఢపరిరంభసంతోషకలన లేని

భూరివిస్తారోరుశ్రీభూజతుల్య
సృష్టి మహత్మునను ద్రోహాయస్థి యేల? 83

క. దానిని మానక్కెవఁ డొడిపెఁ
బూని కనుంగొనని రాజభోగం బేలా?
యీ జీవిత మేలా? యని
మానని చింతాభరమున మఱుఁగుచు మతియున్. 84

ఉ. పంగురికావిపావడయు, పైకపు బంగరు వ్రాఁత చీరయున్,
ముంపల కుమ్మ్రుగచ్చు, తెలిముగ్గులకంచెల, మించు చేమపూఁ
గుంపనపుంగజేలు, వగగుట్ట్కడి క్రొమ్ముడి, పట్టుబొందు, సొం
పందము దాని మేనిసోగ సద్దిగ! నా మదిఁ గొల్లలాడెడిన్. 85

వ. అని మనంతచింతాక్రాంతస్వాంతుండై. 86

సీ. గుర్తుత్రిప్పను; బండ్లుకోలుసునను; మూల్గును; సీల్గును; మిగులఁ గన్నీరునించు;
అనుగుసుదేనుఁ; జేయిపిసికకొనును; నోరు మూఁదుకొను; 'స్థలంజేమందయిచటి
కేలవచ్చెను? దాని నేల చూచి వింతఁ జెందితి?' ననుకొనుఁ; 'జెడితిఁ, బడితి;
ఎవ్వరిఁ బంపుదు? నే నీతి నది వచ్చు? నేమి సేయుదు? దైవ మిట్లు పెతల
పాలుగాఁ జేసె; నాటి స్వప్నాలకోటి
లోన నగుఁబోటు లయ్యెఁ; గా లోనరాని
వింతవాంఛాపథగమున వేఁగఁదగ నొ?'
అంచుఁ బలవించుఁ, పల వంచు, నార్తి గాంచు. 87

సీ. తమ్ములంబు తినఁడు; భోగము వారి నాడింపఁ; డన్నంబు నెడువడఁడు; సన్నపు సెజ్జ
కోకలు గట్టఁడు; కోలుము గాన్పింపఁడు; జలకమాడఁడు గంధములఁ బుకొనఁడు
వేఁపులు దానాను జేఁరుటుఁ బోవఁడు; సమపు కత్తెలఁ గూడి నవ్వుకొనఁడు;
సంకరమాభి ఖ్యాతాలసఁ జనఁడు; భాగవతుల వేషవైఖరులు గనఁడు;

కటకటా! చంద్రరేఖావికటకటాక్ష
వీక్షణాక్షీణవాతూలవిజిత దేహ
జీర్ణభూరుహముఁ డగుచు నా సింగనృపుఁడు
పరవశత లేచి, వనలతాతరులఁ జూచి.

క. కన్నువిలుకాని తూపున
నమ్మఖశాలాంగణమున నగపడి చనె; నో
యమ్మెత్తకొమ్మ! నీ వా
క్రొమ్మెత్తనిమేని సానికొమ్మం గనవే?

క. వింటివొ లేదో, యిపు డొక
తంటా గొని తెచ్చుకొంటిఁ; దలఁగని వలపుం
గొంటిని గనినది మొదలుగ;
తంటెపుమోకా! యి దేమి తబ్బిబ్బొ కా?

ఆ. కప్పు విప్పు గలుగు గొప్ప కొప్పులవారు
నప్పులంతి చొప్పు త్రిప్ప కిప్పు
డొప్పు మీఱ మీరు చెప్పరే గుప్పున
మెప్పు లిత్తు నుప్పి తుప్పలార!

క. మీ రింద ఱొకటి యై పొలు
పారం దిటమూనఁ బల్కి యతిరయమున నో
కోరిందపొంకలారా!
సారేందుముఖీలలామ జాడఁ దెలుపరే.

క. మారార్తి నెంత వేఁడిన
మా రాకడఁ దెలియఁ జెప్పి మా టాడక యో
జోరీఁగలార! మీ రా
నారీరత్నమును దెచ్చి నా కొసఁగరు గా?

క. చింతితఫలాప్తికై నినుఁ
జింతామణిగాఁ దలంచి చెచ్చెరఁ గొలుతున్
జింతాకులితస్వాంతుఁడ;
చింతా! యక్కాంత తెరువు చెప్పుము మాకున్. 94

సీ. స్రుక్కిణాంకితవక్త్ర గణికాలలాము నాలోకింపరే తుమ్మమ్రాఁకులార!
కర్కశస్తనవక్షస్సీమ నీసీమఁ బొడగానరే బట్టకదుములార!
ఇంగాలకంబళిశృంగారతరకేశపాశ నీక్షింపరే పాశలార!
క్రకచదంష్ట్రాంకురాగ్రమృదుత్వసంయుక్తదేహఁ గానరె తిప్పతీఁగలార!
శస్త్రరదనచ్ఛదోపమానోష్ఠబింబ
నీడఁ జూడరె మీరు జిల్లేడులార!
మర్దలస్పర్థిపీవరమధ్యఁ జంద్రిఁ
గాంచరే నిక్కముగ నేఁడు గాదెలార! 95

క. నా కెదలోపల విరహము
నీ కానుకఁ జేయఁ జొచ్చెఁ జెచ్చెర నిపు డో
కాకీ! ఘూకీ! కేకీ!
కేకలు దగ మాని సానికిం జెప్పరు గా? 96

క. వందీ! త్వత్స్తోత్రసత్ర
క్రాంతసత్యకళావిలాసచంద్రముఖి స
ద్వాంతగానగభూష్యా శు
స్వాంతదీపనపత్రనేత్ర నీవు చూపఁగదే. 97

క. నీ తీరు గలుగు రూపము
చేతన్ విటకోటి సన్నఁజేయుచుఁ గడఁకన్
బాతరలాడెడి పదువుం
గోతిని వీక్షించినావె? కోఁతీ! ప్రీతిన్. 98

క. కల్లు కడుం ద్రావి త్రేలుచు
హల్లీసక మాడుకొనుచు నది యిచ్చోటి సు
ద్వల్లీల రాదె? బల్లీ!
పిల్లీ! కడు ముద్దుఁజిలుకు పిల్లల తల్లీ!

ఉ. పోదుల మ్రోఁకులార! కడుఁ బూచిన సీతిదొంకలార! బల్
బాడిదచెట్టులార! ఫలభాగ్యఘనపుష్పితజంబులార! యా
వేడుకకత్తె చిత్తమున వేడుక మీఱఁగ నేపబంధుగా
నీడకు నీడ కొక్కటె రహిం బఱతేరదు గావ చింపరే.

క. ఊరుతాపకరణకారణ
వరతామరసాశుగములు వైచె మరుఁడు; వి
స్ఫురితాంగిఁ జూపు మిప్పు; డో
యురుతా! మా మాట సేయ నొప్పినఁ గొఱఁతా?

క. బెండా! మూర్కొండా! యా
దొండా! మీ యండ కిపుడు తోరము మీఱన్
దాండవ మాడుచు వచ్చెని
కొండెంబులమారి చంద్రి? కొంకక చెప్పుఁడా.

క. కృకవాకులార! మావ్య
త్ప్రకలాసములార! గవయకీశశశశునీ
వృకజాతులార! బోగపు
సకియలతలమిన్నఁ జంద్రసానిం గనరే?

క. ఏలినవాఁడను సింగఁడ,
వాలెంబును దానిఁ జూచి వలచినవాఁడన్;
స్థూలోదరాన్వితను గణి
కాలలనం జంద్రరేఖఁ గంటిరె? ఖరమా!

. అని సుతిగేను. 105

. మనసిజమాయులం దగిలి, మ్రాఁకులఁ దుప్పలఁ బక్షిజాతులన్
వనసత్త్వకోటులన్ గుఱిచి వారక యీ గతి వేఁడి, వేఁడినీ
గు నగుసుసపాశ్రి జాలుకొన రోదన మెంత యుఁ జేసికొంచుఁ, బూ
చిన విసముష్టిభూరుహము చెంగటి నీలశిలాతలంబునన్. 106

. చేరి కళేబర మునొచ్ఛఁ
జేరిచి, హా! చంద్రి! నాకుఁ జెప్పక పఱవం
గారణ మేమి? మఱి యవ్వని
కోరిక దీర్పంగఁ దలఁచుకొంటివొ చెప్పుమా. 107

. కోకలు రూకలు నాసులు
పోఁకలు మేఁకలును బట్టుబొందులు సొమ్ముల్
నాకంటె మిక్కిలీఁగల
రాకొమరుఁడు గలఁడె యీ ధరావలయమునన్? 108

. చక్కనివాఁడను, నిన్నున్
గుక్కవలెన్ వెంబడింపఁ గోరినవాఁడన్,
జొక్కింపంగలవాఁడను,
బిక్కలుపెట్టంగ నిసుఁ జెల్లునె? చంద్రి! 109

క. అమ్మా, నా యాభిమాత విపు
డిమ్మా; యిమ్మాడ్కి నేఁడ నేటికి? పసొన్నుల్
గొమ్మా సమ్మతి నిచ్చెదఁ
గొమ్మా! వలముగ్గుగుమ్మ! నలుకసలగుమ్మా! 110

ఉ. జాలము చేసి మానవఁగబాలముపాలుగఁ జేయ నర్హమే?
తాళఁగఁజాల, నీ విగహానాపహరంబు కరంబు హెచ్చె నీ

తాళఫలోపమానసముదగ్రశిరం బది యెన్ని చెన్నె, నీ
లాలలితోపగూహనకథాకలనన్ సుఖియింపఁ జేయుమా. ॥

శా. శోషించెన్ మదనోపతాపమున నత్యుద్రోన్నతిస్ఫూర్తిని
ద్దోషోద్వృత్తనుయష్టి; పుష్టిగను మందుల్ చేసినన్ గాఁ; దహహా!
రోషం బూనక నేఁ డపారకరుణాసాంద్రార్ద్రసంవీక్షణన్
యోషిద్రత్నమ! చంద్రి! నీ యధరపీయూషంబు నా కీయవే. ॥

క. పెక్కుతెఱంగుల నీకున్
మ్రొక్కెదఁ; జల మేల? నాదు మోహము తీర్చన్
జక్కరవిలుతుఁడు సాక్షిగ
మిక్కిలి కృప నన్ను నేలుమీ దాసునిఁగాన్. ॥

క. మే లెంచెద; సామ్రాజ్యం
బేలించెదఁ; దొంటిసతుల నెల్లరకంటెన్
లాలించెదఁ; బాలించెదఁ;
దేలింపుము నను సుఖాబ్ధిఁ దేఁకువ మీఱన్. ॥

క. చక్కరవిలుతుని బారిన్
జిక్కితి; నీ పాదయుగకుశేశయములకున్
మ్రొక్కితి, దక్కితి; నిఁక నీ
తక్కులు దిగఁద్రొక్కి నన్ను దయఁజూడఁగదే. ॥

తే. గంధ మత్తరు జవ్వాది కస్తురియును
దొడ్డ యొడ్డాణమును గమ్మదోయి క్రొత్త
పట్టు చీరలు కుచ్చుల బావిలీలు
దొక్క మివె గొమ్ము నీ లంజెటక్కు మాని. ॥

తే. తాళఁజాలను, నీ వింత జాల మేల
చేసెదవు? నన్ను మిక్కిలి చెలిమి మీఱ

నేలుదియో పేలునరో టాడి ఘోలలసిత
సాంద్రతరరోమరేఖ! యహో చంద్రరేఖ! 117

ఉ. తియ్యని ముద్దుమాటలును, తేనియ గోరెడు బొజ్జిమోవియున్,
నయ్యానకోంగులోఁ బూవులు బక్కయురంబును, మంగలంబుతోఁ
గయ్యమునేయు మోము, నలిగన్నులు, తోరపుఁగొను నాసఁ జూ
పియ్యదె నన్ను దాసునిఁగ నేలుము, జాలము సేయ కింతయున్. 118

మ. సమితంబై, తరుణారుణద్యుతివిహీనబ్రహ్మదారుచ్ఛదో
ద్యమమై, వృంతసమానగంధవహమై, యంతాభసీమంతమై,
సమమై, మార్గవిశిష్టమై, యలఁతిదై, జానొప్పు నీ ఫాలభా
గము నా కిట్టిలిఁ జూపవే యిపుడు నీ కాన్గోయికన్ మ్రొక్కెదన్. 119

వ. అని మఱియును. 120

ఉ. హా! యనుఁ; జంచరీకనిచయాంచితసంచితరోమధామదే
హా! యను; దానమానితమహోన్నతపుష్పనసుప్రియోకబా
హా! యనుఁ; గాకఘూకవనవాసమున్నసంయుక్తరమావితాత్తగే
హా! యనుఁ; జంద్రి! తాళ సహాహా! యనుఁ; బీతశిరోరుహా! యనున్.

ఉ. దాదుమతాగసు నన్ను నాగఁడా! యను; నేఁడఁగనేల? రక్కసిఁ
డా! యను; నన్నునన్ను బనుఁడా యను; నోఁకక పొమ్ము గాలిపి
డా! యనుఁ; జంద్రతల్లి వెడుడా? యను; నంకరదర్శ నేఁడు రాఁ
డా? యను; దాని కేడి పురుడా? యను; నేగతి? దేవుఁడా! యనున్. 122

క. అకరణి నచిరి మాగ
వ్యాసలితసాంగముఁ ద్వైవిజాస్థుల నస్రుల్
దూఁకొని దాంఁగ నిగతి
నీఁకసి విలపింపఁదొడఁగె విహ్వలుఁడగుచున్. 123

ఉ. చాపలమోవు; చంద్రినసుఁ జయ్యనఁ జక్కెరవింటివంట బల్
తూపులపాలు చేసి, కసితోఁ బలెఁ జూచి సుఖింపఁబొంద సం
తాప మొనర్చి యేఁగె; నిటు తాళు మటన్నను దాళ వేల? యు
ద్దీపకశక్తిఁ జూపు నెడఁ బ్రేల్లెదఁ జుమ్ము కడింది డెందమా! 124

ఉ. మెచ్చుగ చేఁపకంపునకు మేల్పడి ముక్కునఁ బక్కు లూడఁగా,
హెచ్చగు నల్లరంగున రహిం గను చెందిరి వంటయింటిలోఁ
జొచ్చుచు వచ్చుచున్ మిగులఁ జొక్కుచు నంట్లను దోముచుండఁగా
నిచ్చఁ జెలంగి నిన్నుఁ గన నెన్నఁడు గల్గునొకో శరీరమా! 125

ఉ. పెక్కుతెఱంగులం గరనిపీడన మే నొనరించి పట్టినన్
మ్రుక్కక మిట్టిమిట్టి తల చూపుచు గుండెలు బ్రద్దలౌ గతిన్
మొక్కలపాటు చేసెదవు; మున్ను వెలందులఁ జూడవంటి వే?
మ్రొక్కెదఁ దల్లడిల్లకుము, మూర్ఖత మాను మొకింత డెందమా! 126

ఉ. కాయలు గాచె నీదు తలకాయ, దురాశ్రయహేయవారిక
న్యాయతదుర్గమానసగృహాంతరనిత్యగతాగతక్రియన్
తా యని ద్వారబంధము తటాలునఁ దాఁకుటఁ జేసి నాఁటికిన్;
కాయమ! యింకనైన గుటిగైకొని యూరక యుండలేవు గా? 127

ఉ. గద్దఱిసాని బెబ్బులిని గాంచినయంతనె, తల్లడిల్లుచున్
నిద్దుర మేలుకాంచి కడు నిక్కుచు నీల్గెద; వింద్రియంబులన్
బెద్దవు; నీ వెఱుంగని ప్రవీణపుబుద్ధులు లేవు; గాన నీ
విద్దెలు మాను, మాను మవివేకము; డెందమ! నిన్ను వేఁడెదన్. 128

ఉ. పంకము లంటె నాకు బహుభంగుల నీ కతనన్ బవిత్రలన్
బంకజపత్త్రనేత్రలను బల్మిని బట్టుటఁ జేసి; వారికై
కొంకక మొండిగోడలను గొబ్బున దాఁటెడువేళఁ బాటునన్
బంకము నీకు నంటెఁ గద పాపపుదేహమ! యిట్లు సేతు రే? 129

ఉ. ఎందఱి వేఁడుకొంటి? మఱి యెందఱిపాదము లంటుకొంటి? ముం
దెందఱి నాశ్రయించితి? నిఁ కెందఱికిన్ బ్రణమిల్లఁ జేసెదో?
కొందలమం దెదం దలఁచి; గొబ్బున నా మన వాలకించి, యా
బందెలమారి చంద్రిపయి భ్రాంతి వహింపఁగఁ బోకు డెందమా! 130

తే. ఎందఱు వెలందులను జూపి తింతదనుక?
అందఱను గాంచియు శమింప వకట! యిపుడు
చంద్రి పాం దేమి చందమా? సైఁచుమా య
ణంగుమా డెందమా! యిఁకఁ బొంగు మాని. 131

సీ. కొంకేది బానిసగుడిసెలు దూఱుట పరికించి చూడ నీకొఱకుఁ గాదె?
బత్తిని దొమ్మరితొత్తుల నిల్పుట గొనకొనియున్న నీకొఱకుఁ గాదె?
మొండిగోడలుదూఁకి బండదెబ్బలు తింట కొంచ కెంచంగ నీకొఱకుఁ గాదె?
బాలవిధవలకు నోలి మాన్యము లిచ్చు టరసి చూడంగ నీకొఱకుఁ గాదె?
వారకన్యకలకు నే నవారితముగఁ
గోకలును రూక లిడుట నీకొఱకుఁ గాదె?
కూళతన మూను టెల్ల నీకొఱకుఁ గాదె?
హృదయమా! శాంతిము వహింపు మింకనైన. 132

ఉ. మానని కల్లుకంపు మెయి మానగు జొల్లు స్రవించి, కిన్కచే
మానసుఁ గొన్న దాని పెదమల్లు ముఖంబునఁ దాండవింపఁగా,
గానుఁగఱోటిపంటి మెయి గంపిల డగ్గఱి, వామహస్తమా!
దాని పలుంగుమోవి పెదదాఁకుల వ్రక్కలుసేయు టెన్నఁడో? 133

ఉ. అల్లన వంగినం దలకు నంటెడి వాకిలి గల్గి, ధ్వాంత మ
ట్లల్లికగొన్న బూఁజు మెయి నద్రిగుహోపమ మై చెలంగుచుం,
బెల్లుగఁ గొట్టుగంజి పడి మెట్టినఁ దీఁగలు సాఁగు చంద్రివం
టి ల్లెపు డీవు చొచ్చెదవొ హెచ్చరికన్? బహుదీర్ఘదేహమా! 134

శా. ఆ భూతాకృతి చంద్రి సాంద్రతరరోమాంచత్కపోలంబులన్
సాభోగస్ఫుటచండతాండవమహావ్యాపారలీలాకళా
లాభం బందెద మంచు నిక్కి నను నేలా సార గారింత్రు? వ్య
ర్థాభీష్టం బది, నమ్ముఁడీ కరములారా! మిమ్ముఁ బ్రార్థించెదన్. 135

క. పలుతులువల బలుతోఁపుల
కలవడిన బజాటి వెఱచునా నీ గిలిగిం
తలకుఁ? దలంకుము, దానిం
దలఁచి నిగుడఁబోకు బాహుదండమ! యింకన్. 136

చ. వినువిను, మానుమాను, మవివేకము పూనకు, చంద్రిఁ బట్టఁగాఁ
జనకుము; చెప్పినన్ వినక సాఁగుచుఁ ద్రుళ్లెద వేల? ముట్టినం
తనె యది బాళిమైఁ గొఱికినన్ సహియించెదె? మిన్నకుండుము క్ర
మ్మనక ప్రియోగ్రయూకహననాదరహస్తము! వామహస్తమా! 137

వ. ఇట్లనేకప్రకారంబుల మనోవికారంబుచేతం జేతనాచేతనజ్ఞానవిహీనుం డై
యాసింహేంద్రరాజన్యశతమన్యుం డుద్దండంబుగ దండనుండి గండుకొని
వచ్చు విషమాయుధవిధువాతపోతమధువ్రతపరభృతకీరవారంబుల గుఱించి
యిట్లు దూషింపందొడంగె. 138

క. మదనా! మదనాశుగచయ
మదనా? చెలరేఁగి యేయ నాతతశశభృ
ద్వదనారమణీయవపు
స్సదనా! యెద నాట నిపుడు శంబరమథనా! 139

తే. సకలపూరుషహృదయార్తి సంఘటించు
సాని నీ చంద్రరేఖాభిధాన మూని
కేఁచుచున్నది; దానిపైఁ గినుక మాని
తద్విరహి నన్ను నేఁచంగఁదగునె? చంద్ర! 140

క. ఫణిరోమశేఖ యగు న
గ్గణికాంగనమీఁదఁ బోవఁగా నెఱిచి, సమీ
రణునా! మము నేఁపఁగఁ గా
రణ మేమి? తలంగు సత్వరత సద్బుద్ధిన్. 141

ఉ. మి మ్మపకీర్తి ముంచఁగల మేలి నును స్వేలి గొప్పచేతనే
మమ్ము మనోభవప్రకటమార్గణమార్గముపాలు చేసి తాఁ
గి మ్మన కేఁగె; దానిదరిఁ గేరరు, చంపకగంధి యంచునో?
తుమ్మెదలార! మీ రిచటఁ ద్రుళ్లెద రక్కట! శౌర్యహీను లై. 142

క. ఆ వెలపొలంతిఁ గని నేఁ
గేవలవిరహార్తిచేతఁ గృశియించెడివో
నీవు చెవుల్ చిందఱగొనఁ
గోవెల! కూయకుము నన్నుఁ గొఱుతన్ వేయున్. 143

క. పగపురుషార్థం బంతను
హరియించుచుఁ గేరు చంద్రి యంచితబింబా
ధర మాని సుఖింపక, త
త్పరవశు నను నేఁచ నేమి ఫల మగుఁ? జిలుకా! 144

చ. అని యనివార్యమాణమదనాపదచే సకలప్రపంచమున్
దనువును జేనునున్ మఱచి, తన్మహనీయవియోగవార్ధిలో
మునుఁగుచుఁ దేలుచున్, బరమమూర్ఖతచేఁ బలవించుకొంచు, న
జ్ఞనసారపుంగవుండు కడు సత్త్వము పెంపు దొఱంగి మూర్ఛిలెన్. 145

తే. అనుచు శ్రీనంబి నారసింహార్యవర్యుఁ
డానతిచ్చిన, శివభూసురాగ్రగణ్యుఁ
డైన వీరన్న విని యద్భుతాత్ముఁ డగుచుఁ
బిపవ కథఁ జెప్పఁ బతులితప్రీతి ననుడు. 146

క. మారాకారా! కారా
గారాంతరవిహరణోగ్రకర్మా! పారా
వారావృతధరణీతల
వారవధూజాలనిత్యవర్ణితశీలా!

మా. హరిగుణగణఖేలా! యంగజవ్యాధిలోలా!
పరిచితవిటజాలా! బాలరండానుకూలా!
నిరతరచితజాలా! నీచదాసేయపాలా!
దురితచయవిశాలా! దుర్గుణౌఘాలవాలా! 148

గ. ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్షవీక్షణానుక్షణసంలబ్ధసరసకవితా విచిత్రసలలితాపస్తంబసూత్రకౌండిన్యసగోత్రకూచిమంచికులపవిత్రగంగనా మాత్యపుత్త్రమానితానూనాసమాననానావిధరంగత్త్రిలింగదేశభాషావిశేష భూషితాశేషకవితావిలాసభాసురాఖర్వసర్వలక్షణసారసంగ్రహోద్దామ శుద్ధాంధ్రరామాయణప్రముఖబహుళప్రబంధనిబంధనబంధురవిధానపీన శబ్దశాసనబిరుదాభిరామతిమ్మకవిసార్వభౌమసహోదరగురుయశోమేదురవివిధ విద్వజ్జనవిధేయజగన్నాథనామధేయప్రణీతంబైన చంద్రరేఖావిలాపం బను హాస్యరసప్రబంధరాజంబున ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు

చంద్రరేఖావిలాపము

తృతీయాశ్వాసము

క. శ్రీలలితవివిధదేశకు
శీలవగణానింద్యమాన చిరజీవిమహా
కాలబిడాలకరాళకు
శీలాపయశోవిశాల! సింగనృపాలా! 1

వ. ఆకర్ణింపుము తావకీనకథావిధానంబు; యథార్థంబుగాఁ దొల్లి శ్రీశివబ్రాహ్మణవర్ణాగ్రగణ్యుం డైన వీరభద్రభట్టారకేంద్రునకు శ్రీమద్వైఖానసవంశోత్తంసం బగు నరసింహాచార్యవర్యుం డవ్వలికథ యిట్లని చెప్పం దొడంగె. 2

క. అంతటఁ బటుఘటితగృహా
భ్యంతరమహిళాప్రగతిసుబంధురబలవ
ద్దంతయుతశయ్య నమ్మహి
కాంతుఁడు లేకున్న దాసికలు డాసి వెసన్. 3

క. కళవళ మందుచు, మన మిటఁ
గొలకొల మనుకొంచుఁ జుట్టుకొని యుండఁగఁ గో
మలగతి నేడకుఁ జనెనో?
తెలియదహా! దైవమాయ తీ రెట్లగునో? 4

సీ. పిక్క లూరువులు కాళ్లు పిల్లసేవకులచే బ్రుద్దించుకొనుచుండెఁ గొంతసేపు;
పాటకుల్వఱ తేరఁ బాడించుకొంచును గొల్వుదీరిచియుండెఁ గొంతసేపు;
హితవు మీఱఁగ భాగవతుల మేళ్వాసాల వింత గన్గొనుచుండెఁ గొంతసేపు;
మట్టెల మ్రోయంగ మధ్యమార్ణ్ణక యాడు నింతిఁ జూచుచునుండెఁ గొంతసేపు;

మంచ మెక్కి యొక్కతెతోడ మంతనమునఁ
పంతములు పల్కుచుండెను గొంతసేపు;
తములము మెసంగి పొగచుట్ట త్రాగెఁ గొంత
సే; పతం డంత నెం దేఁగెఁ? జెప్పరమ్మ. 5

క. ఏ లంజెయింటి కేఁగెనొ?
యే లీలావతిని బలిమి నెలయించెనొ? తా
నేలాగు మాయమయ్యెను?
స్త్రీలోలుఁడు ధూర్తగుణుఁడు సింగం డహహా! 6

క. సంకరమనీషియజ్ఞము
పొంకము చూడంగ లేచి పోయెనొ? లే దా
వంకఁ బు లెత్తుకపోయెనొ?
జంకయ్యెడిఁ జెప్పరమ్మ జవ్వనులారా! 7

సీ. ఇందుఁ దా వెల్వడి యెందు వేంచేసెనో మాసామిఁ జూపరే మాలలార!
సన్నకసన్న నే సఖితోడ నుండెనో మారాజుఁ జూపరే జారులార!
వేఁపులఁ బట్టుక వేఁటకుఁ బోయెనో మాఱేనిఁ జూపరే మ్రాఁకులార!
ఇంపఱ బ్రమయించి యేటికిఁ బోయెనో మాదొరఁ జూపరే మదుఁగులార!
మమ్ము నేలిన సింహేంద్రమనుజవిభుఁడు
పూలపాన్పునఁ బెనునిద్ర పోయిపోయి
లేచి యెక్కరుఁడును మా కగోచరముగ
నెచ్చట నడంగెఁ జెప్పరే పచ్చులార! 8

క. ఎల్లీ! మల్లీ! పల్లీ!
పుల్లీ! మా రాజు కూసుపోవక యటు మీ
గొల్లెనకై రాఁడు గదా?
కల్లలు వల దింకఁ జెప్పఁగదరే వేగన్. 9

తే. నీలివార్త గాదు సుండు, నేస్తులార! విక్రమా
ఖిలశూరులార! పిన్నపెద్దలార! గుప్పునన్
బూలపాన్పు డిగ్గి యేడఁ బోయినాఁడొ చూడరే
నేల కేఁడు సింగరాజు నిన్నరేయి యొక్కఁడున్. 10

మ. అని గగ్గోలుగ వారు రోదనము సేయన్, నాయకుల్ గాయకుల్
చనవర్లున్ గణికాజనంబు లనుజుల్ సామంతులున్ మంత్రులున్
విని శోకాకులచిత్తులై కదిసి, తద్వృత్తాంత మాలించి, యా
యన నన్వేషము సేయఁబోయిరి సమీపారణ్యమధ్యంబునన్. 11

క. గట్టుల దరిఁ, బుట్టల కడఁ,
జెట్టుల చెంగటను, జెలువు చెంతల, బలు పె
న్గట్టుల సందుల గొందులఁ,
బట్టుగఁ బ్రవహించు నేటి పల్లములందున్. 12

క. రోయుచు హా యని కూఁకలు
వేయుచు హా! సింగభూప! విస్మయముగ నీ
వేయెడ కేఁగితొ? వెస రా
వే యనుచును మోఁదుకొనుచు విహ్వలు లగుచున్. 13

క. మూఁగి యరయంగ, నాతని
తోఁ గూడం జనిన వేఁట తోరపుఁగుక్కల్
సైగలు సేయుచుఁ జాగఁగ
నా గతి గని చనిరి వార లందఱు వెంటన్. 14

క. చని కనిరి చంద్రరేఖా
తనుతాపవిలాసవహ్నిదగ్ధశరీరున్
ఘనచింతాభారున్ నూ
తనజనితదశావికారుఁ దన్నృపమారున్. 15

వ. ఇట్లు కనుంగొని సకలపరివారంబు లతనిం జుట్టుకొని యాక్రందనంబు
సేయుచు నాశ్చర్యధుర్యమానసంబులతో ని ట్లనిరి. 16

క. వాతము పట్టెనొ? వనిఁ బెను
భూతము గొట్టెనొ? మఱెట్టి పాడ గుట్టెనొ? హా
హా! తెలియ దేమి మాయయొ
యీతఁడు పడియున్న చంద మెంచి కనంగన్. 17

సీ. బహుళద్విజద్రవ్యభక్షణోద్భవమహాపాతకంబున నోరు పడియెనొక్కొ?
కవిమాన్యహరణదుష్కర్మప్రభూతాతికలుషంబునను జిహ్వ పలుకదొక్కొ?
పరసతీవ్రతభంగకరణప్రభవపంకగతి దుర్బలాంగంబు గదలదొక్కొ?
సుజనులఁ జెడఁజూచుచూడ్కిఁ జుట్టినకోలఁగడుఁగనుంగవ మూఁతవడియెనొక్కొ!
నిరతి నిజదాసికాజననికరములను
బలిమిమైఁ బట్టుపగలింటఁ బట్టి మాన
భంగ మొనరించినట్టి పాపమున నొక్కొ?
నేలపై సింగఁ డిట్లొంటిఁ గూలినాఁడు. 18

వ. అని మహాదుఃఖావేశంబున నందఱు ని ట్లనిరి. 19

సీ. కొలువుదీర్ప వదేమి గురుతరతరుసారభాసురలక్ష్మీవిలాసమునను?
కూర్చుండ వదియేమి ఘుమఘుమామోదగుంభితసుచందనకాష్ఠపీఠమునను?
తేఱిచూడ వదేమి దృష్టతరలావణ్యాగణ్యపణ్యస్త్రీనికాయములను?
పలుకరింప వదేమి బహువేషభాషాతిబంధురాశ్రితబాలభాగవతుల?
అకట! సింహేంద్రభూప! భోగానురక్తి
మాని, యీ ఘోరకాంతారమహిని బండఁ
గారణం బేమి? యేరిపైఁ గాఁక పూని
తెగి యిటకు వచ్చి యిట్లు నిద్రించె దిపుడు? 20

క. కేళీభవనాంతరపరి
కీలితమల్లీలతాంతకేవలశయ్యా
లోలుఁడ వై యుండక యీ
నేలపయిం బండ నేల? నేఁడు నృపాలా! 21

సీ. వీరభద్రక్షమావిభుఁడు పిల్వఁగఁబంచె బాచిరాజకుమార! లేచిరమ్ము;
క్రొత్తపారావారు కొలువంగవచ్చిరి రాచయేనుఁగుగున్న! లేచిరమ్ము;
ఎఱుకువాఁ డిదె పందినేసి మాంసముదెచ్చి కాచుకయున్నాఁడు లేచిరమ్ము;
వేఁటకుక్కలఁ గాన్కవెట్టి పంపిరి దొరల్ చూచివత్తువుగాని లేచిరమ్ము;
దాసి యొక్కతె నీ మైత్రి కాస చెంది
వాఁచియున్నది యౌదార్య లేచి రమ్ము;
బలిత మగు నీదు చిడుముపొక్కులకు మందు
రాచికొన సింగనృప! వేగ లేచి రమ్ము. 22

వ. అని మఱియును. 23

క. కదలఁడు పలుకఁడు ధాతువు
పదకరముల నుండఁజూచి బ్రదుకునొ లేదో
బెదరక యీతని స్థితి యు
న్నది యున్నటు చెప్పుమయ్య నాగనవైద్యా! 24

తే. అనిన, నాతండు దగ్గఱ కరిగి ధాతు
గతి పరీక్షించి, యితనికిఁ గామరోగ
మంకురించిన, దిఁక మీరు జంకు మాని
సరగ శిశిరోపచారముల్ సలుప, లేచు. 25

క. అని చెప్పిన, వా రందఱు
జనితామోదంబుతోడఁ జల్లనిపను లే

పున(జేయ(గ సమకట్టిరి
మనుజాధిపుచెంత(జేరి మక్కువ మీఱన్.

క. పసపును నూనెయు(గరపద
బిసరుహముల రాచి, విసము(బిండి శిరమునం
దిసుమంత గొఱిగి వడి నిడి,
వెస(జెవి వ్రేల్లుల్లి యూ(ద వేగమె తెలిసెన్.

ఆ. తెలిసి యుస్సు రనుచు నలుదిక్కులను జూచి
సైగసేయ, వారు చల్లగంజి
వంటకంబు(బిసికి వడి(బోయ, మెల్లన
గుటుకుగుటుకు రనుచు(గ్రోలి సోలి.

క. తెప్పిఱి కూర్చుండి యతం
డప్పుడు తన చంద మెల్ల నాప్తులతో(డన్
గుప్పున నేకాంతంబున(
జెప్పిన విని, లంజె యెంత చేసె నటంచున్.

క. అకటా! దానికతన(బా
యక సింగనృపాలమౌళి కంటిన రుజ, లిం
టికి నొంటికి హాని గదా?
ప్రకటంబుగ(బురుగు లురలిపడి చచ్చు(గదా?

క. పట్టు(డు కట్టు(డు కొట్టు(డు,
గట్టిగ(దల బోడిచేసి గాడిదమీ(దన్
బెట్టిపుడ పుసమి వెడలం
గొట్టు(గవలె, నంచు వారు కోపము మీఱన్.

ఆ. దాని(బట్టు(బూను తజిబీజు గను(గొని,
సాని నిట్లు సేయ(జనదు, నాకు(

గహ్వరి మీఱ మీఱ కత్తెఱం చిటు తోడి
తెచ్చి కూర్పవలయు నిచ్చలముగ. 32

క. తల గొఱిగించినఁ గొఱఁతయె?
లలాటగతరోమరేఖ లక్షణములలో
పలఁ గడు మే; లయ్యాది యా
లలనకె గా, కన్యకన్యలకుఁ గలదె యిలన్? 33

క. నమిత మయి లోమయుత మై
యమితకఠోరగుణయుక్త మై హారిదళవి
భ్రమ మై యల్పాకృతి మై
నమరెడు నుదు రిచ్చు భాగ్య మందురు శాస్త్రుల్. 34

ఆ. ఇన్ని లక్షణంబు లెన్న దాని లలాట
పాళి నుండు ననుచు హాళి నాదు
నంతరాత్మఁ దోఁచె; నయ్యాది సౌభాగ్య
వతియె సుమ్ము, పెక్కు వాక్కు లేల? 35

ఆ. దాని మేని తీరు, దాని కన్నుల చెన్ను,
దాని మోము గోము, దాని మోవి
కావి తీవి చెప్పఁగా మాకు శక్యమే?
రోమములు వడంకుఁ గామరాజ! 36

క. సిద్ధాంతివి, పండితుఁడవు,
సద్ధర్ముండవును, నాకు సఖుఁడ; వెపుడు నే
నుద్ధతి దానిం బడసెద?
శుద్ధగతిం జెప్పుమయ్య సోమయ మాకున్. 37

వ. అని పలుకునప్పుడు, పండితుండును నిష్ఠాగరిష్ఠుండును సుజ్ఞాననిపుణుండును
హితుండును బ్రాహ్మణాగ్రగణ్యుండును శాంతుండును సకలజనసమ్మతుం

డును జతురుండును వంశవతంసంబును నగు పాపన్న, యాపన్నం డై
యా పగిది వాపోవుచుఁ గన్నులు తేలవైచు చున్న సింగన్నమన్నె తేనిం
గనుంగొని, వినయవిస్రంభగాంభీర్యంబులు గుంభింప గంభీరభాషణంబుల
మెల్ల మెల్లన యి ట్లనియె. 38

క. పరనారీసోదరుఁడవు,
పరతత్త్వవిశారదుఁడవు, బహురాజసభాం
తరనుతకీర్తివి; వేశ్యా
తరుణీస్నేహంబు గోరఁదగునే నీకున్? 39

సీ. చెఱువు చేసితివిగా చెలఁగి కావలి యొద్ద సద్రాజు లెన్న సముద్రముగను;
వనము నిల్పితివిగా వర్ణింపరాకుండఁ గోర్కెమైఁ జీఁదఱకోటయొద్ద;
మాన్య మిచ్చితివిగా మహిషిమూలంబునఁ గంచి సోమయ్య కఖండభూమి;
నా కిచ్చితివిగదా నాలుగైదువరాలు పేశలగతిని వర్షాశనములు;
వివిధసంగ్రామజయరుద్రవీరభద్ర
రాజకరుణాకటాక్షనిర్వ్యాజలబ్ధ
సకలసామ్రాజ్యఖనివి; నీ వకట! యొక్క
పుష్పిబోగపులంజకై పొగులఁ దగునె? 40

క. ఇల్లును నొల్లను గుల్లగు,
బె ల్లడరెడు రాజ్యలక్ష్మి పెంపు హరించున్,
గుల్లావు సానిదానిన్
మళ్లనితమిఁ గోరి నీవు మతి స్నేహింపన్. 41

క. వద్దుసుమీ, యిది కూడని
పద్దుసుమీ, నాదు మాట పాలించితివా
ముద్దుసుమీ, యా సానిది
యెద్దుసుమీ, దానిమీఁద మోహం బేలా? 42

క. ఎగ్గెంచి, కవులచేతన్
బగ్గను సిరి వోవఁ దిట్టువడితివి; చంద్రున్
దగ్గఱఁ డీసిన, మొదలే
నెగ్గ వయో! సింగభూప! నృపసుమచాపా! 43

వ. అప్పు డప్పలుకులు విని కటకటంబడి కటంబు లదరఁ బండ్లు పెటపెటం గొఱికి చటులక్రోధకుటిలారుణాలోచనుం డై తదీయప్రధానప్రధానుం డగు కామయామాత్యుం డతని కిట్లనియె. 44

క. ప్రభుచిత్త మెవ్విధంబునఁ
బ్రభవించునొ యట్లె నీవుఁ బలుకక వడి ని
ట్లు భయము మాని పలికెదవు
సభలో వారెల్లఁ గడు నసహ్యతపడఁగన్. 45

క. ఓంభూలు చేసికొంచును
జంభంబులు గొట్టుకొంచు జడమతి నశుభా
రంభము లరయుచుఁ దిరిగెడి
దంభపువిప్రునకు నీకుఁ దగ దిది చనుమా. 46

ఆ. పప్పుదప్పళంబు లొప్పఁ దప్పొప్పాలు
మెప్పుకొంచుఁ దనక విప్పుకొంచుఁ
జదువుకొంచుఁ దిరుగు ఛాందసుల్ మీరలు
రాజకార్యములకు రాఁగఁదగునె? 47

క. వైశ్యం బేలా విధవకు?
వైశ్యునకున్ సమరవిజయవాంఛ లవేలా?
వైశ్య యయి మతి గరంచెడి
విద్యారత్నంబు వేదవిప్రున కేలా? 48

వ. అనిన నమ్మంత్రిజనపుంగవున కాతం డిట్లనియె. 49

7

క. నిష్ఠాహీనుండవు, ఘన
నిష్ఠురమాయాప్రలాపనిపుణుఁడ, వీవే
శ్రేష్ఠుఁడవు, నిను నియోగి
శ్రేష్ఠులలోపలను జేర్చి చెప్పఁగ నేలా! 50

క. తిరుమణియుఁ దొళసిపేరులు
తిరువారాధనయుఁ బెద్ద తిరుగూడ వెసన్
ధరియించి ముష్టి కిప్పుడె
తిరులము మంత్రాంగ ముడిగి దాసరి వగుచున్. 51

తే. బంధుఁడును బండితుఁడు నేలపాటి రామ
మంత్రివర్యుం; డతనిఁ దోలు మడతపెట్టి
కొట్టి సన్యాసిఁ జేసితి; విట్టివాఁడ
వితనిఁ గులశేఖరునిఁ జేయు టెంత నీకు! 52

సీ. ఇయ్యనీయవుగదా యెంతసత్కవి వచ్చి ప్రస్తుతించినఁ బూఁటబత్తెమైన;
ఉండనీయవుగదా చండపండితరాజమండలంబును సభామంటపమున;
నిల్వనీయవుగదా నిమిషమాత్రంబైన నాశీర్వదించు ధరామరులను;
చూడనీయవుగదా వేడుకతోఁ బాడు గానవిద్యాప్రౌఢగాయకులను;
కూసుమతమార్గరతుఁడ వై కులము విడిచి,
తిరుగు నీ విందుఁ జేరి మంత్రిత్వ మూని
త్రిప్ప, సింహాద్రిరా జిట్లు మెప్పె యయ్యొ;
కలుషనిస్తేజ! విషభూజ! కామరాజ! 53

శా. సామం బేమియు లేదు; సాంత్వనవచస్సందర్భమున్ నాస్తి; దు
ర్దామణ్యం బధికంబు; కాముకతయున్ గాపట్యమున్ హెచ్చు; గాఁ,
గామామాత్యుఁడ వంచుఁ బల్కు నిను లోకం బెల్ల; నిక్కం బహో!
నీ మంత్రాంగముచేత నేఁడు చెడియెన్ సింహాద్రిరా జెంతయున్. 54

క. గణికశ్రేష్ఠుఁడ వయ్యా!
గణికాంగన పొందు రాజుగారికిఁ దగ దం
చనుమాత్రముఁ జెప్పవు; నీ
గుణము తెలిసివచ్చె, బుద్ధికుశలుఁడవు భళీ! 55

క. అని వా రిరువురు నిటువలె
ఘనఘనరవసదృశనాదగద్గదగళు లై
కినుక వివాదింపంగా
విని చీమలకొండ సింగవిభుఁ డి ట్లనియెన్. 56

క. మీ రేటికి వాదించెద?
రూరక యుండుండు; చెలిమి యొప్పారంగా
గౌరవమున నా మదిఁ గల
యారాటము దీర్ప బాఁపఁ డసమర్థుఁడు గా? 57

వ. అని కామరాజుం జూచి యేకాంతంబున ని ట్లనియె. 58

ఉ. కోకిలకీరశారికల కూఁకలకున్ గలహంసకేకినీ
ఛీకరనిర్ఝరార్భటికి బెగ్గిలితిన్; మఱి చెప్పనోప, నెం
దాఁక సహించువాఁడ? వెస దానిని దోకొని వచ్చి చూపుమా
నా కెదలోని మన్మథకనద్ఘనపావకతాప మాఱఁగన్. 59

తే. అరయ సామాన్య గా దది; యల్ల సంక
రాభిధానమహాయజ్వ యంశఁ బుట్టె,
సకలకళలందుఁ జాతుర్యసరణి గనియె;
పూని వర్ణింప దాని కే సాని సవతు? 60

క. కావున సంకరశర్మకు
నా వల పెఱుఁగంగఁ జెప్పినను, నాతఁడు తా

నావలి పని సమకూర్చును
వేవేగమె కామరాజ! విచ్చేయుమయా. 61

వ. అని చెప్పి. 62

చ. పనిచిన, నాతఁ డేఁగి కనె భంజితనీలతరాజకాయసం
జనితకరోటికూటము వసాసఘృతప్లుతసత్పలాశమాం
సనికరవర్ధమానవిలసత్పటువహ్నిశిఖాప్రభాట ను
త్యనుపమమంత్రతంత్రకరయాజకఘోటము యజ్ఞవాటమున్. 63

క. కనుఁగొని తచ్ఛాలాంతర
మున దక్షుఁడుఁబోలె యజ్ఞముఁ గ్రమంబునఁ దా
నొనరించు సంకరమఖిన్
జనవునఁ గని రాజకార్యసంగతి దెలిపెన్. 64

క. తెలిపిన, మఖి యత్యంతము
బలుపు వొడమఁ, గామమంత్రిపుంగవ! వెసఁ దాఁ
దలఁచిన పని సమకూర్తును
జెలిమి వెలయ, నీ మఖంబు చెల్లినపిదపన్. 65

క. దాతయు దైవము నేతయు
నే తీరునఁ గన్న నతఁడె యెప్పుడుఁ; గానన్
నీ తోడు, కామరాజా!
యాతని పని సేయు టుచిత మగుఁ గద మాకున్. 66

క. అని రాజుగారి కంతయు
వినయంబునఁ దెలుపు మనుమ వేఁడిన, నతఁడున్
జని యట్ల చెప్ప, సింగా
పనివిభుఁడు గుడారమునను వనరుచునుండెన్. 67

వ. అనంతరంబున నా ద్రావిడబాడబాగ్రగణ్యుం డగు సంకరసోమపీఠి నిరత పర్యుషితాన్నదానవిధానసంక్రుద్ధసుప్రసిద్ధవృద్ధభూమిసురవారానివారిత భూరితరదారుణభాషావిశేషమూషితంబును, ప్రచండతరచండాలసరోవరపతి సరపరికల్పితానల్పవిశాలశాలాతటచటులకుటిలాచ్ఛమత్స్యపుచ్ఛాచ్ఛాదిత కృపీటసంపాద్యమానాపీనపురోడాశప్రముఖాయోగ్యవస్తుయాగభాగాను రాగరహితవిహితమహితబృందారకబృందంబును, యథావిధివన్నిర్ధారిత దక్షిణాక్షీణపదార్థవంచనాగుణనిరస్తోత్సాహసాహసధావన్మహాసోమయాజి విరాజితంబును, జామాతృవెంకనాఖ్యమూర్ఖమహాకఠినవాక్యతర్జనభర్జనపలా యితసకలదేశసమాగతవివిధవిప్రప్రకరంబును, పరమపరిహాసకపరికల్పిత స్వచ్ఛచ్ఛాగనాదామోదితవేదితలాంతరపరివర్తితధూర్తపండితపామరజన సమూహంబును, బ్రాహ్మణార్థసంపాదితబహుళసత్ఫలశాకపాకభక్ష్యభోజ్య దధిఘృతగుడాదికవస్తుస్తోమచౌర్యక్రియాకౌశలయాతాయాతతాయిశ్రే ష్ఠకుమారపేరయశాస్త్రివిశ్రుతంబును, సంభావనాసంభ్రమాలోకనార్థసమా గతవితతవారాంగనాభుజంగపుంగవశృంగారకేళీగృహాయమానశాలాసమీప ప్రదీప్తవిశాలకాయమాననికాయంబును, ధూర్తయాయావతపదశృంఖలాయ మానకటాక్షాక్షీణశిక్షావిలాసవిలసద్బాలవిధవావిరాజితాంతర్గేహంబును, విదార్యమాణపశువిసరకళేబరసంజనితఘనతరరక్తక్షతజప్రవాహబిందుసం దోహగ్రసనవ్యసనసంభ్రమభ్రమదభ్రశుభ్రగృధ్రకాకఘూకకంకకాలే యకగవయగోమాయుప్రముఖవన్యఖగమృగజాలకోలాహలబధిరీకృతజనస మూహంబును, పరమనిర్భరనిర్భాగ్యదామోదరదురోదరమృగయావినోదా మోదఖేలత్సింహేంద్రభూపాలబాలిశదుష్కరకరాగ్రసమర్పితయాగఫల దానధారాపూరంబునుం గా, క్రతువు సమాప్తంబు గావించి, 'జన్నంబు బన్నంబు లేకుండం గడతేఱె; మదీయపుత్త్రికి లలాటవిలసత్సాంద్రతర రోమరేఖ యగు చంద్రరేఖకును, గోమలాలంకారభవ్య యగు నా కావ్య కన్యకకును నుత్తముం డగు సింగనభూమిపుండు వరుం డయ్యెడు సమయంబు

నయ్యె; మానుకీనభాగ్యమహిమంబు చెప్పం దరంబె?' యని సంతుష్టాంత
రంగుం డై చని చని. 68

సీ. పూతిగంధాధారపుంఖితడిండీరభరితమైరేయకుంభవ్రజంబు,
గ్రామసూకరమాంసఖండతోరణావారితకంకవాయసగృధ్రసంఘంబు,
మేదురఖాదనామోదసంపాదితతామ్రచూడాసహ్యతటతలంబు,
ఉన్మత్తషిడ్గసంఘోచ్ఛిష్టసాంద్రోర్ధ్వమాత్రాగ్రగేహాళీచిత్రితంబు,
విటవిటీజనసంధానవిహితవచన
నిచయరచనానిపుణకుట్టనీసహాయ
కరణకారణకౌలేయకంబు; కొంకి
రాభిధానాతినీచవేశ్యాలయంబు. 69

క. ఇటునటుఁ గనుఁగొని లోనికి
లోటలోటఁ జని మంచ మెక్కి, లోలత నది త
త్తటమునఁ గూర్చుండిన, న
క్కుటిలాత్ముఁడు కౌఁగిలించుకొని యి ట్లనియెన్. 70

తే. ఎంత భాగ్యంబు చేసితి మిరువురమును!
కాసు విడకుండ నేఁడు యోగంబు గలిగె,
చంద్రరేఖకు సింహేంద్రజనవిభుండు
మోహితుం డయ్యె; భాగ్య మామోద మొదవె. 71

క. ఏలిక సింగఁడు మిక్కిలి
తాళిక కృశియించె విరహదహనముచే, నీ
వేళం జచ్చును; వేగం
బాలోలతఁ జంద్రి నంపు మాతని కడకున్. 72

తే. పూలమ్రాఁకులు నీవు నీ పుత్త్రికయును,
చూచువల్ల యెఱింగి బోజుఁగుల వలపు

తల్లిగొలుపుచు బలువగ విత్త మెల్ల
లాగుదురు; ధాత్రి మీవంటి లంజె లేరి? 73

తే. చేడె! మన కల్లువాఁ డయ్యె సింగనృపతి;
కూఁతురును నీవు నేనును గొదవలేని
సిరులఁ బొదలెద మింక; నీ చిన్నదానిఁ
గడఁకఁ గైసేయు, మని చంద్రిఁ గాంచి పలికె. 74

తే. బాలరో! నీవు మిగుల సౌభాగ్యవతివి,
యొక బోజుఁగు వోవ మఱియొక్కఁ డుత్తముండు
దొరకె; సింహేంద్రరాజు సచ్చరితుఁ డిపుడు
నిన్నుఁ గోరి పిలువనంపె, నేఁడు నీవు. 75

క. ఏలాగున వలయించెదొ?
యేలాగున సింగవిభుని నెలయించెదొ? మ
ఱ్ఱేలాగున రక్షించెదొ
బోలెఁడు నుడి గలుగు మోము పుణ్యముచేతన్? 76

వ. అనిన నది యి ట్లనియె. 77

తే. సుద్దులను ముద్దులను వింత విద్దెములను
బొద్దుఁ గావించి వంచించి ముల్లె లాగి
కడను జోగిని జేసి సింగనిఁ జెలంగి
తెత్తు మీ సన్నిధికి నా ప్రతిజ్ఞ వినుఁడు. 78

ఆ. దొడ్డ దొడ్డ తురక బిడ్డల నా చేతు
లందు నిఱుకఁబట్టి, యువల శిరము
పట్టి యట్టె మొత్తి వెట్టివాండ్రను జేతు;
సింగనృపుఁడు నాకు లొంగకున్నె? 79

తే. అనిన, నీ వంత నేర్పరి వగుదు వమ్మ!
తెమ్మ ముస్తీబుగమ్మ, శీఘ్రమ్ముగాను
బొమ్మ యాతనిలేమిఁ దీర్పఁ గమ్మవిల్తు
చేతిబంగారుబొమ్మ! యో చిన్నిబొమ్మ! 80

క. నావుడుఁ జెందిరి యప్పుడు
భావం బలరార లేచి పరిపరిగతులన్
వేవేగఁ జేయఁదొడఁగెన్
సేవలశృంగార మొదలఁ గీలుకొనంగన్. 81

క. ఏతరి సింగని బాలిసు
బాలిస్ విలసిల్లు తనదు బక్కయురమునం
దాలితమలయాచలసం
జాతామలగంధపంకసార మలందెన్. 82

ఆ. గొఱ్ఱెబొచ్చుకంటె నెఱ్ఱనై చిఱ్ఱిలో
కుఱ్ఱవెండ్రుకలను గూడదువ్వి
తొఱ్ఱికొప్పు పెట్టి నఱ్ఱుమీఁదను జాల
విఱ్ఱవీఁగుకొంచు బిఱ్ఱబిగియ. 83

క. హరిమొగముఁ దెగడు మొగమున
హరిదళమును దళముగాఁగ నలఁది మహాసిం
ధురతర నేత్రయుగంబునఁ
గర మరుదారంగ మందుకాటుక పెట్టెన్. 84

క. పత్తికి సింగారించిన
యిత్తడి సొమ్ములను బోలి యొసఁగఁగ మేనన్
బుత్తడి సొమ్ములు తన కా
పత్తారణకారణముగ బాగుగఁ దాల్చెన్. 85

క. మించు పయంటను బోదలు సు
మాంచద్ధారములు గానవయ్యె నరేంద్రున్
గాంచుటకు వెఱచి గుప్పునఁ
బ్రాంచద్వల్మీకగతము లగు ఫణుల గతిన్. 86

క. ఈ లీల నలంకృత యై
యా లోల వెలింగె నప్పు డాశ్చర్యముగా
నేలిక సింగనిఁ బట్టం
బో లోలత మెఱయు పెద్ద భూతమొ యనఁగన్. 87

ఉ. అప్పుడు సోమయాజులు తదాకృతిఁ గొంకిరిసానియుక్తుఁ డై
జెప్పలు మోప్ప కర్రలి నెఱిం గని, కూఁతుర! నీకుఁ దుల్య యా
నొప్పులకుప్ప నిప్పుడమి నొక్కఁడఁ జూడము; లోల వయ్యు, బా
గొప్పెదు బాలలీలఁ గడు నూనితి మేల్భళి! యంచు మెచ్చఁగన్. 88

క. ఏలిక సింగఁడు వార
స్త్రీలోలుం డయ్యె నింకఁ జెడి వైతరణిన్
గూలు నిటు లనుచుఁ దెల్పెడి
పోలిక నంభోధిఁ గ్రుంకెఁ బ్రొద్దు రయమునన్. 89

క. అపకారి సింగభూపతి
యపయశ మల విష్టపముల నలమె ననంగా
విపుల మగు కటికిచీఁకటి
విపులాస్థలి నంబరమున విప్పుగఁ గప్పెన్. 90

శా. అంతన్, దారలు దోఁచె నంబరమునం దా సింగభూపాధముం
డెంతేఁ జంద్రిని జేరఁ దత్తనువునం దింతైన సందీయ క
త్యంతంబున్ వ్రణజాల మిట్లు వొడమున్ దథ్యం బటంచున్ నభః
కాంతారత్నము దెల్పెనో యన మహాగాఢాతిశాతచ్ఛవిన్. 91

ఆ. తాను జంద్రరేఖ నా సెసంగుగు నంచు
సాని పుప్పితొత్తు లోన నుబ్బ;
దాని నేఁతు నంచుఁ బాఁ గోపమున వచ్చె
నో యనంగఁ జంద్రుఁ డుదితుఁ డయ్యె. 92

వ. అయ్యవసరంబున. 93

ఉ. సంకరయాజియున్ ముసలిసానియు నెంతయు శ్రద్ధ నై, కడున్
బొంకపు మాటలున్ వగలు బుద్ధులుఁ దద్దయుఁ జిప్పగొంచు లోఁ
గొంకక సింగభూవిభుని గొల్లెనలోనికిఁ దచ్చి వందితన్
గంకటి చెంగటన్ నిలుపఁ, గన్గొని యా నరపుండు వేడుకన్. 94

ఉ. దిగ్గన లేచి దండమిడి, ధీవర! యజ్ఞముఁ జేసినావు మున్
బగ్గగ; మేము మన్మథవిపద్దశనుండి తొలంగ నిప్పు డీ
సిగ్గతికన్నెఁ దార్చితివి; చెప్పఁగ శక్యమె నీ ప్రభావ? మీ
వగ్గివి గాక బాఁపఁడవె యారయ? సంకరసోమపీథినా!! 95

ఆ. యెద్దుమానుసుఁడవు యేదాంతుగుఁడవు సో
మాదుగుఁడవు నీవు మామ వైతి;
మాకుఁ బున్నె మెలమిఁ జేకూరె నో! లోను
రేఖ మీఱు చంద్రరేఖవలన. 96

క. నావుడు నతఁ డి ట్లనియెను,
దేవా! తావకకటాక్షదృష్టివలన నే
కావించితిఁ గ్రతు; విపు డిది
నీ వన్నియఁ జూచి వలచె నిన్ను నృపాలా! 97

సీ. కైశ్యంబుకందంబు, ఘనగోధిచంద్రముఖుండంబు, భ్రూ ద్వంద్వకముధను సూన్న,
చక్షుస్సులు చకోరపక్షు, లోష్ఠంబు పీయూషపసరస్సు, పయోధరములు

మాతంగకుంభముల్, మలినరోమాళి పిపీలికాశ్రేణి, గంభీరనాభి
విసునిధి, కటి సుహావిపులవేది, పదంబు తామరసంబు, మధ్యంబు ఖంబు,
వేదమూర్తి యౌ బ్రహ్మ యివ్విధి సృజింప,
నరగ నొప్పులకుప్ప యౌ చంద్రరేఖ
నీకు దొరకెను, దొరకొని నిరతలీల
దక్కు నేలుము సింహేంద్రధరణిపాల! 98

ఆ. దీని తల్లి యీమె నా నేస్తురాలు, మే
మిరువురమును నీకు హితులు; మెట్లు
సాకెదవొ? యటంచుఁ జంద్రిహస్తము దెచ్చి
యతనిచేత నుంచి యప్పగించి. 99

క. ముప్పదియా ఱేండ్లది, ముం
దెప్పుడు నొక్కరుని నెఱుఁగ; దేలాగున నీ
విప్పుడు దిద్దుకొనియెదో?
మెప్పేతనము మాన్పవలయు ముందు నృపాలా! 100

వ. అని మఱియును. 101

శా. కం పేపారెడు మంచిగంధమును బుక్కా క్రొత్తపన్నీరు క
ప్రంపున్వక్కలు నాకులున్ దబుకుతోఁ బర్యంకమం దుంచి తా
దంపత్యో చ్ఛిరకాలభోగ్య మను వృత్తంబుల్ మహాపస్వరం
బింపారగన్ బఠియించి సంకరమనీషీంద్రుండు మోదంబునన్. 102

శా. తారామార్గముఁ జూచి మంగలముహూర్తం బిప్డు డేతెంచెఁ గా?
ఓహో రాజాగ్రణి! పుస్తె కట్టు మిఁక జాగూనంగ నేలా? ధ్రువం
తే రాజా వరుణో యటంచు నుడువన్, దేజంబు దీపింపఁ ద
న్నారీకంఠమునన్ ఘటించెను సువర్ణప్రస్ఫురత్సూత్రమున్. 103

క. తలఁ బ్రాలు పోయు నవి జల
జల జాల్కొని దాని కర్కశకపోలములన్
బొలిచెను సింగఁడు తనకున్
వలఁ జిక్కె నటంచుఁ జంద్రి నవ్వెన్ యనఁగన్. 104

వ. అనంతరంబున సంకరశాస్త్రి. 105

శ్లో. త్వన్మందిరే బహుళకాంచనసిద్ధి రస్తు
వంశాభివృద్ధి రధి కాస్తు శివాఽపోఽస్తు
బాలార్కకోటిరుచి రస్తు మతేతంస్య!
హే సింగ ప్రణ్యాజనవర్య! హరిప్రసాదాత్. 106

వ. అని యాశీర్వదించి యిట్లనియె. 107

ఆ. ఆకు పోఁక కట్టి లోఁకువగాఁ బట్టి
మంచిమాట లాడి మరపవలయు;
డాకఁజేసి రేసి తాఁకంగఁ బోవద్దు,
చంద్రి నీకు దక్కె క్ష్మాతలేంద్ర! 108

వ. అప్పుడు కొంకిరిసాని యిట్లనియె. 109

క. బాలసుమీ, గోలసుమీ,
బేలసుమీ, గాఢగతులఁ బెంపేదఁ గనున్
సోలింపక తూలింపక
పాలింపుము, చంద్రి నీదు పాలయ్యె నిఁకన్. 110

క. డా సిండు విడెను, మిక్కిలి
గాసిన్ దగ్గఱకమున్నగా; మచ్చికగాఁ
జే సిండు సొమ్ము; పిసపన్
నీ సేఁతల కెల్ల నోర్చు నెలఁత నృపాలా! 111

వ. అని చంద్రరేఖం జూచి యిట్లనియె. 112

క. సహోదరా? పలు వీతఁడు,
యెచ్చునను సచ్చునను యిచ్చలయిడిగా
యిచ్చును పచ్చలు, గొలువుము;
సచ్చుయిటుల సేరవోక సందరలేకా! 113

క. దేవేరిఁ గోరెదవు స
ద్భావంబున నితఁడు చేతఁబట్టిన నీ; వో
పూవుంబోఁడిరో! విటసం
భావనపైఁ దలఁపు విడిచి బత్తిఁ గొలువుమా. 114

సీ. పాటపాడు మటన్నఁ బాడక యెలుఁగెత్తి పదరి రోదనము చేసెదవు సుమ్ము;
కాళ్లొత్తు మని వేఁడఁ గడువడి నొత్తక నీ వొత్తు మనుచుఁ బల్కెదవు సుమ్ము;
తముల మందిమ్మన్నఁ దమి నీక క్రమ్మఱ నా కిమ్మటంచుఁ బెనఁగెదు సుమ్ము;
నాట్యమాడుద మన్న నవ్వుచు నాయక యదనునఁ బాఱిపోయెదవు సుమ్ము;
తునకదుండి గాఁడు, దూదేకులియుఁ గాఁడు,
పసులవాఁడు గాఁడు, బంటు గాఁడు,
మానల నేలు సింగమనుజనాథుఁ; డితండు
చెప్పినట్లు నీవు సేయు చెంద్రి! 115

వ. నావుడు నతం డిట్లనియె. 116

ఉ. పుత్తడికీలుబొమ్మ యనఁ బోలెడు బోలెఁడుమేని చెందిరన్
హత్తిగఁ దోడితెచ్చి విరహార్తి హరింపఁగఁజేసినా వహో!
యుత్తమభూషణాంబరసముత్కార మిచ్చెద వేగ నందు; మో
యత్త! వలగ్ననిర్జితవియత్తల! కొంకిరసాని! జానగన్. 117

క. అన వారలు నవ్వుటయును,
జన వొప్పఁగ సింగవిభుఁడు చంద్రిన్ గని నా

తనవనిత గోష్ఠి చేసుకొ
నని లోపల మోహ మొదవి హస్తము పట్టెన్. 118

క. తల వంచి గుడారంబునఁ
గల కంబము పట్టి వదలఁగా నొల్లక తా
వెలవెలఁ బోవుచు సిగ్గం
గల బాలికవోలెఁ బెనఁగఁగా నాతండున్. 119

ఉ. హొంగుచు జుట్టు పట్టుకొని మొట్టుచు నల్లన డాయనీడ్చి, వా
రాంగన వింత సిగ్గువడ నర్హమె? యెందఱి దిద్ది తీర్చితో?
దొంగతనంపుటీవగలు ద్రోచి హసన్ముఖి వై కరంబులన్
లొంగఁగఁబట్టి నన్ను సుఖలోలునిఁ జేయుము నీకు మ్రొక్కెదన్. 120

ఉ. చంద్రుఁడు మింట నంటి సరసంబుగ నగ్నికరాళి విస్ఫుర
చ్చంద్రికఁ గాయఁజొచ్చె; సుమచాపుఁడు బాణము లేయఁజొచ్చె; నో
చంద్రి! విలాసవిభ్రమవిశాలకళారసలీల మీఱఁగా
సాంద్రకృపాకటాక్ష వయి చయ్యనఁ గేల్గొని నాట్యమాడుమా. 121

సీ. సకలభాగ్యము లిత్తు స్ఫటికంపుడాల్మోవిచవులు చూపియ్యవే చంద్రరేఖ!
శంబరాంతకుచేతి శరముల కోర్వను జక్కఁ గౌఁగిట డాఁచు చంద్రరేఖ!
తాళఁజాలను నీదుకాలికి మ్రొక్కెద సరసకు రాఁగదే చంద్రరేఖ!
చల మేల పూనెదు? వలపు నిల్పఁగఁజాలఁ జచ్చిపోయెదనమ్మ చంద్రరేఖ!
కసరుఁ బోవక నెమ్మోము ముడుఁచుకొనక
సిగ్గు విడనాడి నను గటాక్షించి నీదు
క్రొత్త నాట్యంపు సౌఖ్యంబు గూర్పు, మింక
జాగు సేయకు కటకటా! చంద్రరేఖ! 122

క. నీకున్ దాస్యము చేసెద;
నాకున్ గల ధన మొసంగి నానాగతులన్

సోఁకెడు; నిఁక న న్నేలుము
ప్రాకటముగఁ జంద్రసాని! పల్లవపాణీ! 123

చ. సిగ విడి జాఱ, మేనిపయిఁ జెమ్మటబిందువు లూరఁ, జిన్ని క
న్నోగడలు జొత్తుసాలఁ, దెగి ముత్తెపుఁబేరులు నేలఁ జేర, నె
మ్మొగ మతిసార మూర, వెలిపుట్టము బూడిదరంగు దేర, నే
ర్పుగపడ దయ్యమట్లు సివమాడుము చూచి సుఖింతు మింతిరో! 124

క. నా విని యది కడుఁ గడఁకన్
మోవి విఱుచుకొనుచు మిగుల నోరు చెవర్పం
గా వాలు బెళుకుఁ జూపులఁ
దా వలనుగ నతని మోము తప్పక చూచెన్. 125

క. ఇటువలెఁ జూచిన నాతఁడు
తటుకున నిదె సమయ మనుచుఁ దమి దీరఁగఁ జెం
గటి కరిగి మోవి మధు వటు
గుటుకు గుటుకు రనుచుఁ గడుపు కొలఁదిన్ గ్రోలెన్. 126

సీ. బుడ్డికుండలవంటి బుగ్గలు వీక్షించి, గొఱ్ఱెబొచ్చును గేరు కురులఁ గాంచి,
కప్పచిప్పలవంటి కనులు విలోకించి, నగరాజనిభ మైన నడుము గాంచి,
కర్కశశుష్కవక్షస్సీమ తిలకించి, బలుతెడ్లవంటి చేతులను గాంచి,
కొంగకంఠమువంటి కుతుక నాలోకించి, పులిబోనువంటి వళులను గాంచి,
తనదు చూపులు దేహ మంతటను బర్వ,
మిగుల నోరూర గ్రుక్కిళ్లు మ్రింగికొనుచు,
వెనుకకును ముంగలికి నూఁగుకొనుచు, సింగ
మనుజనాథుండు దానిఁ గన్గొనిన, నదియు. 127

క. మును నల్లనుందు మాజాము
తినియున్నది గాన మేను తిమ్మిరిగొని యా

తని చూపులకుఁ జలింపక
తన నేరుపుకోపుఁ జూపఁదలఁచి కడంకన్. 128

క. మొగము వికసింపఁజేయుచు
బిగఁబట్టుచు సుత్తికే నభేద్యముగ, నృపున్
వగఁ ద్రోయుచు బెణఁకించుచు,
బిగి చేతులఁ బట్టి యాడి బిట్టలగించెన్. 129

సీ. పారదాభకఘర్మధారార్ద్రగండంబు, చండముండాఖండతాండవంబు,
బాహుమూలైకనిర్ఝరఘర్మసలిలంబు, చక్రక్రమచపేటచాలనంబు,
భూరిసురోద్గారదారుణోచ్ఛ్వాసంబు, ఘనతనుదుర్గంధగంధిలంబు,
వికృతాంఘ్రితాడనవినతవలగ్నంబు, పీడాశ్రుపుంఖితాక్షీడితంబు,
గాద్గదస్వననిస్సృతద్రావ్యవచన,
మమితలాక్షారసాభిక్షితాంగకంబు,
చంద్రరేఖాభిధానవేశ్యానలాస్య
ప్రథమలాస్యంబు సింగభూపతిఁ గరంచె. 130

వ. ఇవ్విధంబునభూతకిబొమ్మయుం బోలె నాట్యం బాడి యప్పు డప్పుడుపుం బోటిమిన్న మున్నెరిక నా సింగనపుంగవుని కుత్తుకకుం దన బాహా పాశంబులు తగిలించి హుంకరించి జం కించుకయు లేక సంకోచంబు మాని, ‘ఇంక నా చేతం జిక్కితి; వెక్కడికిఁ బోయెదవు! నిలు నిలు, నా చమత్కారంబు తోరంబుగాఁ జూపితిఁ బరాకు గాకు; రా కొమారా! మా ఆశక నా కేమి మెప్పు లిప్పు డిచ్చెదవో మది నెంచుకొమ్ము.’ అని ముఱియుచు నూఁగులాడుచుండం, గొంకిరిసాని ప్రారబ్ధయౌవనయుం బోలె నవనవోత్సాహం బంకురింప సంకరసోమయాజిని దొరంకించుకొని పదంబులు గుదించి వదలని మదంబును ముదంబును బొదల ముమ్మరమ్మున దొమ్మికొమ్మ విధమ్మున దుముకుచుఁ, దత్తఱింపక దిట్టంబు తెచ్చుకొని ముచ్చ

కొల్లం దీటు గట్టిగ బిగఁబట్టి యట్టిట్టు జెడంకక తట్టువడక గుట్టు చెడక చేతుల పట్టు విడక చేయి మార్పు మని యడుగు తప్పె నని మించఁబలుకుచు నడుము విఱుగఁ దన్నుచు గిల్లుముఁ గోడెపాయంపు నాడెంపు సాలెవాఁడు ఘుసుఘుసు మనఁ బలక చులుకఁగ దాటించు వాటంబున నోటువడక యతని నటునిటు నాడించి నీటు చూపుచుఁ, బరిభ్రమణ వేగంబునం గనత్పాదభూషణవిశేషంబులు ఘల్లుఘల్లు మని భీషణంబుగ ఘోషింపఁ, గుంతలంబులు గండస్థలం బాండవింపఁ, గోరందకంప సాంద్రసం బెంపారు కంపుమేనుల ననూనంబుగాఁ గ్రమ్ము ముమ్మరంపుఁ జెమ్మట సోనలు భూతలంబున జాఱి పంకంబు సేయ, వీరులసివం బెత్తిన లాగున నాట్యంబాడఁ దొడంగె; నంత సింగననృపుండు సేదదేర్చుకొని, క్రమ్మఱ నటనమ్మున నుపక్రమించి, వసలని చలమ్ము హెచ్చఁ, బెచ్చుపెరుఁగు మచ్చరమ్మున బిరబిర సమీపించినఁ, జంద్రరేఖయును వదలక పసగుము గుదిగొన్న తమకంబునం బలంకక తారసిల్లుచును, నిద్దఱుం దద్దయు సంభ్రమంబును జలంబును జయకాంక్షయు మనంబునం బెనంగొన నగ్గలంబుగ నిగ్గుము వెనుకకుం జగ్గుము మొగ్గరించుముఁ బగ్గెలు సెప్పికొనుచుఁ, జెంగులుం జాంగులుం జంచలింప సమాక్రమ గిఱ్ఱుగిఱ్ఱునం దిరుగుచు, బెండుబెండుగ బండుబండుగఁ జప్పుడు లుప్పతిలఁ జిందులు త్రొక్కుచున్న సమయంబున, వృద్ధసంగతులు 'మోహం బంకురింపఁజేసితి; మిం కిటు నుండరా' దని నిష్క్రమించి; రయ్యవసరంబున నిర్హేతుకజాడ్యమానం బగు ప్రణయకోపంబు కారణంబుగా, నా రత్యాదను గాఁ గొన్న మహీపంబుల పదంబునఁ, గుఱ్ఱాంబుల విధంబునఁ, జంబోతుల రీతి, మాలవాస పంద్లుం బలె, మార్జాలంబుల కైవడి, మదించిన కోడిపుంజాల మాడ్కి, గొఱ్ఱెపోతుల్ల తెఱంగునఁ బగవులాడి యొండొరు నుగ్రమ్ముగఁ బట్టుకొని యులివి యొనుసుగుసు దై యుమ్మడి బెఱుంగక దీర్ఘనిద్రాముద్రాసమాసక్తనేత్రులై పడి యుండిరి తదనంతరంబున. 131

క. తమ్ములఁ జక్రమ్ముల నధి
కమ్ముగ బాధించు రాజు కాంతి దొరఁగి వే
గమ్మునఁ గ్రుంకెన్; దద్గతిఁ
గ్రమ్మర సింహేంద్రరాజు గ్రుంకక యున్నే? 132

క. అల సింహేంద్రమహీపుం
డెలమిని జంద్రికిని జిక్కి యెంతయుఁ దేజో
బలహీనుఁ డగుట నాస్యము
తెలుపు వొడమినట్లు తూర్పు తెలతెలవాఱెన్. 133

క. ఇనవంశసంభవుం డై
ఘనసన్మార్గంబు దొరఁగి కాముకుఁ డౌ సిం
గన్నృపతిఁ గాదనఁ గినుకన్
జనుదెంచె ననంగ నపుడు సవితృఁడు దోఁచెన్. 134

తే. అంతఁ జీమలకొండ సింగనన్నృపుండు
మొగము వెలవెలఁ బోవంగ నిగిడి లేచె;
చంద్రరేఖయు ముఖకాంతి సడలి కనులు
నుసులుకొంచును మేల్కాంచి మసలఁజొచ్చె. 135

వ. అత్తఱి నా రాజోత్తముండు దానిం గూర్చి యిట్లనియె. 136

క. నావంటి రసికు డెందము
కేవలమును గరఁగఁజేసి కేరుమ, మిగులన్
భావజుఁడు మెచ్చ, దాసునిఁ
గావించితి; నీవు సాటి గారే సానుల్. 137

క. నీ మొగము నీ విలాసము
నీ మెఱుఁగుం గన్నుదోయి నీ నాట్యంబున్

నీ మోవి నీ కచమ్మును
నా మది నింక మఱవఁజాల నమ్ముము బాలా! 138

క. సొమ్ములు చీరలును వరాల్
సమ్మతమున నీకు నిత్తు సత్యం; బింక నా
సొమ్మయి యుండుము విటసం
ఘమ్ములతోఁ జెలిమి మాని కలికీ! యెపుడున్. 139

ఆ. సానిదాన నంచు లోనలోనె వెచ్చ
కాండ్రఁ జేర దేమి? గాంచినపుడె
ముక్కు చెవులు మఱియు ముఖ్యంబుగాఁ జిత్తి
కొప్పు గోసి వెళ్లఁగొట్టువాఁడ. 140

క. మాయాపురమున నీ క
ల్యాయత గేహంబు గట్టి యం దుంచెద; నీ
వే యెడకుఁ బోక యుండుము,
నీ యండనె యుండువాఁడ నే నచ్చోటన్. 141

తే. నావుడు న దిట్టు లనియెను, దేవ! నాకు
నీవు దయ దంపఁ జిక్కుట కేవలముగ
సకలసామ్రాజ్య మిచ్చుటె; సంశయంబు
లేదు; నీదాన నై యుందు మోదమునను. 142

క. నీకంటె లోనిచుట్టము
నా కిచ్చెడువాఁడుఁ గలఁడె? నానాగతులన్
జేకొని కాపాడుము సుగు
ణాకర! యెవ్వరిని జేరనరుగక యుందున్. 143

వ. అంత నంతపుమున్న గోతియొద్ద నక్కచందంబున ద్వారబంధమ్ముకడఁ గాచుకయున్నవాఁడు గావున సంకరశర్మ యి దంతయు నాలకించి తటుక్కున లోనికిం బ్రవేశించి యి ట్లనియె. 144

క. ఇపుడు వినుము చంద్రరేఖా!
దీపకమువలె నిన్నుఁ జేతఁ బట్టి, యొపరిసిన్
దృపఁ జేరనియ్య నమ్ముము,
మృష గా దని పలికె మిగులఁ బ్రేమ దలిర్పన్. 145

వ. అయ్యవసరంబున. 146

సీ. ప్రాఁతపుట్టము గట్టి, పూఁతచెందిర వెట్టి, పాఁతచెప్పులు మెట్టి, చేత గట్టి
కోలసోలుచుఁ బూని, చాలమద్యంబాని ప్రేలుకొంచును, గూను గ్రాల, మేని
పుండ్ల కీఁగలు వ్రాలఁ, బండ్లు బల్లున రాలఁ, గండ్లఁ దస్సులు చీల, రొండ్లు వ్రేల,
కోరు తేగుడు గాఱ, నారివేరము మీఱ, సారె పయ్యెద జాఱి యూరఁ జేర,
దారి వెమకుచు బడబడ దగ్గుకొనుచు
మొనసి కొంకిసాని సింగనన్నపాలు
గొల్లెనకుఁ జేరి తల యూఁచుకొనుచు లోని
కరిగి చే యెత్తి మ్రొక్కి యి ట్లనుచుఁ బలికె. 147

క. నీ బానిసతొ త్తిది; దయ
చే బాసల నిచ్చి చాలఁ జేపట్టు; మిఁకన్
గాబాగూబీ సేయక
నీ బంతిని గూడు గుడుపు నిత్యము జోఁడా! 148

వ. అనిన నతం డత్యంతసంతోషస్వాంతుం డై యట్ల చేసెద నని దానికిం
బీతాంబరాదికంబు లొసంగి చంద్రియె లోకంబుగా మెలంగుచుండె. 149

సీ. అది భోజనముచేసి వదలినకూడు దాఁ గుడిచి కంచముతోమి కడిగితుడుచు;
అది తేములముసేయ నాకు చుట్టియొసంగి తమ్మ గైకొని నోరఁ గ్రుమ్మి నమలుఁ;
అది మదిర గొనంగ నది మంచిదే యని తచ్ఛేషహాల మోవమునఁ ద్రావు;
అది నిదురించుచోఁ బదములవరిఁ జేరి వద్దువద్దనుకొద్ది గ్రుద్ది పిసుకు;

కాలు చాఁచుక కూర్చుండి పేలు ద్రుక్కు;
వీఁపుపైఁ జెమటకాయలు వెతకి గోఁకు;
అలసి మంచంబు చేరి నల్లులను జంపు;
వలపు గులుకంగ సింహేంద్రమలహరుండు. 150

క. ఇల్లెఱుఁగక పట్టెఱుఁగక
యెల్లధనము దాని కిచ్చి యెగ్గను సిగ్గున్
బొల్లుగఁ దత్పాదద్వయ
పల్లవముల దండ మురిసి పడి కాపుండెన్. 151

తే. క్షోణిపై ద్రుడ్డిలం జెకుఁ గుంటివేడ్క
కాఁ డనెడు మాట చంద్రరేఖకును సింగ
ధరణివరునకుఁ జెల్లెను దత్కథావి
ధంబు వినిపించితిని నీకుఁ దథ్యముగను. 152

తే. అనుచుఁ దంబళి వీరభద్రార్యమణికి
నంబి నరసింహుఁ డతులితానందహృదయ
కమలుఁడై చెప్పి యంతట సముచితగతి
నతని వీడ్కొని చనె దేవతార్చనకును. 153

క. వాచాగోచరముగ భువి
నాచంద్రార్కంబు గాఁగ హాస్యరసముచే
నా చంద్రరేఖ కథయును
నీ చరితముఁ జెప్పి తిట్లు నృపకులచంద్రా! 154

క. ఈ కృతికి సనముగాఁ గృతి
నే కవులును జెప్పఁజాల, రిది బిరుదము; భూ
లోకములోపల నీకున్
జేకుఱె నిటు హాస్యలీల సింగన్నసాలా! 155

చ. ధరణియు మేఘమార్గమును దారలుఁ దామరసాప్తచంద్రది
క్కరటిగిరీంద్రశేషఫణికంఠికిటీశ్వరకూర్మనాయకుల్
స్థిరముగ నెంతకాలము వసింతురు, తత్క్రియ నీ ప్రబంధ ము
ర్వర సరసోత్తముల్ కవులు వర్ణనసేయఁగ నుండుఁగావుతన్! 156

క. చేటీగణచరమవపుః
కోటీసంలబ్ధవిపులకోమలపంకో
త్పాటనకరఖరనఖర! ని
శాటోపమఘోరరూప! యార్యదురాపా! 157

స్ర. బాచిరాజోల్లసద్వంశ దావానలా!
యాచకాస్తోక మేఘౌఘఝుంఝానిలా!
నీచవారాంగనానీకనిత్యాదరా!
పాచకాధార! నిర్భాగ్యదామోదరా! 158

గ. ఇది శ్రీమజ్జగన్నాథదేవకరుణాకటాక్ష వీక్షణానుక్షణసంలబ్ధ సరసకవితా విచిత్రసలలితాపస్తంబసూత్రకౌండిన్యసగోత్రకూచిమంచికులపవిత్రగంగనా మాత్యపుత్ర మానితామానాసమాన నానావిధరంగత్రిలింగదేశభాషావిశేష భూషితాశేష కవితావిలాసభాసురాఖర్వసర్వలక్షణ సారసంగ్రహోద్దామ శుద్ధాంధ్రరామాయణప్రముఖబహుళప్రబంధనిబంధనబంధురవిధాన నవీన శబ్దశాసనబిరుదాభిరామ తిమ్మకవిసార్వభౌమసహోదర గురుయశోమేదుర వివిధవిద్వజ్జనవిధేయజగన్నాథనామధేయ ప్రణీతం బైన చంద్రరేఖా విలాపం బను హాస్యరసప్రబంధరాజంబున సర్వంబును దృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీరస్తు

చంద్రరేఖావిలాపము

ఉపసంహారము

సం. పాఠకోత్తములార! పరికింపరయ్యా,
స్వార్థభంగార్తి లేశంబును లేక
నిష్పక్షపాత మౌ నీతిని నిలుచు
పాపన్నవంటి సంపన్నగృహస్థుఁ
డరయ నూటి కొకండు దొరకునే మనకు?
అది సంశయాస్పద; మట్టివారల నె
జనులు వివేకులై వినుతింత్రుగాక!
యనుసరింతురుగాక! యద ట్లుండనిండు.
చెడిన చీమలకొండ సింగవిభుండె
మంచివాఁ డనిపించు మార్గంబులందు
సిగ్గు నెగ్గును లేక చెలరేఁగి తిరిగి
పెద్దల మనుచు గర్వించి భూభార
మాత్రకారణ మైన మై యుజ్జగించు
ధనమదాంధులు లేరె ధారుణి నిపుడు?
సార్థకనాముఁ డౌ సంకరశర్మ
గురువులుం బోలె దుర్గుణవిశేషములు
గలిగి, బైటికి వృత్తికై నిష్ఠఁ బూని
[illegible] గుడిసెలు దూఱుచు, నొక్క
కాసున కెట్టి యకార్యంబు నైన
నెఱపెడి ధూర్తపండితకోటి లేదె?

ప్రకటదుష్టునిఁ గామరాజును మించి
ప్రభుచిత్త మనియెడి వ్యాజంబు పూని
మంచిచెడ్డల సంచు నెంచ కించుకయు
నాత్మార్థమై యెట్టి యన్యాయ మైన
నాచరించి చెలంగు నీచదుర్మంత్రు
లెందఱోనియు లేరె యీధాత్రి నిపుడు?
ఈ కృతిచేఁ గాక, యిట్టి మూర్ఖులకుఁ
దగినట్లు బుద్ధి చెప్పఁగ వీలు గలదె?
పౌరుషశాలు లౌ పండితకవులు
కొనుగోలునకు దొరకుదురె యంగడుల?
వివరింప నింకొక్క విషయంబు గలదు,
చంద్రరేఖను దాని జననిఁ గనుండు
వారి వివాదంబు పరికింపనగును;
దేశపరాభవాధిక హేతు వైన
హేయవేశ్యావృత్తి యె గ్గెంచి చూడ
నింతకన్నను మార్గ మెందేనిఁ గలదె?
ఆ యవమానంబు నడుగంటఁ జేయ
నరసెడి మన ప్రభుత్వాధికారులకు
నిదియుఁ దోడ్పడుఁ గాక యించుకంతేని!
ఈ లీల దేశోపకృతులు ఘటింప
సమకట్టునట్టి శ్రీ జార్జి ప్రాభవము
సమకూరుఁ గాక యాచంద్రార్కముగను!

కాళ్లకూరి గోపాలరావు

British Model Press, Choolai, Madras—1920